www.andhrajyothy.com
srikakulam


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శ్రీకాకుళం

16

శుక్రవారం 18 ఆగస్టు 2017





చిన్నమ్మలు

ఆశయ శిఖరం

పాఠశాలలో అందరూ పుస్తకాల వైపు చూస్తే.. ఆ చిన్నారి ఆకాశం వైపు చూసేది. అందరూ ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకోవడం ఎలా అని ఆలోచిస్తే... ఆ చిట్టితల్లి శిఖరాన్ని అధిరోహించడం ఎలా అని యోచించేది. ఆ ఆలోచనలు పర్వతాల అంత ఎత్తులో ఉండేవి. కానీ తన మనసులో మాట చెప్పుకుందామంటే అమ్మానాన్నలు లేరు. ఆర్థిక పరిస్థితులూ వెనుకడుగు వేయించేవి. అయినా ఆమె సంకల్పం ముందు ఇవన్నీ చిన్నబోయాయి. ఒక్కో అడుగూ ముందుకేసింది. కిలిమంజారో పర్వతంపై జాతీయ జెండా ఎగురవేసింది. ఆమె పేరు చిన్నమ్మలు. వంగర మండలం కొత్తమరువాడ గ్రామవాసి.

- వంగర

- వివరాలు 2లో

సంక్షోభ హాస్టళ్లు

- వసతి గృహాల్లో కానరాని మౌలిక సౌకర్యాలు
- బోగస్ హాజరు
- భారీగా నిధుల కైంకర్యం
- హాజరులో వ్యత్యాసం
- పర్యవేక్షణ జోలికిపోని జిల్లా అధికారులు
- ఏసీబీ తనిఖీలతో అక్రమాలు వెలుగులోకి..

(శ్రీకాకుళం సిటీ)

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు.. సంక్షోభ గృహాలుగా మారుతున్నాయి. మౌలిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బోగస్ హాజరు నమోదవుతోంది. హాజరుపట్టికలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు.. వాస్తవంగా ఉన్న వారికి పొంతన లేకుండాపోతోంది. ఈ విషయం ఏసీబీ తనిఖీల్లో వెల్లడవుతోంది. కొద్ది రోజుల క్రితం ఆమదాలవలస, బూర్జ మండలం తోటవాడ బీసీ వసతిగృహాల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఆకస్మికంగా దాడులు చేసినప్పుడు బోగస్ హాజరు గుట్టు రట్టయింది. తాజాగా గురువారం - మిగతా 14లో

జిల్లాలో ఎస్సీ వసతిగృహాలు	: 26	విద్యార్థులు	: 2,800
బీసీ వసతిగృహాలు	: 73	విద్యార్థులు	: 7,740
గిరిజన ఆశ్రమాలు	: 47	విద్యార్థులు	: 10,774





లెక్కల్లో తేడా..

- సారవకోట సమీకృత వసతిగృహంపై ఏసీబీ దాడులు
- ఉండాల్సిన విద్యార్థులు 336 మంది ..ఉన్నది 162
- అందుబాటులో లేని వార్డెన్ సింహాచలం
- కనిపించని విద్యార్థుల హాజరుపట్టిక, స్టాక్ రిజిస్టర్
- చక్రం తిప్పుతున్న బినామీ వ్యక్తులు

సారవకోట : సారవకోట సమీకృత వసతిగృహంపై గురువారం ఉదయం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఆ సమయంలో వార్డెన్ సింహాచలం అందుబాటులో లేరు. పాలకొండ ఏఎస్‌డబ్ల్యూవో ప్రేమభూషణరావును పిలిపించి వార్డెన్ కార్యాలయం గది, స్టాక్ రూమ్ తాళాలను పగులగొట్టి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థుల హాజరుపట్టిక, స్టాక్ రికార్డులు మాత్రం దొరకలేదు. వాటిని వార్డెన్ తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. హాస్టల్‌లో 336 మంది విద్యార్థులకుగాను అధికారులు దాడులు చేసే సమయానికి 162 మంది - మిగతా 14లో



తనిఖీల్లో గుర్తించిన బియ్యం

పని చేస్తారా... ఉద్యోగం వదిలేస్తారా?

16లో

ఉపాధి కోసం వెళ్లి...

ఉపాధి కోసం వెళ్లిన ఆ యువకుడు ఊరు కాని ఊరిలో మృత్యువు పాలయ్యాడు. కుటుంబానికి ఆసరా అవుతాడనుకుంటే..అర్ధాంతరంగా తనువు చాలించాడు. పొందూరు మండలానికి చెందిన చౌదరి పాపయ్య...విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు.



3లో



ఇదో రకం దారుణం

- నిరుద్యోగుల నెత్తిన జీఎస్టీ
- లబ్ధిదారుల చేతికి అందేది అంతంతే
- యువతలో సన్నగిల్లుతున్న ఆసక్తి

(కలెక్టరేట్)

రుణాలతో యువత ఆర్థికంగావృద్ధి చెందాలని... తమ కాళ్లపై తాము నిలబడాలని... మరికొందరికి ఆసరా కల్పించాలని ప్రభుత్వం ఓవైపు చెబుతోంది. మరోవైపు సవాలక్ష నిబంధనలు...తాజాగా అమలులోకి వచ్చిన జీఎస్టీ...అవరోధంగా నిలుస్తున్నాయి. ఫలితంగా యువత రుణాల మాట ఆలోచించేందుకే భయపడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. బ్యాంక్ విల్లింగ్‌తో పాటు ఎన్నో వ్యయప్రయాసలు పడితే కానీ ప్రభుత్వ రాయితీ రుణం - మిగతా 14లో



ఉపాధి హామీతో మౌలిక సదుపాయాలు

- పాఠశాలల్లో ప్లేఫీల్డ్స్ నిర్మాణం
- అపరిమితమైన నిధులు మంజూరు
- ఇప్పటివరకు రూ. 248 కోట్ల పనులు
- జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుడు కూర్మారావు

(శ్రీకాకుళం సిటీ)



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమా లు చేపడుతున్నామని జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) పథక సంచాలకుడు (పీడీ) హనుమంతు కూర్మారావు పేర్కొన్నారు. ఆయన ఆంధ్రజ్యోతితో ముఖాముఖి మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రశ్న: ఉపాధి హామీ పథకంలో ఇప్పటి వరకు జిల్లాలో ప్రగతి ఏమిటి?

జవాబు: ఆర్థిక సంవత్సరం ఆరంభమై ఐదు నెలలు గడుస్తోంది. ఇప్పటి వరకు రూ.248 కోట్ల విలువైన పనులు చేపట్టాం. ఇందులో రూ. 215 కోట్లు వేతనదారులకు చెల్లించి వారికి ఉపాధి కల్పించాం.

ప్రశ్న: ప్రస్తుతం కొనసాగుతున్న పనులు?

జవాబు: ప్రధానంగా పండ్ల తోటలకు నీటి సంరక్షణ, చెక్‌డ్యాంల మరమ్మతులు, ఉద్యానవనాలు, పశువులకు నీటితొట్టెలు, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో వన నర్సరీలు, నీటి కుంటలు, ఫీడర్ ఛానల్స్, చెరువులకు ఫీడ్ ఛానల్స్, పండ్ల తోటల పెంపకం వంటి పనులు చేపడుతున్నాం. వీటితోపాటు ప్రజావసరాలకు అవసరమైతే అపరిమితమైన నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాం.

ప్రశ్న: ఉపాధి హామీలో పంచాయతీల వాటా పరిస్థితి ఏమిటి?

జవాబు: గ్రామ పంచాయతీల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలైన సీసీ రహదారులు, కాలువల నిర్మాణానికి ఉపాధి హామీలో ప్రతిపాదిస్తున్నాం. రెండు వేల వరకు జనాభా ఉన్న పంచాయతీల్లో పది శాతం పంచాయతీ వాటాగా చెల్లిస్తే 90 శాతం ఉపాధి హామీ నిధులు మంజూరవుతాయి. అలాగే రెండు వేల నుంచి తొమ్మిది వేల మధ్య జనాభా ఉన్న పంచాయతీలకు 30 శాతం వాటా చెల్లిస్తే 70 శాతం నిధులు కేటాయిస్తాం. అలాగే తొమ్మిది వేలకు పైబడితే 50 శాతం పంచాయతీల వాటా చెల్లిస్తే 50 శాతం ఉపాధి నిధులు మంజూరవుతాయి. ఇక జనాభాతో సంబంధం లేకుండా మెటల్ రహదారులు 50-50 నిష్పత్తితో మంజూరు చేస్తాం.

ప్రశ్న: ఉపాధి హామీతో కొత్తగా అనుసంధానించిన కార్యక్రమాలు ఏమిటి?


జవాబు: జిల్లాలో ప్రస్తుతం అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్లేఫీల్డ్స్ తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో పాఠశాలకు ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5లక్షలు కేటాయిస్తున్నాం. జిల్లా క్రీడాభివృద్ధి శాఖ, జిల్లా విద్యాశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్లేఫీల్డ్స్ పనులు నిర్వహించనున్నాం. అలాగే గ్రామాల్లో శ్మశాన వాటికల నిర్మాణానికి రూ.10లక్షలు అవసరమవుతుంది. ఇందులో ఉపాధి హామీ ద్వారా రూ.7లక్షలు కేటాయిస్తున్నాం. గ్రామ పంచాయతీలు రూ.50 వేలు తమ వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రూ.2.5 లక్షలు ఎవరైనా దాతలు విరాళంగా ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఉపాధి హామీ పనుల పారదర్శకతపై విమర్శలు పెరుగుతున్నాయి. దీనిపై మీ సమాధానం?

జవాబు: ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేసినందున పారదర్శకంగా అమలు చేస్తున్నాం. క్షేత్రస్థాయి పర్యవేక్షకులు నిజాయితీగా పనిచేయాల్సి ఉంది. ఇటు గ్రామాల అభివృద్ధితోపాటు అటు కూలీలకు న్యాయమైన వేతనం కల్పించడం పథకం లక్ష్యం. ఆ దిశగా ముందుకెళ్తున్నాం. ఇక చేపట్టిన పనులకు సంబంధించి పారదర్శకతతో నిర్వహించేందుకు ఆయా పనుల వివరాలకు గ్రామపంచాయతీల్లో ప్రదర్శించాల్సి ఉంటుంది. ఉపాధి హామీలో మెరుగైన పనితీరు కోసం ఈ నెల 16న ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో మండలాలవారీగా వీడియో సమావేశాలు నిర్వహిస్తున్నాం.

సాహసం శ్వాసగా..

- కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించిన వంగర యువతి
- భారత పతకాన్ని ఎగురవేసిన వైనం
- గతంలో జీసీరాయ్ పర్వతాన్ని ఎక్కి.. కిలిమంజారోకి ఎంపిక
- ఊతమిచ్చిన ఐటీడీఏ, జిల్లా యువజన శాఖ



బృంద సభ్యులతో..

(వంగర/కొత్తూరు/శ్రీకాకుళం సిటీ)

కృషి ఉంటే ఎంత కష్టమైన పనైనా సులువుగా సాధించవచ్చన్న విషయాన్ని గుర్తు చేసింది ఆ యువతి. వంగర మండలం కొత్తమరువాడ గ్రామానికి చెందిన గేదెల చిన్నమ్మలు ఆఫ్రికా ఖండంలోని బాల్జినియా దేశంలోని 19341 మీటర్ల ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి రికార్డు సృష్టించింది. ఆగస్టు 11న పర్వతారోహణకు పయనమైన ఆమె అంచెలంచెలుగా సేద తీర్చుకొని ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాటికి పర్వత శిఖరానికి చేరుకొని జెండా పాతి ఔరా అనిపించింది.

● పేదరికం తెచ్చిన కష్టాలు..

చిన్నమ్మలు కుటుంబం కటిక పేదరికం కావడంతో పాటు గిరిజన తెగకు చెందినది. కులవృత్తిగా మేదర. బుట్టలు, తట్టలు అల్లుకొని వచ్చిన మొత్తంతోనే కుటుంబంమంతా జీవనం సాగించాల్సిన పరిస్థితి. తల్లిదండ్రుల కష్టాలను చూసిన ఆమె తను కూడా కులవృత్తిలో చేదోడువాదోడుగా ఉండేది. అటు పని చేస్తూ ఇటు పాఠశాలలో విద్యాభ్యాసం చేసేది. తర్వాత కాలంలో బుట్టలకు ఆదరణ లేకపోవడంతో మందుగుండు సామగ్రి తయారీ కేంద్రంలో కుటుంబమంతా చేరారు. 2015 ఫిబ్రవరి 15న జరిగిన మందుగుండు పేలుడు ప్రమాదంలో తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందారు. పాఠశాలలో ఉన్న చిన్నమ్మలకు ఈ వార్త విని ఒక్క సారి స్పృహతప్పి పడిపోయింది. నా అనే వారు లేకపోవడంతో ఆమె జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఇంత లోనే ఆమె చిన్నాన్న, పిన్ని గేదెల భాస్కరరావు, దేవిలు అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పించి అండగా నిలబడ్డారు మనిషి జీవితంలో ఏదో దానిని సాధించన నాడే కీర్తి దక్కుతుందని గ్రహించిన ఆమె, పర్వతారోహణ చేయాలని సంకల్పించింది. ఒక్కొక్క అడుగు ముందుకు వేసి పదోతరగతి మరువాడ పాఠశాల, ఇంటర్, డిగ్రీ చిన్నాన్న ఇంటి వద్ద పార్వతీపురంలో ఉండి పూర్తి చేసింది. ప్రస్తుతం హిందీ బీఈడీ పండిట్ శిక్షణ పొందుతోంది. చిన్నమ్మలు కుతూహలం చూసి యువజన సర్వీసు శాఖ ప్రేరణ కల్పించి శిక్షణ కేంద్రాలు, వాటి ఆవశ్యకతను వివరించారు.


చిన్నమ్మలు

● శిక్షణలో చేరిక..

జిల్లా యువజన సర్వీసు శాఖ సహకారంతో డార్జిలింగ్‌లోని హిమాలయన్ మౌంటనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందింది. అక్కడ ప్రతిభ కనబర్చి చైనా సరిహద్దులోని డార్జిలింగ్‌కు కొంత దూరంలో ఉన్న హిమాలయ పర్వత శ్రేణులలో ఒక్కటైన బీసీరాయ్ పర్వతాన్ని అధిరోహిం చి రికార్డు సృష్టించింది. ఆ సమయంలో ఆమెకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు, మంత్రుల సమక్షంలో ప్రతిభకు పురస్కారాలు అందజేయడంతో పాటు కిలిమంజారో పర్వతారోహణకు ఎంపిక చేశారు. ఇది గమనించిన ఐటీడీఏ సీతంపేట శాఖ కూడా గిరిజన సంస్థ ద్వారా కొంత ప్రేరణ కల్పించి సంస్థ నుంచి చిన్నమ్మలకు రూ.3.50 లక్షలను అందజేసి కిలిమంజారో అధిరోహించేందుకు పంపించారు. దీంతో పర్వతాన్ని అధిరోహించి ఇండియా పతకాన్ని ఎగురవేసి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ ప్రతిభను చాటి చెప్పింది.

హిమాలయాలను అధిరోహణమే ధ్యేయం..

జీవితంలో హిమాలయాలను అధిరోహించడమే తన ధ్యేయమని చిన్నమ్మలు స్పష్టం చేశారు. చిన్నతనంలో ఎదురైన కష్టాలను పక్కన పెట్టి అందుతున్న ప్రశంసలే ముందుకు నడిపిస్తున్నాయి అని అన్నారు. పిన్ని, చిన్నాన్నలతో పాటు, ఐటీడీఏ, జిల్లాయువజన సర్వీసు శాఖ సహకారం తనకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. శిక్షణ శిబిరం వారు సూచించిన ప్రకారం డ్రైఫ్రూట్స్, అరటి పండ్లు, కర్బూజా, హాట్‌డ్రింక్స్, మ్యాంగో జ్యూస్ తీసుకోవడం వల్ల చిన్నపాటి ఇబ్బందులు ఎదురైనా శక్తిని ఇవ్వడంతో సులువుగా అధిరోహించగలిగానని చెప్పారు.

గేదెల చిన్నమ్మలు, పర్వతాధిరోహకురాలు

ప్రముఖుల అభినందనలు..

కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి దేశప్రతిష్టను ఇనుమడించిన మామిడి వెంకటరమణ (కొత్తూరు), ఆర్.చిన్నమ్మ (వంగర)ను కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి, జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబుతోపాటు పలువురు ప్రముఖులు అభినందించారు. వీరిద్దరి సాహసాన్ని, సాధించిన విజయాన్ని ఆపూర్వమైనదిగా అభివర్ణించారు. మామిడి వెంకటరమణ కిలిమంజారో వెళ్లేందుకు ఆర్థిక సహకారం అందించిన సామాజిక కార్యకర్త గీతాశ్రీకాంత్, ఆధ్యాత్మికవేత్త శ్రీపెరుంబదూరు సూరిబాబు, సిక్కోలు యువశక్తి ప్రతినిధులు అన్నెపు సందీప్, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, ట్రజరీ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు డేవిడ్, మామిడి గోవిందరావు, మైలపిల్లి జనార్దన్ తదితరులు అభినందించారు.


కిలిమంజారో శిఖరంపై జాతీయ జెండా ఎగురవేస్తూ..



ప్రతి చిత్రం.. అపురూపం

అతడి చేతి కుంచె కదిపితే చాలు.. ఓ అపురూప చిత్రమే ప్రత్యక్షమవుతుంది. ప్రకృతి పరవశిస్తుంది.. లావణ్యం పలకరిస్తుంది. ముగ్ధరూపం మరిపిస్తుంది. చీకటి వెలుగులు ఏవైనా నేమి కాన్వస్‌పై వర్ణశోభితమై వికసిస్తుంది. టెక్కలిలోని సీవోఎం చర్చ్ పాస్టర్‌గా ఉంటున్న కణితి అబ్రహం ఊహా రూపాలవి. తైలవర్ణ చిత్రాలు వేయడంలో గానీ, డాట్‌పెన్‌తో వేసిన చిత్రాలు గానీ వీక్షకులను ఆకట్టుకుంటాయి. తాను వేసిన వందలాది చిత్రాలు తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన గేలరీలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ చిత్రాల్లో కొన్ని మీ ముందుకు. **-టెక్కలి**




అబ్రహం..



పని కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయాడు!

మెరకముడిదాం: మండలంలోని జి.మర్రివలసలో విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలివి.. శ్రీకాకుళం జిల్లా పొందూరు గ్రామానికి చెందిన చౌదరి పాపయ్య (35) విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేస్తుండగా, షాక్ గుర్రై, అపస్మారకస్థితికి వెళ్లాడు. స్థానిక పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేసి, చీపురుపల్లి ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా, మార్గమధ్యలో మృతి చెందాడు. రెస్కో పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేపట్టేందుకు విజయ టవర్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. విధి నిర్వహణలో ఉండగా, ఆయన మృతి చెందాడు..


మృతి చెందిన పాపయ్య

సీపీఎం నేతల పాదయాత్ర

వంశధార నిర్వాసితులకు మద్దతు
శ్రీకాకుళంలో పోలీసుల అడ్డగింత
ఇరు వర్గాల మధ్య తోపులాట, అరెస్టు

(శ్రీకాకుళం సిటీ)

వంశధార నిర్వాసితుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా సీపీఎం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని డైమండ్ పార్క్ నుంచి సూర్యమహల్ వరకు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం లాఠీచార్జీ చేయడం ఎంతవరకు సమంజసమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు డి.గోవిందరావు ప్రశ్నించారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయకుండా ప్రభుత్వం మొండివైఖరి అవలంభించడం సరికాదన్నారు. సీపీఎం నగర కార్యదర్శి టి.తిరుపతిరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ నిర్వాసితులకు యూత్ ప్యాకేజీ, మౌలిక సదుపాయా లు కల్పించినంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నిర్వాసిత భూములను బలవంతంగా లాక్కోవడమే కాకుండా లాఠీచార్జీ చేసి చంద్రబాబు ప్రభుత్వం తప్పుచేసిందన్నారు. ఈ ర్యాలీలో సీపీఎం నాయకులు ఎం.ఆదినారాయణమూర్తి, బి.లక్ష్మి, డి.గణేష్, బి.సత్యంనాయుడు, జె.లక్ష్మణరావు, కనకలక్ష్మి, అప్పారావు, మోహనరావు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిర్వాసితులకు మద్దతుగా నిరసన ర్యాలీ చేస్తున్న సీపీఎం నేతలు

శ్రీకాకుళంలో ఉద్రిక్తత..

శ్రీకాకుళంలో గురువారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వంశధార నిర్వాసితులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని నిరసిస్తూ సీపీఐ నేతలు శ్రీకాకుళం క్రాంతిభవన్ నుంచి హిరమండలం ర్యాలీగా బయలుదేరుతున్న సమయంలో పోలీసులు వీరిని అడ్డుకున్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎ.విమల, జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ తదితరులు నిరసన తెలియజేస్తుండగా ఒకటో పట్టణ సీఐ రఘువీర్ విష్ణు నేతృత్వంలో పోలీసులు అడ్డుకున్నారు. పెనుగులాడుతున్నా బలవంతంగా వ్యాన్‌లో ఎక్కించి పెద్దపాడులోని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరిని హిరమండలం వెళ్లకుండా అడ్డుకున్నారు. మహిళా రాష్ట్రనేత విమల పోలీసులతో వాగ్వివాదానికి దిగడం, మహిళలను అరెస్ట్ చేయాలనుకుంటే మహిళా పోలీసులతోనే చేయించాలని డిమాండ్ చేయడంతో మహిళా పోలీసులు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్రనేత సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ వంశధార బాధితులను పరామర్శించేందుకు వెళ్తే అరెస్టులతో అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని, పరామర్శించే హక్కును కాలరాయడం పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడతామని స్పష్టం చేశారు. ఈ పరిణామాలతో శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ జంక్షన్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.


సీపీఐ నేతలను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

చెరువులో పడి మహిళ మృతి

కంచివూరు (నందిగాం) : బోరుభద్ర పంచాయతీ కంచివూరు గ్రామానికి చెందిన చిగురువలస పార్వతీ (50) అనే మహిళ చెరువులో పడి అస్వస్థతకు గుర్రై మృతి చెందింది. ఈమె గ్రామ సమీపంలో గల చెరువులోకి బుధవారం స్నానానికి వెళ్లగా మూర్ఛ రావడంతో చెరువులో జారి పడిపోయింది. దీంతో నీళ్లు తాగి అస్వస్థతకు గురవడంతో గ్రామస్థులు ఆమె కుటుంబ సభ్యుల సహాయంతో బయటకు తీసి సపర్యలు చేశారు. అనంతరం చికిత్స కోసం 108 వాహనంలో టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలికి భర్త ప్రకాశరావు, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగాం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వలస కూలీ హఠాన్మరణం

భామిని: కర్నూలు జిల్లా విలజినపల్లె మండలం ఓటమి గ్రామానికి చెందిన వలస కూలీ బి.బాలస్వామి (60) గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. కొరమ సమీపంలో ఆయన నివసిస్తున్నాడు. గురువారం ఉదయం భోజనం చేస్తున్న సమయంలో బాలస్వామి ఒక్కసారిగా అస్వస్థతకు గురవడంతో తోటి కూలీలు కొత్తూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యాధికారి శివాజీ వైద్య సేవలందిస్తుండగా బాలస్వామి మృతిచెందాడు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయడంతో వారు ఆసుపత్రికి చేరుకున్నారు. బాలస్వామిది సహజ మరణమేనని వైద్యులు నిర్ధారించినప్పటికీ తోటి కూలీలు అంగీకరించక పోవడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

గత ఏడాది తోటి కూలీలతో కూలి పనులు చేస్తూ కుటుం బానికి తమ ఆదాయం నుంచి కొంత మొత్తాన్ని పంపించేవాడు. హఠాత్తు మృతితో కూలీల్లో విషాదం అలుముకుంది. బత్తిలి ఏఎస్ఐ విశ్వనాథం కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.


మృతి చెందిన బాలస్వామి

పశువులను అక్రమ రవాణా చేస్తున్న లారీ పట్టివేత

జలుమూరు: నారాయణవలస సంత నుంచి అక్రమంగా తరలిస్తున్న పశువులు లారీని తిలారు గేటువద్ద బుధవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. అందులో గల 38 పశువులను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి కేసు నమోదు చేశామని చెప్పారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న లారీ డ్రైవరు రంగారెడ్డి జిల్లా భూపాల్‌నగర్‌కు చెందిన కోటి శ్రీనివాస్‌గౌడ్, చిన్నదూగాం గ్రామానికి చెందిన రావాడ మల్లేసుపై కేసు నమోదు చేశారు. పశువులను తలరిస్తున్న లారీని సీజ్ చేసి కోర్టుకు హాజరుపర్చినట్టు హెచ్‌సీ తెలిపారు.







205 మందికి నేత్ర వైద్య పరీక్షలు

పట్టులోగాం(హరిపురం):మందస మండలంలోని పట్టులోగాం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో గురువారం 205మందికి వైద్యుడు రోణంకి వెంకటరమణ నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఎం ఐ.లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన శిబిరంలో కంటిసమస్యలతో బాధపడుతున్న నలుగుర్ని గుర్తించారు. మరో నలుగుర్ని కళ్లజోళ్లకోసం ఎంపికచేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శారద, శ్రీధర్, పుష్పకుమారి, చిన్నికుమారి పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వెంకటరమణ


ప్రాజెక్టు నుంచి వచ్చిన బురద నీరు

ఉద్దానం ప్రాజెక్టు నీరు బురదమయం

ఆందోళనచెందుతున్న గల్లి వాసులు

వజ్రపుకొత్తూరు: నగరంపల్లి పంచాయతీ పరిధిలోగల శివరాంపురం,గల్లి గ్రామాలకు ఉద్దానం ప్రాజెక్టు ద్వారా బురద నీరు సరఫరా అవుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నీటినే వాడుతున్నామని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ నీటిని తాగితే వ్యాధులు ప్రబలే అవకాశ ముందని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి శుద్ధజలాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జనావాసాల్లో వానరాలు


సిరిపురంలో సంచరిస్తున్న వానరులు


హరిపురం: మందస మండలంలోని డబారు, పుచ్చపాడు, జీఆర్‌పురం, పొత్తంగి, సిరిపురం, బెల్లుపటియా తదితర గ్రామాల్లో వానరాలు దాడిచేసి గాయపరుస్తుండడంతో భయాందోళన చెందుతున్నారు. ఏటా మామిడి, జీడి పంటలుచేతికి వచ్చే సమయంలో ఇబ్బందిపడుతున్నామని, వరి పంటపొలాలు సైతం ధ్వంసం చేస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ఫలసాయం దక్కనీయడంలేదని మామిడి, సపోట, జామ తదితర తోటల రైతులుతెలిపారు. అధికారులు వా నరాలు పట్టుకొని జూ,అటవీప్రాంతా లకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

వైసీపీ గెలుపునకు కృషి చేయండి

వజ్రపుకొత్తూరు:వైసీపీ 2019లో గెలుపునకు ప్రతికార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ పలాస నియోజకవర్గ ఇన్‌చారి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. పెదబాడంలో భూలోకమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ, బూత్ కమిటీలు గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు మరడ భాస్కరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్ కె.గిరిబాబు పాల్గొన్నారు.


బూత్ కమిటీ నియామకపత్రాన్ని అందజేస్తున్న అప్పలరాజు

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రొత్సహించేందుకు నిర్మిస్తున్న వర్మీకంపోస్టు యూనిట్ల లక్ష్యసాధన విషయంలో అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో యూనిట్లు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయి. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి తక్కువ ఖర్చుతో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు నియోజకవర్గం పరిధిలో 1500 చొప్పున నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. అధికారుల నిర్లక్ష్యం, రైతుల్లో చైతన్యం కొరవడి పథకం నీరుగారిపోయింది.

మఖరజోలలో వర్మీకంపోస్టు యూనిట్


నడిపించి...మధ్యలో వదిలేసి!

- అర్ధంతరంగా నిలిచిన వర్మీకంపోస్టు యూనిట్లు
- అధికారుల నిర్లక్ష్యం, రైతుల్లో కొరవడిన చైతన్యం
- నీరుగారుతున్న పథకం లక్ష్యం

హరిపురం: పలాస నియోజకవర్గం పరిధిలో సేంద్రియ వ్యవసాయం ప్రొత్సహించేందుకు మండలానికి 500 చొప్పున లక్ష్యంగా పథకాన్ని ప్రారంభించారు. వీటికి పొదుపు సంఘాలను భాగస్వామ్యం చేస్తూ.. ప్రభుత్వం మహిళలతో వర్మీకంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, అందుకు తగ్గట్టుగా క్షేత్రస్థాయిలో పని ముందుకు సాగడంలేదు. పథకం ప్రారంభించి సుమారు ఎనిమిది నెలలు గడిచినా.. నేటికి మందస మండలంలో 101, పలాసలో 98, వజ్రపుకొత్తూరు 52 మాత్రమే నిర్మాణం పూర్తయ్యాయి.కాగా వీటిలో సగం నిర్మాణాలకే మొదటివిడత బిల్లులు అందజేశారు. ఇప్పటికే నిర్మాణం చేపట్టిన వారికి గడువులోగా నిధులు చెల్లిస్తే మరింత మంది వీటిపై శ్రద్ధ చూపిస్తారని రైతులు చెబుతున్నారు. అధికారుల తీరుమాత్రం దీనికి విరుద్ధంగా ఉండడంతో పథక లక్ష్యం ముందుకు సాగడంలేదు.

వర్మీకంపోస్టు యూనిట్‌కు నిధులిలా..

వర్మీకంపోస్టు పథకంలో ఏర్పాటుచేయనున్న యూనిట్‌కు ఖర్చు రూ.19,123గా నిర్ణయించారు.దీనిలో పునాది నిర్మాణానికి రూ.78.24. మెటీరియల్ ఖర్చు రూ.11,970, ప్లాస్టింగ్ చేయడానికి రూ.410.83, వెదురు కర్రలకు రూ.రెండు వేలు, షెడ్ నిర్మాణానికి రూ.1184, వైర్‌మెన్‌కు రూ.300, బోర్డు ఏర్పాటుకు రూ.700 చొప్పున మంజూరుచేస్తారు. మిగిలిన రూ. 2,500 వానపాములకోసం లబ్ధిదారులు భరించాల్సిఉంది. కాగా నిర్మాణాలు చేపట్టకుండా కొన్నిచోట్ల నిధులు మంజూరుకాగా, మరికొన్ని చోట్ల చేయితడిపిన వారికే సంబంధిత అధికారులు బిల్లులు చెల్లించినట్లుగా పలువురు విమర్శిస్తున్నారు. దీంతో నిర్మించిన వారికి బిల్లులు అందక.. నిర్మాణానికి నోచుకోని వాటిని బిల్లులు అందించిన వైనం నెలకొంది.

ప్రోత్సాహం ఇవ్వడంలేదు



వర్మీకంపోస్టు తయారీ తొట్లు నిర్మించి.. వ్యర్థాలు నింపి వానపాములు వేయాలి. తయారైనవర్మీకంపోస్టు ఎరువును మహిళలు తమ వ్యవసాయ భూములకు వినియోగించుకోగా మిగులుంటే విక్రయించి ఉపాధి పొందేందుకు అవకాశం ఉంది. అయితే రైతులకు ఆ దిశగా ప్రోత్సాహం అధకారులు ఇవ్వడంలేదు. అధికారులు ఈ విషయమై రైతుల్లో అవగాహన కల్పించాలి.

-చింతాడ గణపతి, పితాతోళి

రైతులకు ప్రయోజనకరం..



వర్మీకంపోస్టుతో భూసారాన్ని పెంచుకోవచ్చు. మొక్కలకు కావల్సిన స్థూల, సూక్ష్మ పోషకాలను అందిస్తోంది. భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెంచుతుంది. నేలను గుల్లబారేలా చేస్తుంది. దీంతో భూమి సారవంతంగా మారి రైతులకు ప్రయోజనకరంగా ఉన్నా దీనికి అనువైన వాతావరణాన్ని వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు కల్పించడం లేదు.

-కొండల మణిభూషణరావు, మఖరజోల

ప్రజాప్రతినిధులకే తెలియదు..



వర్మీకంపోస్టు పథకం గురించి ప్రజాప్రతినిధులకే తెలియదు, రైతులకు ఎలా తెలుస్తుంది. ఇప్పటికి నిర్మించి ఆరునెలలు దాటినా పూర్తిగా బిల్లులు అందడంలేదు. దీంతో వీటిని నిర్మించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. కొలతల ప్రకారం షెడ్లు నిర్మించినా.. లేనిపోని నిబంధనలతో రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు.

-ఎస్.ఉమాశంకర్, సర్పంచ్, హొన్నాళి

లక్ష్యాలు పూర్తిచేస్తాం..



గతంలోనే ఆసక్తి ఉన్న సంఘాలతో యూనిట్లను స్థాపించేందుకు సభ్యులను గుర్తించారు. ఎంపిక వెలుగు, నిర్మాణ పర్యవేక్షణ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్నాం. పూర్తయిన వాటికి బిల్లులు అందజేస్తున్నాం. త్వరితగతిన లక్ష్యాలు సాధించి పూర్తిచేస్తాం. అన్నింటిని పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

-శ్రీనివాసరావు, ఏపీవో, మందస

మోదీతోనే అభివృద్ధి సాధ్యం: కణితి

మెట్టూరు(వజ్రపుకొత్తూరు): ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకుడు, మాజీ ఎంపీ కణితి విశ్వనాథం తెలిపారు. వజ్రపుకొత్తూరు మండలంలోని మెట్టూరులో బీజేపీ బూత్ కమిటీలు గురువారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో విశ్వనాథం మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాలు ఏర్పాటులో మోడి ప్రభుత్వం ముందుంజలో ఉందన్నారు. బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి కొర్రాయి బాలకృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి దువ్వాడ ఉమామహేశ్వరరావు,పార్టీ మండలాధ్యక్షుడు బి.అప్పలస్వామి, బీజేపీ నాయకులు టి.మాధవరావు, తమ్మినేని విఘ్నేశం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్వనాథం

రుబెల్లా, తట్టు టీకాలు తప్పనిసరి

మందస/హరిపురం: రుబెల్లా, తట్టు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి టి.పాపినాయుడు తెలిపారు. గురువారం మండలంలోని రాధాకృష్ణాపురం ఏపీఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం288 మందికి రూ బెల్లా, తట్టు టీకాలువేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై.యశోధలక్ష్మి, సూపర్‌వైజర్ ప్రసాదరావు, పి.అనిత, నిర్మల, ఆదిలక్ష్మి, పి.మమ్మీదేవి పాల్గొన్నారు.

రైతు వద్దకే రెవెన్యూ సేవలు

బహాడపల్లి(హరిపురం):ప్రభుత్వం రైతుల వద్దకే రెవెన్యూ సేవలకోసం సదస్సులు నిర్వహిస్తోందని రెవెన్యూఇనస్పెక్టర్ దువ్వాడ అమర్‌నాధ్ తెలిపారు. మందస మండలంలోని బహాడపల్లి, సరియాపల్లి, మందూరు, హంసరాళి, టబ్బూరు రెవెన్యూ సబ్‌డివిజన్ గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వెబ్‌ల్యాండ్ వంటి సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన సమస్యలను రైతులకు తెలియజేసి భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా అడంగల్, 1బీలలో ఏర్పడిన పలు సమస్యలకు పరిష్కారమార్గాలను చూపించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సునంద, సర్పంచ్‌లు డొక్కరి ధనలక్ష్మీదానయ్య, తమిరిభాస్కరరావు, ఎంపీటీసీ సాలిన మాధవరావు, మామిడి వనజాక్షి, ఉద్యానవన శాఖ అధికారులు ఉమాభరణి, శంకరరావు, ఏవో పోలారావు, ఉదయ్ పాల్గొన్నారు.


సరియాపల్లిలో వినతులను స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

సమాచారం

నేడు రెవెన్యూ సదస్సులు

మందస: మండలంలోని కుంటికోట, కమలాపురం, పాతకమలాపురం, బిడిమి, సువర్ణపురంల్లో శుక్రవారంరైతుసేవలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు తెలిపారు.

23న మండల సమావేశం

మందస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఈనెల 23న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.చంద్రకుమారి తెలిపారు. ఎంపీపీ దాసరి జయలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు హాజరుకావాలని కోరారు.


ఘనంగా సింహ సంక్రమణ పూజలు

రైల్వేకాలనీ(పలాస):స్థానిక సీతారామాలయ కాంప్లెక్స్‌లో వెలసిన జగన్నాథాలయంలో ఒడియా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం సింహ సంక్రమణ పూజలు ఘనంగా నిర్వహించారు. లోకశాంతిని కోరుతూ శక్తిఅమ్మవారికి పూజలు ప్రతి నెలా సంక్రమణం రోజు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి బాబూరావు పండా తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రవికుమార్‌బ్రహ్మ,దాస్‌మాస్టారు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న సంఘసభ్యులు





జలకళ సంతరించుకున్న హరిసాగరం, తర్లాకోట పెదచెరువు

చెరువుల్లో జలకళ

పలాస:నియోజకవర్గంలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది.పలాస మండలంలోగల హరిసాగరం, తర్లాకోట పెదచెరువు, లొత్తూరు వరహాలగెడ్డ రిజర్వాయర్, జగన్నాథసాగరం, దోయిసాగరం, కుంకుమసాగరం, మందస మండలంలోని ప్రధాన చెరువులు, రిజర్వాయర్లు నిండుకుండలా కనిపిస్తున్నాయి. పరుపుపై నుంచి నీరు పొర్లుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

108లో ప్రసవం

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు పంచాయతీ పరిధిలో గల చిన కొత్తూరుకి చెందిన జి.హేమలత 108వాహనంలో గురువారం మగబిడ్డకు జన్మనిచ్చింది. ఉదయం 7.30 గంటల సమయంలో పురిటినొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన సిబ్బంది తరలిస్తుండగా వజ్రపుకొత్తూరుకు సమీపంలో హేమలత మగబిడ్డకు జన్మనిచ్చింది. వైద్యసేవల నిమిత్తం వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీకి తరలించగా వైద్యుడు మద్దిల సంపతిరావు ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించి ఇంటికి పంపించారు. 108వాహన సిబ్బంది ఈఎంటీ పి.సత్యం, వెంకటరమణలను స్థానికులు అభినందించారు.

అవార్డు లభించడంపై హర్షం

పలాస: పలాస 108 వాహన ఈఎంఈ పీవీ రమణ, ఈఎంటీ సత్యం స్వాతంత్ర్యదినోత్సవంలో భాగంగా కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డు అందుకోవడంతో ఈ వాహన సిబ్బంది ఎం.వెంకటరావు, టి.ఢిల్లేశ్వరరావు, ఆర్‌వీ.రమణ, తారక్, సత్యనారాయణ హర్షం వ్యక్తంచేశారు.

వివాదాస్పద స్థలం పరిశీలన



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి

లేబర్‌కాలనీ(పలాస): స్థానిక 13వ వార్డు లేబర్‌కాలనీలో వివాదాస్పద స్థలంలో నిర్మాణాన్ని తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి గురువారం పరిశీలించి పనులు నిలిపివేశారు. ప్రభుత్వానికి చెందిన ఈ భూమిలో కొంతమంది ఇళ్లు నిర్మిస్తుండడంతో తహసీల్దార్‌కు సమాచారం రావడంతో ఆయన ఈ స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ నిర్మాణాలు చేపట్టవద్దని ఆయన హెచ్చరించారు. తగిన పత్రాలు తమ కార్యాలయానికి సమర్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఇదే ప్రాంతంలో పలు నిర్మాణాలు తప్పుడు రికార్డులతో రిజిస్ట్రేషన్‌చేయించిట్లు తమ వద్ద దస్త్రాలు ఉన్నాయని, వారందరికీ నోటీసులు ఇస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్‌ఐ గిరిరాజు, వీఆర్‌వో అప్పలనాయుడు ఉన్నారు.

పెంటవీధిలో కమిషనర్ ....

పెంటవీధి(పలాస): పెంటవీధిలో నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ కమిషనర్ పి.జగన్మోహనరావు, తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి, సర్వేయర్ చలపతిరావు గురువారం పరిశీలించారు. ఆ ప్రాంతంలో రహదారి లేనట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు తదుపరి పరిశీలనకు రికార్డులు తమ కార్యాలయానికి సమర్పించాలని స్థల యజమాని పెంట సంజీత్‌కుమార్‌కు ఆదేశించారు. కాగా ఆ స్థలంలో నిర్మించవద్దని కమిషనర్ యజమానిని కోరారు. అక్కడ ఉన్న రాళ్లను తొలగించాలని సిబ్బంది కమిషనర్ ఆదేశించడంతో సంబంధిత యజమాని ఆందోళన వ్యక్తంచేశాడు. రెవెన్యూ అధికారులు సర్వే జరుపుతూ వాస్తవాలు పరిశీలిస్తున్న సమయంలో అధికారులు ఉద్దేశపూర్వకంగా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయాడు.

నగదు రహిత లావాదేవీలకు ప్రోత్సాహం

టెక్కలి ఆర్డీవో వెంకటేశ్వరరావు

శాసనం(పలాస):ప్రభుత్వం నగదురహిత లావాదేవీలకు ప్రోత్సహిస్తోందని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం పలాస తహసీల్దార్ కార్యాలయంలో నగదురహిత లావాదేవీలతో రేషన్‌సరుకులు అందుకున్న లబ్ధిదారులకు డ్రా తీయగా, గెలుపొందిన వారికి మొబైల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌సరుకులు నగదుతోపాటు నగదురహితంగా కూడా తీసుకోవచ్చునని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి, ఉపతహసీల్దార్ బి.పాపారావు, భాగ్యలక్ష్మి, ఆర్.గిరిరాజు పాల్గొన్నారు.





మొబైల్‌ఫోన్ అందజేస్తున్న ఆర్డీవో, కంప్యూటర్లు స్వాధీనం చేసుకుంటున్న వెంకటేశ్వరరావు

మీ సేవా కేంద్రాల సీజ్

టెక్కలిపట్నం(పలాస): కరజాడలో నిర్వహించాల్సిన మీ-సేవ కేంద్రం టెక్కలిపట్నంలో నిర్వహిస్తుండడంతో టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు ఆ కేంద్రాన్ని గురువారం పరిశీలించి సీజ్‌చేశారు. దీంతో పాటు ఎటువంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మీ-సేవ కేంద్రాన్ని కూడా సీజ్ చేయడం విశేషం. ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు ఆకస్మికంగా టెక్కలిపట్నంలో గలజామిరామకృష్ణ, జామి గిరిబాబుకు చెందిన మీసేవ కేంద్రాలను తనిఖీ చేశారు. జామిగిరిబాబు మీసేవ కేంద్రం ఆయనకు మంజూరైనా ఎటువంటి పత్రాలు లేకపోవడంతో సీజ్‌చేయగా, జామిరామకృష్ణకు చెందిన మీసేవా కేంద్రం మెళియాపుట్టి మండలంలోని కరజాడలో మంజూరైంది. ఆయన నిబంధనలకు విరుద్ధంగా టెక్కలి పట్నంలో నిర్వహిస్తుండడంతో దానిని సీజ్ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి, సిబ్బంది ఉన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే గౌతు శివాజీ

కంబాలరాయుడుపేట(పూండి):మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందరశివాజీ తెలిపారు. గురువారం కంబాలరాయుడుపేటలో రూ.10లక్షల విలువగల రెండు ఫైబర్ తెప్పలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేట నిషేధ భృతి కొంతమందికే ఇచ్చారని, తీర ప్రాంత వ్యాప్తంగా ఉన్న భూములు మత్స్యకారులకు డి పట్టాలు ఇవ్వాలని సర్పంచ్ కంబాల దానేసు ఎమ్మెల్యే శివాజీని కోరగా కృషి చేస్తానని హామీఇచ్చారు. దేవునల్తాడ, కంబాలరాయుడుపేట మత్స్యకారులకు రెండు ఫైబర్ తెప్పలు 50 శాతం సబ్సిడీతో మంజూరుచేశామని, ఒక్కో తెప్ప రూ.ఐదులక్షలు విలువ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గొరకల వసంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, సైని భాస్కరరావు, తిమ్మల కృష్ణారావు, గోవిందు పాపారావు, ఇరోతు హేమంత్, కర్ని రమణ, పుచ్చ ఈశ్వరరావు, వంక దొడ్డయ్య, కంబాల షణ్ముఖరావు, మత్స్యశాఖ డీడీ కృష్ణమూర్తి, ఎఫ్‌డీఎఫ్ సంతోష్‌కుమార్, ఫైబర్ తెప్ప లబ్దిదారులు కంబాల రామారావు, బుడగట్ల మల్లేసు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివాజీ

నిర్వాసితులపై లాఠీచార్జికి నాయకుల నిరసన

కాశీబుగ్గ: వంశధార నిర్వాసితులకు న్యాయంజరిగే వరకూ సీపీఎం నిర్వాసితుల తరపున పోరాటం చేస్తుందని ఆ పార్టీ నాయకులు కె.మోహనరావు, బి.ఆనందరావు, ఎన్.గణపతి తెలిపారు. బుధవారం వంశధార నిర్వాసితులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా స్థానిక సీఐటీయూ కార్యాలయం నుంచి శ్రీనివాసలాడ్జి మీదుగా పాతబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013 చట్టం ప్రకారం పరిహారాన్ని చెల్లించి వంశధార పనులు చేయాలని రైతులు కోరుతుంటే ప్రభుత్వం పోలీసు పహారాతో భయభ్రాంతులకు గురిచేస్తోందని తెలిపారు. చట్టప్రకారం పరిహారం చెల్లించాలని అడిగితే పోలీసులతో లాఠీచార్జి చేయించడం హేయమైన చర్యని అన్నారు. కార్యక్రమంలోఎన్.చంద్రయ్య,కె.లక్ష్మణరావు, కె.బాలాజీ, ఎ.ఆనందరావు, టి.సింహాద్రి, హేమానంద్, భాస్కరరావు, డి.చలపతిరావు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ ఒకరి మృతి

అంబుగాం(హరిపురం):మందసమండలంలోని అంబుగాం గ్రామానికి చెందిన గుజ్జల లచ్చన్న(60) చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. ఈనెల 14న ద్విచక్రవాహనం ఢీకొని లచ్చన్న గాయపడడంతో పలాసలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికి త్స అందించారు. బుధవారం రాత్రి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలిస్తుండగా.. మార్గ మధ్యలో మృతిచెందాడు.లచ్చన్నకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈ విషయమై ఎటువంటి సమాచారం లేదని మందస పోలీసులు తెలిపారు.

విద్యుత్ కోతలు నివారించండి

పలాస:జంటపట్టణాల్లో విద్యుత్‌కోతలను నివారించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సీదిరి అప్పలరాజు డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వైసీపీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట వేళలు పాటించాలని, విద్యుత్ కోత విధిస్తే ముందురోజు పత్రికా ప్రకటన విడుదల చేయాలని కోరారు. సబ్‌స్టేషన్ సక్రమంగా నిర్వహించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఏడీఈకి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట వైసీపీ పట్టణాధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, నా యకులు బల్ల గిరిబాబు, పైల వెంకట్రావు, డబ్బీరు భవానీశంకర్, బోర కృష్ణారావురెడ్డి, బతకల పులిరాజు, సన్యా సి అప్పో, ఉంగ సాయిక్రిష్ణ, కర్రి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళా చట్టాలను గౌరవించండి

జిల్లా చైల్డ్ ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వరరావు

కుంటికోట(హరిపురం):మహిళలు, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలన ప్రతిఒక్కరూ గౌరవించాలని జిల్లా చైల్డ్ ప్రాజెక్ట్ అధికారి కె.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.మందస మండలం కుంటికోట యువజన ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)లో ప్రభుత్వ శాఖల్లోని జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లు, ఆర్‌ఐలకు శిక్షణ నిర్వహిస్తున్నారు. గురువారం రెండో రోజు శిక్షణలో ప్రభుత్వ పథకాల తీరుతెన్నులు, అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గృహహింస, మహిళా రక్షణ, చిన్నారుల సంరక్షణ వంటి పలు చట్టాలు వివరించారు. బాలబాలికలు, కిశోరబాలికలు యుక్తవయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు, ఒత్తిడి లేకుండా చేపట్టాల్సిన చర్యలపై మందస పీహెచ్‌సీ వైద్యులు టి.పాపినాయుడు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డీ జిల్లా మేనేజర్ మోహనరావు, వైటీసీ మేనేజర్ రామినాయుడు పాల్గొన్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఆనందో బ్రహ్మ

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-

జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-

నేనే రాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-లై

మందస

మహేంద్ర-జయజనాకినాయక

రూ.1580 కోట్ల వ్యవసాయ రుణాలు లక్ష్యం

● కౌలు రైతులతోపాటు కొత్త రైతులకు రుణాలు ఇవ్వండి
● జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు

సాయికాలనీ(పలాస):జిల్లాలో ఈ ఏడాది రూ.1580 కోట్ల మేర వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ పి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు రూ.1200 కోట్లు రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. గురువారం పలాసలోని సాయికాలనీ ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారులతో లీడ్ బ్యాంక్ మేనేజర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మిగిలిన రూ.380 కోట్ల రుణం ఈనెల 21వ తేదీ నుంచి రైతులకు అందించాలని కోరారు. కౌలు రైతులతో పాటు కొత్తగా వ్యవసాయం చేసిన రైతులకు కూడా రుణాలు అందించాలని, అలసత్వం వహిస్తే సంబంధిత బ్యాంకు శాఖలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సబ్సిడీ రుణమేళాలో బ్యాంకర్లు లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. పలాస, వజ్రపుకొత్తూరు ఏవోలు నాగరాజు, కిరణ్‌వాణి మాట్లాడుతూ ఒక్కో రైతుకు రెండు ఎకరాల చొప్పున ఉంటే ఒక్క ఎకరంగానే గుర్తించి వాటికే రుణమాఫీ చేశారని, ఈ విషయంపై బ్యాంకు అధికారులనుప్రశ్నిస్తుంటే, ఆ తప్పులు తమపై పెట్టడం వల్ల రెవెన్యూ, వ్యవసాయాధికారులకు రైతులు దోషులుగా చూస్తున్నారన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కేవీ ఆదిత్యలక్ష్మి, ఎంపీడీవోలు పి.సూర్యనారాయణ, వి.తిరుమలరావు, ఏబీఐఆర్‌డీ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, కమిషనర్ పి.జగన్మోహనరావు, ఆంధ్రాబ్యాంకు మేనేజర్ జీఎస్ హరిపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

19న డీఎస్సీ-2002 హిందీపండిట్లకు కౌన్సెలింగ్

శ్రీకాకుళం సిటీ: డీఎస్సీ-2002 హిందీ భాషాపండిత పోస్టుల భర్తీకి ఈనెల 19న కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు డీఈవో ఎ.ప్రభాకరరావుతెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా డీఈవో వెబ్‌సైట్ హెచ్‌టీటీపీ://సైట్స్.గూగుల్.కామ్/సైట్/డీఈవోఎస్‌కెఎల్‌ఓఆర్‌జీలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఎడ్యుకేషనల్,ట్రైనింగ్ ధ్రువపత్రాలు, రెండుసెట్ల జిరాక్స్ కాపీలు, స్టాంప్ పేపర్‌పై వెబ్‌సైట్‌లో సూచించిన అఫిడవిట్, వెబ్‌సైట్‌లో పొందుపరిచిన డిక్లరేషన్‌ఫారంతో హాజరుకావాలని సూచించారు.

ఒడిశా

కాంగ్రెస్‌ను బలోపేతం చేయండి

పర్లాకిమిడి: కార్యకర్తలు గ్రామస్థాయిలో పర్యటించి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన మాజీ మంత్రి జెనక్‌దూడ్ పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాస్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీపై అసంతృప్తితో ఉన్నప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కడతారన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి దాశరథిగోమాంగో మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకూ కలిసికట్టుగా కష్టపడితే మోహన, పర్లాకిమిడిలు కాంగ్రెస్ పరమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సూర్యారావు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గజపతిరావు, పట్టణ అధ్యక్షుడు బసంత్‌పండా, ప్రేమికమండల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీసీసీ కార్యదర్శి దాశరథిగోమాంగో

పేదల ఆర్థికాభివృద్ధికి కార్యాచరణ

పర్లాకిమిడి:పేదల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా కార్యాచరణ చేశామని డీఆర్‌డీఏ పీడీ తనక్‌మహంతి తెలిపారు.స్థానిక ఆంధ్రాబ్యాంకు శిక్షణ కార్యాలయ భవనంలో తనక్‌మహంతి మాట్లాడుతూ గజపతి జిల్లాలో 45 పంచాయతీల్లో సుమారు 20 వేల మంది దారిద్ర్యరేఖ దిగువఉన్న పేదలకు ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీడీ సామంత్రాయ్‌తో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తనక్‌మహంతి


అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి రాతపరీక్ష రాస్తున్న అభ్యర్థులు

23 అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీ


సీతంపేట: ఐటీడీఏ పరిధిలో ఐదు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులను భర్తీ చేసినట్టుపీవో ఎల్.శివశంకర్ తెలిపారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో సీతంపేట, వీరఘట్టం, పాలకొండ, కొత్తూరు. టెక్కలి మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి రాతపరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న 57 పోస్టులు భర్తీకి దరఖాస్తులు కోరగా 26 పోస్టులకు మాత్రమే అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రాత పరీక్షకు 55 మంది హాజరుకాగా ప్రతిభ కనబరిచిన 23 మందికి కార్యకర్తలు, ఆయాలుగా ఎంపికచేసినట్లు చెప్పారు. మిగిలిన 31పోస్టులు ఖాళీలు భర్తీ చేసేందుకు రీనోటిఫికేషన్ ఇవ్వనునున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ లీలావతి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో నరేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

19న మత్స్యకార గురుకులంలో ప్రవేశానికి హాజరుకండి

గార:వజ్రపుకొత్తూరు మండలంలోని అక్కుపల్లిలో గల బీసీ బాలుర సంక్షేమ మత్స్యకార గురుకుల పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో ఐదోతరగతిలో ప్రవేశానికి అర్హతగల విద్యార్థులు ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు గార బీసీ గురుకుల పాఠశాలకు హాజరుకావాలని గురుకులం ప్రధానాచార్యులు, కన్వీనర్ యు.గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యకార గురుకులంలో ప్రవేశం కోసం ఈఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎస్‌జీపీ సెట్ రాసిన బాలురు, ఇంతవరకు ఏ గురుకుల పాఠశాలలోనూ సీటు పొందని వారు స్టడీ సర్టిఫికెట్లు, ర్యాంక్ కార్డుతో హాజరుకావాలని కోరారు.

పరీక్ష రాయని విద్యార్థులు...

ప్రవేశపరీక్ష రాయని విద్యార్థులు అక్కుపల్లి పాఠశాలలో ఐదు, ఆరో తరగతిలో ప్రవేశంకోసంఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార బాలురు ఈనెల 21వ తేదీన వారి స్టడీ సర్టిఫికెట్లతో గార గురుకుల పాఠశాలకు హాజరుకావాలని గణపతి పేర్కొన్నారు.వివరాలకోసం ఈ ఫోన్ నెంబర్ 9618880991కు సంప్రదించవచ్చని కోరారు.









ఏజెన్సీ అందాలు ప్రతిబింబించేలా..

పర్యాటక ఉత్సవాలు

- సెప్టెంబరు 26న ప్రారంభం
- ఐదు రోజుల పాటు నిర్వహణ
- పనులు పరిశీలించిన ఐటీడీఏ పీవో శివశంకర్



చంద్రమ్మగుడి వద్ద కొండ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో

సీతంపేట: ఏజెన్సీలో ప్రకృతి సిద్ధమైన అందాలు ఎన్నో ఉన్నాయని వాటిని జిల్లా మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ఐదు రోజుల పాటు పర్యాటక ఉత్సవాలను నిర్వహించనున్నట్టు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. సెప్టెంబరు 26 నుంచి 30వరకు జరిగే ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్నిశాఖల అధికారుల సహకరించాలని ఆయన కోరారు. గురువారం పెదరామ పంచాయతీ చంద్రమ్మగుడి వద్ద చేపడుతున్న పర్యాటక పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, చంద్రమ్మగుడికి ఎదురుగా ఉన్న కొండపైకి మెట్లు నిర్మించి అక్కడ రాత్రి బస చేసేందుకు వీలుగా హిల్ రీసార్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కొండపైన పారాగ్లైడింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. కొండ చుట్టూ మెట్ల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్శించే విధంగా పలుచోట్ల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పర్యాటక ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. చంద్రమ్మగుడి వద్ద చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనుల కారణంగా భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించడంతోపాటు వారికి ఉపాధి అవకాశం కల్పిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఈఈ కె.అశోక్, ఏఈ వీర్రాజు, రామారావు, భాస్కరరావు పాల్గొన్నారు.

3.17 లక్షల మరుగుదొడ్ల లక్ష్యం: జడ్పీ సీఈవో

రేగిడి: జిల్లాలో 3.17 లక్షల మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టిన్నట్టు జడ్పీ సీఈవో జి.నగేష్ తెలిపారు. గురువారం రేగిడి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. మరుగుదొడ్లు నిర్మించుకోని కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, రాయితీలు నిలుపుదల చేస్తామన్నారు. జిల్లాలో ఇంతవరకు 87,830 దరఖాస్తులు అందాయని, వీటన్నింటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచినట్టు ఆయన చెప్పారు. 2.29 లక్షల మరుగుదొడ్లను ఈ నెల 24లోగా పూర్తిచేసేందుకు గతంలో అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. నిర్మాణాలు పూర్తి చేసిన వారికి తక్షణమే బిల్లులు చెల్లించాలని సూచించారు. వంగర, రేగిడి, రాజాం, సంతకవిటి మండలాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు మందకొడిగా జరగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఏస్ఈ వి.రవి, ఎంపీడీవో బాసూరి శంకరరావు, ఈవోపీఆర్డీ రామకృష్ణారావు ఉన్నారు.

నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించండి

- గిరిజన ప్రాంతాల్లో తప్పనిసరి
- అంధత్వ నివారణ అధికారులను ఆదేశించిన జేసీ-2



అధికారులతో సమీక్షిస్తున్న జేసీ-2 రజనీకాంతరావు

కలెక్టరేట్ : జిల్లాలో నేత్ర సమస్యలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని జేసీ-2 పి.రజనీకాంతరావు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్య శిబిరాలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అత్యధికంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పౌష్టికాహారం లోపం కారణంగా గిరిజనుల్లో అధికంగా కంటి సమస్యలతో బాధపడుతున్నారని ఆయన చెప్పారు. వెంటనే వైద్య శిబిరాల తేదీలను ఖరారు చేసి కలెక్టర్ కార్యాలయానికి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తెలియజేయాలని ఆదేశించారు. నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నేత్ర శస్త్ర చికిత్సలు చేసిన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందించాలని జేసీ-2 తెలిపారు. పాఠశాలల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ఎస్. తిరుపతిరావు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ జీవీ రమణకుమార్, రిమ్స్ హెచ్‌వోడీ తారకేశ్వరరావు, అప్తాలమిక్ అధికారి రాజశేఖరరెడ్డి, ఆరోగ్యవరం, శంకర్ ఫౌండేషన్, పుష్పగిరి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం...మన డాక్టర్

(ఆరోగ్యమే మహాభాగ్యం) ADVT. SPECIAL

హోమియో వైద్యం అత్యుత్తమం


- అన్నిరకాల వ్యాధులకు చికిత్స
- వయసుతో సంబంధం లేదు
- ప్రముఖ హోమియో వైద్యనిపుణుడు వివేకానంద




డాక్టర్ వివేకానంద

(శ్రీకాకుళం సిటీ)

అతిప్రాచీనమైన హోమియోపతి వైద్య విధానం ద్వారా అన్ని రకాల వ్యాధులకు కచ్చితమైన, విశ్వాసంతో కూడిన చికిత్స అందించవచ్చునని ప్రముఖ హోమియో వైద్యనిపుణుడు డాక్టర్ కె.వివేకానంద తెలిపారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. హోమియోవైద్యం అత్యుత్తమైనదని... ఎంతో ప్రయోజనకరమైందని చెప్పారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు ఉండవని ఆయన స్పష్టం చేశారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక జబ్బులకు చికిత్స అందిస్తామని తెలిపారు. ప్రధానంగా ఆర్థరైటిస్, గ్యాస్ట్రైటిస్, గ్యాస్ట్రిక్ అల్సర్, సీజనరేటివ్ డిజార్డర్ (ఎముకలు, మోకాళ్ల అరుగులు), స్పాండిలైటిస్, డిస్క్ సమస్యలకు మంచి విశ్వాసంతో ఆపరేషన్ అవసరంలేని చికిత్స అందిస్తామని ఆయన చెప్పారు. ఆస్తమా, క్రానిక్‌బ్రాంకైటిస్ వంటి వాటికికూడా ఉత్తమ చికిత్స అందుతుందన్నారు. మధుమేహంతో వచ్చే దుష్పరిణామాలను, స్త్రీ ప్రసవానికి సంబంధించి పీసీవోడి సమస్యలు, క్రమపద్ధతిలేని నెలసరి సమస్యలు, హైపో, హైపర్, థైరాయిడ్, చిన్నారుల్లో వచ్చే ఎలర్జీ, దగ్గు, జలుబు వంటి సమస్యలు పునరావృతం కాకుండా నియంత్రింతవచ్చునని ఆయన తెలియజేశారు. పచ్చకామెర్లు, హెపటైటిస్, కాలేయసంబంధిత వ్యాధులకు కచ్చితమైన చికిత్స హోమియో ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ఏడాది వయసు చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రస్తుత జీవనవిధానానికి అనుగుణంగా హోమియో చికిత్స ఉందని డాక్టర్ వివేకానంద వివరించారు.





సగంలో నిలిచిపోయిన పిల్ల కాలువ పనులు

పరిహారం చెల్లింపులో జాప్యం..

పనుల్లో నిర్లక్ష్యం

● నీరందక.. ఉభాలు పడక ● అటకెక్కిన కాలువ పనులు
● ఆందోళనలో రైతులు ● ఈ ఏడాది.. ఖరీఫ్ కష్టమే

రాజాం రూరల్ : ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు.. మరోవైపు అధికారుల నిర్లక్ష్యంతో ఏటా అన్నదాతకు కష్టాలు తప్పడం లేదు. అనుకున్న సమయంలో వర్షాలు కురవక.. సకాలంలో సాగునీరు అందించక రైతులకు ఖరీఫ్ కష్టంగా మారుతోంది. సాగునీటి కాలువలను అభివృద్ధి చేసి శివారు భూములకు నీరందిస్తామని నాయకులు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగిలుతున్నాయి. ఖరీఫ్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా జిల్లాలో చాలా వరకు సాగునీటి కాలువల ప్రారంభానికి నోచుకోకపోగా, మరికొన్ని కాలువల పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం సాగునీరు అందిస్తున్న కాలువల్లో పూడికలు తీయకపోవడంతో శివారు భూములకు నీరందడం లేదు. ప్రధానంగా తోటపల్లి పిల్లకాలువ పనులు చేపట్టకపోవడంతో ఆ ప్రాంత రైతులకు సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. తోటపల్లి కుడికాలువకు సంబంధించి సుమారు 400 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. ఇందులో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల రైతులు ఉన్నారు. పరిహారం అందించడంలో జాప్యం నెలకొనడంతో కాలువ పనులు చేపట్టేందుకు రైతులు ససేమీరా ఒప్పుకోవడం లేదు. కొన్ని గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు నిధులు మంజూరయ్యాయి. ప్రభుత్వం చెల్లించే ధర మార్కెట్ రేటు కంటే తక్కువ ఉండడంతో రైతులు నిరాకరిస్తున్నారు. ఈ విషయమై కోర్టులో కేసులు నడిచాయి. కోర్టు సూచనల మేరకు పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చినా రైతులు తీసుకోకపోవడంతో కోర్టు ఖాతాల్లోనే జమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలని రైతులు పట్టుబట్టడంతో అధికారులకు ఏమి చేయాలో తెలియక చేతులెత్తేస్తున్నారు. దీంతో పిల్లకాలువల పనులు నిలిచిపోయాయి.. ఖరీఫ్‌కు సాగునీరు అందక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా రాజాం, సంతకవిటి, రేగిడి మండలాల పరిధిలోని ఈ పరిస్థితి నెలకొంది. దీని వల్ల గడిముడిదాం, బుచ్చింపేట, బూరాడ, మొగిలివలస, అంతకాపల్లి, పొనుగుటివలస, జీఎస్‌పురం, తాలాడ, తలతంపర, పనసలవలస, కొర్లవలస తదితర ప్రాంత భూములకు సాగునీరు అందే పరిస్థితి కనిపించడం లేదు. కాలువ పనులు నిలిచిపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని అధికారులు చెబుతున్నారు. కాలువల తవ్వకానికి రైతులు సహకరిస్తే తప్పా ఏమీ చేయలేమని అధికారులు అంటున్నారు.



అర్ధంతరంగా నిలిచిపోయిన కాలువ పనులు

● రైతులు సహకరిస్తేనే..



రైతులు సహకరిస్తేనే పూర్తిస్థాయిలో కాలువ పనులు చేపట్టగలం. పరిహారం విషయంలో భూములు కోల్పోయిన రైతుల నుంచి డిమాండ్ రావడంతో సకాలంలో పనులు చేపట్టలేకపోయాం. ప్రభుత్వం చెల్లిస్తున్న ధర చాలదని రైతులు నిరాకరించడంతో కోర్టు ఖాతాలోనే నిధులు మూలుగుతున్నాయి. ప్రభుత్వం, రైతులు ఏకాభిప్రాయానికి వస్తే గానీ పెండింగ్ పనులు పూర్తిచేసే పరిస్థితి కనిపించడం లేదు.

- సీహెచ్ రామచంద్రరావు, ఈఈ, తోటపల్లి, రాజాం

● వరినాట్లు వేయలేకపోయా...



తోటపల్లి పిల్లకాలువ పనులు చేపట్టకపోవడంతో సాగునీరు అందక ఉభాలు వేయలేకపోయాం. ఈఏడాది తోటపల్లి నుంచి సాగునీరు అందుతుందని ఆశగా ఎదురుచూసినప్పటికీ ఇంతవరకూ చుక్క నీరు కూడా రాలేదు. దీంతో మా గ్రామంలో రైతులు వరినాట్లు వేసేందుకు వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- లావేటి రాజగోపాలనాయుడు, రైతు, గడిముడిదాం

ఏ గిరిజన గ్రామం చూసినా.. ఏమున్నది గర్వకారణం.. ఎక్కడ చూసినా అధ్వానమైన రహదారులు.. కంపుకొడుతున్న గూడేలూ, అందని వైద్య సదుపాయాలు, కనీస సౌకర్యాలు లేని పరిస్థితి.. గిరిజనాభివృద్ధికి మూడు దశాబ్దాల కిందట ఐటీడీఏ ఏర్పాటు చేసినా, వాటి నుంచి దండిగా నిధులు విడుదల చేస్తున్నప్పటికీ ఏజెన్సీ గ్రామాల్లో అభివృద్ధి మాత్రం శూన్యం.. ఇప్పటికీ అత్యవసర సమయాల్లో డోలీలే వారికి దిక్కు... పాలకుల నిర్లక్ష్యం... అధికారుల ప్రణాళిక లోపం ఆదివాసీల పాలిట శాపంగా మారుతోంది... స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ కనీస సౌకర్యాలు లేక కొట్టుమిట్లాడుతున్నారు..

● పూర్తిస్థాయిలో రోడ్లు లేని వైనం
● కొన్ని ప్రాంతాల్లో డోలీయే దిక్కు
● ఆదివాసీలకు అందని వైద్యసేవలు
● అభివృద్ధికి నోచుకోని గిరిజన ప్రాంతాలు
● దశాబ్దాలు గడిచినా మారని తీరు

నడకయాతన



అధ్వానంగా గిరిజన గ్రామ రహదారి

రహదారి లేక పోవడంతో ఇప్పటికీ ఇలానే..

పాలకొండ టౌన్/సీతంపేట: అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం... బాధ్యతలు చేపట్టిన ప్రతి ఉన్నతస్థాయి అధికారి... గిరిజనాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారే తప్పా.. నేటికీ అవి కార్యరూపం దాల్చడం లేదు... ఇందుకు నిదర్శనమే జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ కనీస సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం.. పాలకుల చిత్తశుద్ధిలేమితో గిరిపుత్రుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అయితే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనలకు రహదారులు, తాగునీటి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సీతంపేటలో మూడు దశాబ్ధాల కిందట ఐటీడీఏను స్థాపించారు. దీని ద్వారా గిరిజనాభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నారు. అయినప్పటికీ నేటికీ జిల్లాలో 242 గిరిజన గూడెలకు రహదారి సౌకర్యాలు లేవంటే ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే ఐటీడీఏ పరిధిలో ఉన్న 125 గిరిజన గ్రామాలకు అనుసంధాన రహదారులు లేవు. కొన్ని గ్రామాలకు రహదారులున్నప్పటికీ ఆయా గ్రామాలకు అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని పరిస్థితి. గిరిజన గ్రామాలకు రహదారుల సౌకర్యాలు కల్పించేందుకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఏటా కోట్ల రూపాయల నిధులు కుమ్మరిస్తున్నారు. ఆ నిధులతో సకాలంలో రోడ్ల నిర్మాణం చేపట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. నిధులు దండిగా ఉన్నప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించలేకపోతుండడంతో గిరిపుత్రులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పండించే పంట, అటవిక ఉత్పత్తులు మైదాన ప్రాంతాలకు తీసుకొచ్చి విక్రయించేందుకు సరైన సదుపాయాలు లేవని వారు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉంటున్నాయి. దీంతో గర్భిణులు, వృద్ధులు, రోగులు ఆసుపత్రులను ఆశ్రయించాలంటే నరకం చూస్తున్నారు. కొన్ని సందర్భాల్లో గర్భిణులు మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటనలు కోకొల్లలు. దీనికి నిదర్శనమే కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ అబలాసింగి గ్రామానికి చెందిన రాధ మంగళవారం మార్గమధ్యంలోనే ఆడబిడ్డకు జన్మనించ్చింది. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు గిరిజనుల నుంచి పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

ఆదివాసీల దరిచేరని 'ఆసరా'

ఐటీడీఏ పరిధిలో అంబులెన్స్‌లు వెళ్లలేని గిరిజన గ్రామాల్లో వైద్య చికిత్సలు అందించేందుకు, సమీప ఆసుపత్రులకు రోగులను తీసుకొచ్చేందుకు ఐటీడీఏ పీవో ఆసరా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా మారుమూల గిరిజన గ్రామాల నుంచి సమీప పీహెచ్‌సీలకు రోగులను తీసుకొచ్చే వారికి ఆసరా పథకం కింద రానుపోను రూ.400లు అందిస్తున్నారు. అయితే ఈ పథకంపై పూర్తిస్థాయిలో గిరిజనులకు అవగాహన లేకపోవడంతో ఈ పథకం లక్ష్యం నీరుగారిపోతోంది.

అత్యవసర పరిస్థితుల్లో.. వైద్యం గగనమే

పాతపట్నం: మండలం సవర సిద్ధమణుగు పంచాయతీ పరిధిలో దిగువ బొన్ని, కొత్త సవరసిద్ధమణుగు, సిద్ధమణుగు కాలనీలకు రహదారి సౌకర్యాలులేక గిరిజనులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇటీవలే తీవ్ర అనారోగ్యానికి గురైన ఓగిరిజనుని డోలీలపై తీసుకు వచ్చే పరిస్థితులు ఎదురయ్యాయి. గర్భిణులు, రోగులు వైద్య సేవలు పొందాలంటే గగనమే. ఇటీవలే అర్ధరాత్రి పాముకాటుకు గురైన మహిళను ఒడిశాకు చెందిన పర్లాకిమిడి ఆసుపత్రిలో చేర్పించగా వారు నిరాకరించడంతో అప్పటికప్పుడే శ్రీకాకుళం తీసుకెళ్లాల్సి వచ్చిందని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులకు 15 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ సమస్యలే. మండలంలోని ప్రతి పంచాయితీ పరిధిలోని గ్రామాలు కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదు. దీంతో వీరికి వైద్యసేవలు గగనంగా మారిపోయింది. అధికారులు, పాలకుల పట్టించుకోకపోవడంతో అరకొర సౌకర్యాలతో బతుకుబండినా లాగాల్సిన పరిస్థితి వస్తోందని ఆదివాసీలు వాపోతున్నారు. వెనుకబడిన ప్రాంతంగా చెప్పుకొంటున్న ఒడిశా ప్రాంతంలో మాత్రం గిరిశిఖరాన సైతం బీటీ రోడ్లు దర్శనమిస్తున్నాయి.

రహదారు లేవీ..?

ఐటీడీఏ పరిధిలోని 20 సబ్‌ప్లాన్ మండలాల్లో 894 పంచాయతీలు ఉన్నాయి. సుమారు 212 గ్రామాలకు రహదారులు లేనట్టు అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతాల్లో రోడ్లు లేకపోవడంతో గిరిజనలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారుల నిర్మాణానికి ఏటా కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నారు. అధికారులు ప్రణాళికలు రూపొందించకపోవడం, ఆ పనులను క్షేత్రస్థాయిలో దృష్టిసారించకపోవడంతో ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలకు రహదారుల మోక్షం కలగడం లేదు.



డోలీ ద్వారా కొండ ఎక్కుతున్న దృశ్యం

గర్భిణులకు ఎంత కష్టమో..

మెళియాపుట్టి : మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలు పురుడు పోయాలంటే కొండలు, కోనలు దాటి రావాల్సిందే. ఐటీడీఏ నుంచి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నారు. అయినా కనీస సౌకర్యాలతో పాటు రహదారులు, తాగునీరు, వైద్య సదుపాయం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతూనే ఉన్నాయి. గత ఏడాది చందనగిరి గ్రామానికి చెందిన సవర సావిత్రికి నొప్పులు రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లందుకు డోలీ ద్వారా కొండలు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్గమధ్యంలోనే నొప్పులు ఎక్కువ కావడంతో మగ శిశువుకు జన్మనిచ్చింది. చీకట్లోనే పురుడు పోయడంతో ఆ శిశువు మృత్యువాతపడ్డాడు. ఈ ఒక్క గ్రామమే కాదు.. హడ్డివాడ, గూడ, గొట్టిపల్లి తదితర గ్రామాలకు రహదారులు లేకపోవడంతో గర్భిణులు, రోగులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఐటీడీఏ పీవో ప్రవేశపెట్టిన ఆసరా పథకం కూడా సత్ఫలితాలనివ్వడం లేదు. అనేక గిరిజన గ్రామాలకు 108 వాహనం వెళ్లలేని పరిస్థితి. ఇటీవల పెద్దకేదారిలో రూ. 20లక్షలో రోడ్డు నిర్మించారు. రోడ్డు శుభ్రంగా లేకపోవడంతో డోలీద్వారానే రోగులను తీసుకురావడం కనిపిస్తోంది.

ఐదు, ఎనిమిది తరగతులకు పబ్లిక్

● ఉత్తీర్ణత సాధిస్తేనే పైతరగతికి
● సర్కారు విద్యలో మార్పులకు శ్రీకారం

(శ్రీకాకుళం సిటీ)



ప్రభుత్వ పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థులు

ఇక నుంచి ఐదు, ఎనిమిది తరగతుల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే విద్యార్థులు పై తరగతులకు వెళ్లే అవకాశం ఉందని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ ఇటీవల అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. దీంతో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపునకు పునాదులు పడనున్నాయి. ప్రస్తుత విద్యా విధానంలో డిటెన్షన్ పద్ధతి లేకపోవడంతో ఒకట నుంచి పదో తరగతి వరకు వచ్చేస్తున్నారు. విద్యార్థులకు కనీసం భాష, పుస్తక పరిజ్ఞానం ఉండడం లేదు. దీన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలో మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే పాత విధానమైన డిటెన్షన్ పద్ధతికి శ్రీకారం చుట్టనుంది. ఈ విధానం వల్ల ఖచ్చితంగా 5,8 తరగతులు ఉత్తీర్ణత సాధించాల్సి ఉంది. అప్పుడే పై తరగతులకు వెళ్లే వెసులుబాటు కల్పిస్తారు. దీని వల్ల విద్యార్థులు కచ్చితంగా పాఠాలు నేర్చుకునే అవకాశం ఉండడంతో పాటు ఉపాధ్యాయులు బోధనారీతిలో మెలకువలు పాటించాల్సిన అవసరం ఏర్పడుతుంది.

●విద్యాహక్కు చట్టంలో మార్పులకు చర్యలు....

విద్యాహక్కు చట్టం ప్రకారం ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకూ విద్యార్థుల వయస్సు, హాజరు బట్టి పై తరగతులకు పంపిస్తున్నారు. ప్రస్తుతం 5,8 తరగతులకు డిటెన్షన్ విధానం తీసుకొచ్చేందుకు విద్యాహక్కు చట్టంలో మార్పులు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దీంతో చదువు, బోధనలో నాణ్యత పెరుగుతుందన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం.

● జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 2259, ప్రాథమికోన్నత పాఠశాలలు 564, ఉన్నతపాఠ శాలలు 379 ఉన్నాయి. వీటిలో 2.35లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అలాగే 600 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో కూడా మరో రెండు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 5,8 తరగతుల్లో పబ్లిక్ పరీక్షలు పెట్టి పై తరగతులకు పంపించాలని కేంద్రం భావిస్తోంది.

● మంచి విధానం....

ఈ విధానంతో విద్యలో నాణ్యత పెరిగేందుకు అవకాశముంది. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలపై అవగాహన పెరుగుతుంది. అలాగే విద్యార్థులపై ఒత్తిడి పెరగనుంది. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుని 5,8 తరగతుల్లో పరీక్షలు నిర్వహిస్తే మంచిది. చదవడం, రాయడం ప్రతి విద్యార్థికి రావాలి.

- సన్నశెట్టి రాజశేఖర్, ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు

కదలని... గ్యాంగ్‌సా గ్రానైట్

● క్వారీల్లో పేరుకుపోతున్న ఓవర్‌సైజ్ బ్లాకులు ● ట్రాన్స్‌పోర్ట్ నిబంధనలే కారణం
● తలలు పట్టుకుంటున్న గ్రానైట్ యాజమాన్యాలు ● బ్లాకుల రవాణాలో కనీస చర్యలు శూన్యం
● చోద్యం చూస్తున్న అధికారులు



ఓ గ్రానైట్ క్వారీలో విదేశీ బయ్యరు మార్క్ చేసినా కదలని గ్యాంగ్‌సా గ్రానైట్ బ్లాకు

టెక్కలి : గ్రానైట్ క్వారీ యాజమాన్యాలు మరింత గడ్డు పరిస్థితిని చవిచూస్తున్నాయి. నిన్న, మొన్నటి వరకు సీనరేజ్ చార్జీలు, ఇటీవల జీఎస్టీ ప్రభావం, తాజాగా ఓవర్‌లోడ్లపై ఆంక్షలు గ్రానైట్ యాజమాన్యాలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. గ్రానైట్ క్వారీల్లో మూడు నెలలుగా గ్యాంగ్‌సా గ్రానైట్ బ్లాకులు ఎగుమతులు లేక కుప్పలు, తెప్పలుగా పడివున్నాయి. 12 క్యూబిక్ మీటర్ల గ్యాంగ్‌సా బ్లాకు సుమారు 42 టన్నుల వరకు బరువు వస్తుంది. ట్రాన్స్‌పోర్టు నిబంధనల వల్ల 30టన్నులు దాటిన బ్లాకులను తరలిస్తే వాహనాలు సీజ్ చేయడం, డ్రైవర్ లైసెన్స్‌లను తనిఖీ అధికారులు రద్దు చేస్తుండడంతో ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు ముందుకు రావడం లేదు. నీలిరంగు గ్రానైట్‌కు ప్రపంచంలో ఉన్న డిమాండ్ ఇంత అంతా కాదు. ఇటలీ, జపాన్, పోలాండ్, తైవాన్, జర్మనీ వంటి దేశాలకు గ్యాంగ్‌సా గ్రానైట్ బ్లాకులు ఎగుమతి చేసేందుకు విశాఖ, గంగవరం, కాకినాడ పోర్టులకు, అలాగే కర్ణాటక, తమిళనాడు ఫ్యాక్టరీల్లో కటింగ్ కోసం ఎక్కువగా తరలిస్తుంటారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో చిత్తూరులో జరిగిన ఓ రోడ్డు ప్రమాద సంఘటనతో ఓవర్‌లోడ్లను నిలిపివేశారు. దీంతో క్వారీ, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు తలలు పట్టుకుంటున్నాయి. నీలిరంగు గ్రానైట్ క్వారీలకు విదేశీ, స్థానిక బయ్యర్లు మార్కింగ్ చేస్తున్నప్పటికీ ఓవర్‌లోడ్ ఆంక్షలు మూలంగా బ్లాకులు కదలకపోవడంతో ఒక్కో క్వారీ లక్షల్లో నష్టపోతోంది.

గ్యాంగ్‌సా బ్లాకులే.. ఎందుకంటే?

గ్యాంగ్‌సా గ్రానైట్ బ్లాకులు తక్కువ ఖర్చుతో తయారవుతాయి.. అదే కట్టర్‌సైజ్ బ్లాకులకైతే ఎక్కువ ఖర్చుతో పాటు శ్రమ అధికంగా ఉంటుంది. అందువల్ల వివిధ గ్రానైట్ కంపెనీలు గ్యాంగ్‌సా బ్లాకులకే ప్రాధాన్యత ఎక్కువ ఇస్తారు. ఒక్కో గ్యాంగ్‌సా బ్లాకుకు రూ. 36వేల నుంచి రూ. 38వేల వరకు ధర పలుకుతుంది. ప్రస్తుతం ఈ బ్లాకుల రవాణా రాష్ట్రంలో నిలిచిపోవడంతో బయ్యర్లు వేరే రాష్ట్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో నీలిరంగు గ్రానైట్ క్వారీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది.

నిబంధనలకు తిలోదకాలు..

గ్రానైట్ బ్లాకుల రవాణాలో ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా గ్రానైట్ ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు తరలించడం పరిపాటిగా మారింది. బ్లాకు జారితే భారీ ప్రమాదమే పొంచి ఉన్నప్పటికీ కనీస జాగ్రత్తలు యాజమాన్యాలు తీసుకోవడం లేదు. జాతీయ, రాష్ట్ర రహదారులపై నిబంధనలకు తిలోదకాలిస్తూ తరుచూ గ్రానైట్ బ్లాకులను తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకొనే దాఖలాలు కనిపించడం లేదు. గ్రానైట్ బ్లాకులను ఎక్కువగా 12, 14, 18, 22 టైర్ల వాహనాలను వినియోగిస్తుంటారు. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, సేలాం, కోయంబత్తూర్, అరూరు, ఒంగోలు.. తదితర ప్రాంతాలకు ఇక్కడ నుంచి నీలిరంగు గ్యాంగ్‌సైజ్ గ్రానైట్ బ్లాకులు రవాణా చేస్తుంటారు. వాస్తవానికి గ్రానైట్ బ్లాకులు తరలించేటప్పుడు మట్టి ఎగరకుండా తార్ఫన్ కప్పడం, బ్లాకు జరగకుండా గొలుసుతో కట్టడం వంటి సురక్షిత చర్యలు ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలు చేపట్టాల్సి ఉంది. కానీ ఆ పరిస్థితి మచ్చుకైనా ఇక్కడ కనిపించడం లేదు. వాహనాలు ఢీకొన్నా, వాహనం ఒరిగినప్పుడు బ్లాకు జారిపడినా భారీ ప్రమాదాలు చోటుచేసుకొనే పరిస్థితులు ఉన్నాయి. అయితే మొక్కుబడిగా బ్లాకులు కింద రాళ్లు, ప్యాకింగ్‌లతో సరిపెట్టి రవాణా చేసేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రానైట్ బ్లాకులు తరలించేటప్పుడు ఆ యాజమాన్యాలు రక్షణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో టెక్కలి, శ్రీకాకుళం, సారవకోట, పాతపట్నం, మెళియాపుట్టి, పాలకొండ, భామిని, బత్తిలి, పలాస వంటి ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీలు ఎక్కువగా ఉన్నాయి. ఈ క్వారీలపై పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆధారపడి వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. అయితే రాష్ట్రంలో గ్యాంగ్‌సా బ్లాకుల ఎగుమతి నిలిచిపోవడంతో క్వారీ యజమాన్యాల్లో ఆందోళన మొదలైంది. ఫలితంగా దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది కుటుంబాలకు ఉపాధి కరువయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.



రక్షణ చర్యలు తీసుకోకుండా గ్రానైట్ బ్లాక్‌ను రవాణా చేస్తున్న దృశ్యం

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. The second life insurer in India to go public soonis?
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

		7) a	12) a	17) c	22) a
		8) a	13) c	18) a	23) a
1) e	4) c	9) e	14) b	19) b	24) d
2) b	5) d	10) a	15) d	20) c	25) a
3) b	6) e	11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 20
కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు
విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2
వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు
అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027
వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్


ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030
వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది
రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005
వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్డన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టోగ్రఫి
సి) అల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యుయెల్ కాంట్
సి) చాంబర్లిన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యుయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లిన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) ఆండ్రోమెడా డి) బెటిల్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) ఆస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్ఆర్ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur- 613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

రాష్ట్రస్థాయి పోటీలకు బిర్లంగి విద్యార్థి

బిర్లంగి(ఇచ్ఛాపురం రూరల్): బిర్లంగి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శంకర్ అండర్-16విభాగంలో రాష్ట్రస్థాయి 100 మీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడు. హెచ్‌ఎం వాసంతి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు శంకర్‌ను అభినందించారు. మరిన్న విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



శంకర్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పింఛన్ల పంపిణీ వేగవంతం

కవిటి: పింఛన్ల పంపిణీ వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈవోపీఆర్‌డీ సుదర్శనరావు తెలిపారు. దీనిపై గురువారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ట్యాబ్‌ల్లో కొత్తగా ఏబీడీజీ-4.1 వెర్సన్‌ను నిక్షిప్తం చేసినట్టు ఆయన చెప్పారు. తద్వారా పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం ఉండదన్నారు. కార్యదర్శులు ఈ కొత్త వెర్సన్ డౌన్ లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంసీవో పి.జయరాం, తదితరులు పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కోవడంపై యువతకు శిక్షణ

డొంకూరు(ఇచ్ఛాపురం రూరల్): ప్రకృతి విపత్తులను ఎలా ఎదుర్కోవాలో తుఫాన్, విపత్తుల బృందం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డొంకూరులో 50 మంది యువతి, యువకులకు గురువారం శిక్షణ ఇచ్చారు. రాబోయే రెండు నెలల్లో అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు ఏర్పడే అవకాశం ఉందని, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలి.. ప్రథమ చికిత్స ఎలా చేయాలి..వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో విపత్తుల నివారణ సోషల్ మోబలైజర్ మల్లేశ్వరరావు, సీఎఫ్ హేమలత, వరలక్ష్మి, సర్పంచ్ బి.కామాక్షి పాల్గొన్నారు.

కాలిన గాయాలతో వృద్ధురాలి మృతి

ఇచ్ఛాపురం: తేలుకుంచి గ్రామానికి చెందిన పిన్నింటి దమయంతి (80) గురువారం సాయంత్రం తన ఇంట్లో నిద్రిస్తుండగా కిటికీపై ఉన్న దీపం బుడ్డీ ఆమెపై పడింది. దీంతో మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. రూరల్ ఎస్సై చిన్నమనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులను నియమించండి

ఇచ్ఛాపురం రూరల్ : అయ్యవారిపేట ప్రాథమిక పాఠశాలలో 53 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరందరికీ ఒకే ఉపాధ్యాయుడు ఉండడంతో బోధన కష్టంగా మారిందని, తక్షణమే మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు గురువారం ఎంఈవో కె.అప్పారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పి.గురునాథ్, పి.గురుమూర్తి, పి.లోహిదాసు, రుషి, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

బెల్లుపడ కాలనీలో ఉట్టి సంబరం

ఇచ్ఛాపురం : పట్టణంలోని బెల్లుపడ కాలనీలో కాకతీయ యాదవ సంఘ ఆధ్యర్యంలో గురువారం ఉట్టి సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణుడికి పూజలు చేశారు. కృష్ణాష్టమి తరువాత ఐదో రోజున ఈ ఉట్టి సంబరం జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. అలాగే, దాసన్నపేట, డబ్బూరి, గిలాయి, గొల్ల, షరాబు, కాళ్ల వారి వీధులతో పాటు వీకేపేటలో యాదవ కులస్థులు ఏర్పాటు చేసిన ఉట్టిలను యువకులు, మహిళలు పోటీపడి కొట్టారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు జన్నెల శ్రీనువాస యాదవ్, జి.తిరుమల యాదవ్, కాళ్ల ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎస్ కోఆర్డినేటర్‌కు సన్మానం



ఇచ్ఛాపురం : మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న రవికుమార్‌రెడ్డిని ఎంఈవో కె.అప్పారావు గురువారం సన్మానించారు. జిల్లా ఉత్తమ ఎంఐఎస్‌గా రవికుమార్‌రెడ్డి ఎంపికవడంతో ఆయన్ను సత్కరించినట్టు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేసు, సత్యమయ్య, జోగారావు, ఉమాశంకర్, ఉప్పాడ కామేష్, సిబ్బంది సీఆర్‌పీలు, ఐఈఆర్‌టీ పాల్గొన్నారు.

అరకభద్రలో రెవెన్యూ సదస్సు

ఇచ్ఛాపురం: మండలంలోని అరకభద్రలో తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో గురువారం రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి భూ సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని, వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎటువంటి ఖర్చు లేకుండా అడంగళ్, 1బీ, పాస్ పుస్తకాల్లో తప్పులు సరిచేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణప్రసాద్‌రౌలో, సర్వేయర్ తవిటినాయుడు, ఎండోమెంట్ ఈవో మాధవరావు, హార్టికల్చర్ ఈవో హరికృష్ణ, వీఆర్‌వో వసంతరావు, సర్పంచ్ ప్రతినిధి నీలాద్రి పాల్గొన్నారు.

ఘనంగా సింహ సంక్రమాణ పూజలు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం వాసుల ఇలవేల్పు సేచ్ఛావతి ఆలయంలో గురువారం సింహ సంక్రమాణం పూజలు ఘనంగా నిర్వహించారు. వేకువజామున అమ్మవారికి సింధూర మర్దన, అభిషేకాలు, కుంకుమ పూజలు జరిపించారు. మధ్యాహ్నం హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు.



ప్రత్యేక అలంకరణలో స్వేచ్ఛావతి, మర్లపోలమ్మ

షిర్డీసాయిబాబాకు పూజలు...

పురుషోత్తపురం పుష్పగిరి కొండపై ఉన్న షిర్డీసాయి బాబాకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేకాలు చేశారు. బాబాకు పట్టు వస్త్రాలతో అలంకరించారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ట

డి.గొనపపుట్టుగ(కవిటి రూరల్):డి.గొనపుట్టుగలో హనుమాన్ విగ్రహాన్ని గురువారం ప్రతిష్టించారు. పురోహితులు ప్రపుళ్ల చంద్రపాడి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష తులసీదళాలతో అర్చనలు, సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. ఎంపీపీ కిరణ్‌కుమారి, జడ్పీటీసీ సభ్యుడు రమేష్, మాజీ ఎంపీపీ బెందాళం ప్రకాష్, వైసీపీ నేత రామారావులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కవిటి : జగతి మర్లపోలమ్మ, కవిటి చింతామణి ఆలయాల్లో గురువారం సింహసంక్రమాణ పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



డి.గొనపుట్టుగలో ఆంజనేయుడ్ని దర్శించుకుంటున్న భక్తులు, పురుషోత్తపురంలో బాబాకు పూజలు

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చండి

● రాష్ట్ర ఓబీసీ జేఏసీ

చైర్మన్ ఉమామహేశ్వరావు

ఇచ్ఛాపురం:శిష్టకరణాలను ఓబీసీలో చేర్చే వరకూ పోరాటం చేస్తామని రాష్ట్ర ఓబీసీ జేఏసీ చైర్మన్ ఉమామహేశ్వరావు తెలిపారు. గురువారం ఇచ్ఛాపురం ఎన్‌జీవో కార్యాలయంలో సంఘ నాయకుడు నందిగాం కోటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమామహేశ్వరావు ఓబీసీలో చేర్పించేందుకు రెండేళ్లగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు సహకారంతో ప్రధాన మంత్రి, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్, మంత్రి అశోక్ కలిసినట్లు చెప్పారు. జిల్లా శిష్టకరణాల సంఘ ఉపాధ్యక్షుడు డి.భవానిశంకర్ మాట్లాడుతూ 1970 తర్వాత అనంతరామ కమిషన్ నివేదిక ఆదారంగా బీసీ జాబితా నుంచి తొలగించిన తర్వాత శిష్ట కరణాల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ శిష్టకరణ సంఘ ప్రతినిధులు ఎన్.కోటి, ప్రకాష్‌రావు పట్నాయక్, కె.శ్రీను, ఎస్.శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వరావు

తెగుళ్లపై అప్రమత్తం

ఇస్కలపాలెం (సోంపేట) : వరి పంటకు ఆశించే ఆకుముడత పురుగు, తాటాకు తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ ఏడీఈ టి.వెంకటేష్ తెలిపారు. గురువారం ఇస్కలపాలెం, రుషికుద్ద గ్రామాల్లోని వరి పొలాలను ఆయన పరిశీలించారు. వరికి తెగుళ్ల సోకినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, ఆకుముడత, తాటాకు తెగుళ్ల నివారణకు లీటర్ నీటిలో క్లోరిఫైరిఫాస్ 2.5మిల్లీ లీటర్లు కలిపి ఎకరానికి 200 లీటర్ల ద్రావణం పిచికారి చేయాలని సూచించారు. యూరియా, భాష్వరం, పొటాష్ ఎరువులు వాడాలన్నారు. వీటిని సరైన సమయంలో సరైన మోతాదులో వినియోగిస్తే దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఆయనతో ఎంపీఈవో సీహెచ్ సాయికుమార్, రైతులు బైపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



ఇస్కలపాలెంలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఈ

కవిటి రూరల్ : వరి పైరుకు సోకే తాటాకు తెగులుపై రైతులు జాగ్రత్తగా ఉండాలని ఏవో నరసింహామూర్తి సూచించారు. గురువారం బెజ్జిపుట్టుగ, బొరివంకలో పంటపొలాలను ఆయన పరిశీలించారు. సేంద్రియ ఎరువులను వినియోగించాలని తెలిపారు.



బెజ్జిపుట్టుగలో తాటాకు తెగులు సోకిన వరిపైరు

రేపు విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం:పట్టణ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ 11కెవీ ఫీడర్‌ను బాగు చేయాల్సి ఉండడంతో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రవిశంకర్ తెలిపారు. హాస్పిటల్‌రోడ్డు, బస్టాండ్, కార్జీ వీధి, గోర్జివీధి, మెయిన్‌రోడ్, బంగ్లారోడ్డు, పకీర్‌పేట,వీకేపేట, రత్తకన్న పంజావీధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు కరెంట్ ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.

పాఠశాలలో స్వచ్ఛభారత్

కవిటి : కవిటి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను విద్యార్థులు తొలగించారు. చెత్తను ఏరి నిప్పుపెట్టారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణను కూడా బాగు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎన్.బెనర్జీ, ఉపాధ్యాయులు ఎ.హిమకుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బోధన సక్రమంగా ఉండాలి

ఇచ్ఛాపురం రూరల్ : తిప్పనపుట్టుగ పాఠశాలను ఎంఈవో కె.అప్పారావు గురువారం తనిఖీ చేశారు. రికార్డులు, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. బోధన సక్రమంగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్ద దాలయ్య, సీఆర్‌సీ కె.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్య సమాచారం

● కంచిలి మండలం మఠంసరియాపల్లి పీహెచ్‌సీ పరిధిలోని భైరిపురం, పోలేరు, బెల్లుపడ గ్రామాల్లో శుక్రవారం చందన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి మందులు అందజేస్తామని, ఈసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 18 న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 19న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 20న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి మండలంలోని రాజపురం, వింజగిరి, బైరిపురం, చండిపుట్టుగ, శిలగాం, కాజూరు, కరాపాడు, హైవేలో శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట

శ్రీనివాస.. లై

శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం

పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి

శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి

మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి

అశోక్..... లై

బూర్జపాడులో వనం-మనం

బూర్జపాడు(ఇచ్ఛాపురంరూరల్): బూర్జపాడు గ్రామంలో గురువారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు.ఎంపీటీసీ సభ్యురాలు దున్న కాంతమ్మ ఆధ్వర్యంలో రోడ్డుకిరువైపులా 400 మొక్కలు నాటారు. సంరక్షణ బాధ్యత యర్ర ఊర్వశికి అప్పగించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి దున్న లోకనాథం, ఉపాసర్పంచ్ ఈ.బాలరాజ్, కె.యశోద, కె.ఢిల్లీరావు కె.ఉమాశంకర్ పాల్గొన్నారు.



చిత్తడిగా బ్రాహ్మణకోర్లాం రోడ్డు

● వర్షానికి బురదమయంగా మారిన వైనం ● ఏళ్లుగా మట్టి రోడ్డే గతి ● రెండు గ్రామాల ప్రజల అవస్థలు





బ్రాహ్మణకోర్లాంకు చేరాలంటే ఈ రోడ్డే దిక్కు, నూకలూరు వద్ద చిత్తడిగా మారిన రహదారి

కొర్లాం (సోంపేట) : కొర్లాం పంచాయతీ బ్రాహ్మణకొర్లాం, నూకలూరు రహదారి చిత్తడిగా మారింది. కనీసం అడుగు వేసేందుకు కూడా అవకాశం లేకుండా బురదతో నిండిపోయింది. చిన్నపాటి వర్షానికే ఈ రోడ్డు అధ్వానంగా మారుతుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొర్లాం నుంచి బ్రాహ్మణకొర్లాం, నూకలూరు గ్రామాలకు గతంలో మట్టి రోడ్డు నిర్మించారు. కొన్నేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ రహదారి పూర్తిగా పాడైపోయింది. గోతులతో నిండిపోవడంతో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గతేడాది ఆగస్టులో ఈ రహదారి నిర్మాణానికి రూ.22లక్షలు మంజూరయ్యాయి. అప్పుడు వర్షాకాలం కావడంతో పనులు జరగలేదు. వర్షాలు తగ్గాక ప్రారంభిస్తామన్న సమయంలో పెద్దనోట్లు రద్దుకావడంతో పనులు సాగలేదు. ఈ ఏడాది జనవరిలో ఎన్‌ఆర్‌జీఎస్ ద్వారా నిధులు విడుదల చేసేందుకు అప్పటి కలెక్టర్ లక్ష్మీనృసింహం హామీ ఇచ్చారు. తదనంతర ఆయన బదిలీపై వెళ్లడంతో రోడ్డుపనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారయ్యాయి. దీంతో వర్షాకాలంలో రోడ్డు వెంబడి గోతులు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైరెండు గ్రామాలతోపాటు కొర్లాంకు సంబంధించిన పంటపొలాలకు వెళ్లేందుకు కూడా ఈ రోడ్డే ఆధారం. ఇప్పటికైనా రహదారి పనులు చేపట్టాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.

పంచాయతీ నిధులు కేటాయించాం..



బ్రాహ్మణకొర్లాం రహదారి పూర్తిగా పాడైంది. పంచాయితీ నిధులు కేటాయించి బాగు చేసిన ప్పటికీ ఇంకా గోతులు ఉన్నాయి. వర్షాకాలంలో పెద్దవిగా మారడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రూర్బన్ పథకంలో బీటీ రహదారి వేసేందుకు అధికారులకు నివేదికలు అందించాం.

-పీవీ రమణ,
ఎంపీటీసీ సభ్యుడు, కొర్లాం.

రూర్బన్‌లో పనులు చేపడతాం

సోంపేటను రూర్బన్ పథకంలో చేర్చిన తరువాత గ్రామీణ రహదారులు బీటీ రహదారులుగా మార్చేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే బ్రాహ్మణకొర్లాం, నూకలూరు రోడ్డును బీటీ రహదారిగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులుప్రారంభిస్తాం.

సీహెచ్ సూర్యారావు, మండల ఇంజినీర్



ఇలా ఉంటే నడిచేదెలా

రోడ్డు బాగు చేయాలి



మా గ్రామం నుంచి కొర్లాం వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా పాడయ్యింది. రహదారంతా బురదతో నిండిపోవడంతో పాటు ఎక్కడిపడితే అక్కడే గోతులు దర్శనమిస్తోన్నాయి. వర్షాకాలంలో నడవలేకపోతున్నాం. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలి.

-బంగారు పాపయ్య, బ్రాహ్మణకొర్లాం,



రైతుల సమస్యలు వింటున్న రెవెన్యూసిబ్బంది

భూ సమస్యలు పరిష్కరించుకోండి

బారువ (సోంపేట): రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. బారువ, బారువపేటలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వివిధ సమస్యలపై రైతుల నుంచి 65 దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో 42 సమస్యలు పరిష్కరించారు. ఈ సదస్సులో సర్వేయర్ మల్లిఖార్జున పాణిగ్రాహి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



భూమి పూజ చేస్తున్న సర్పంచ్

కంచిలి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి పీఏసీఎస్ కార్యాలయం మీదుగా పోలీస్‌స్టేషన్ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డుకు సర్పంచ్ తిలోత్తమనాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు సరైన రహదారి లేకపోవడాన్ని ఎమ్మెల్యే అశోక్ గుర్తించి నిధులు మంజూరు చేశారని ఆమె తెలిపారు. రూ.10 లక్షల పంచాయతీ నిధులతో ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంగారు కురయ్య, కార్యదర్శి పి.వెంకయ్య పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు తాగునీటి సౌకర్యం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీకన్యదళాయి

బల్లిపుట్టుగ (కవిటి రూరల్): పంచాయతీలోని అన్ని గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని సర్పంచ్ శ్రీకన్యదళాయి తెలిపారు. పెద్దబల్లిపుట్టుగకాలనీలో బోరు పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.30లక్షలతో బోరు, ట్యాంకు నిర్మాణం చేపట్టనున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో రజనీకుమార్‌దళాయి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలకు శుద్ధిజలం

పాలవలస (సోంపేట) : పాలవలస ప్రాథమిక పాఠశాలకు ఎంపీటీసీ సభ్యురాలు చెల్లూరు జానకమ్మ శుద్ధిజలాన్ని అందజేశారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులు తాగునీటికి ఇబ్బంది పడుతుండడాన్ని ఆమె గమనించి అప్పటికప్పుడే శుద్ధిజలాన్ని అందజేశారు. ప్రతిరోజూ విద్యార్థులకు శుద్ధిజలం అందజేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల హెచ్‌ఎం టి.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సీపీఎస్ రద్దయ్యే వరకూ పోరాటం

కంచిలి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దయ్యే వరకూ సీపీఎస్‌ఈఏ ఉద్యోగుల సంఘం పోరాటం చేయాలని వైసీపీ నేత ఇప్పిలి కృష్ణారావు పిలుపునిచ్చారు. గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబరు ఒకటో తేదీన విజయవాడలో నిర్వహించే మిలియన్‌మార్చ్‌కు వైపీపీ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరాంప్రసాద్, ఉపాధ్యాయ ప్రతినిధులు రవి, తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను నియమించండి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని.. వెంటనే వైద్యులను నియమించాలని ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికమిటీ చైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి కలెక్టర్ ధనుంజయరెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రిలో పని చేస్తున్న ఇద్దరి వైద్యుల్లో డాక్టర్ ప్రధాన్‌కు బదిలీ అయిందన్నారు. దీంతో డాక్టర్ పి.శ్రీనివాసరావుకు ఓపీ చూడడం కష్టంగా మారిందన్నారు. రోజుకి 350 వరకు ఓపీ జరుగుతున్నా ఇక్కడి సిబ్బంది కొరత ఉందన్నారు. బారువాలో 100 వరకు కూడా ఓపీ లేకుండానే సిబ్బంది ఎక్కువగా ఉన్నారు. ఇప్పటికైనా స్పందించి వైద్యులను నియమించాలని జగన్నాథరెడ్డి కోరారు. త్వరలో సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్

నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఇచ్ఛాపురం : మున్సిపాల్టీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు కమిషనర్ పూడి రవిబాబు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువపత్రాలతో పాటు ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లు, విద్యార్హత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

(మొదటి పేజీ తరువాయి)

సం'క్షోభ' హాస్టళ్లు..!

సారవకోట సమీకృత వసతిగృహంలో దాడులు చేసినప్పుడు కూడా ఇదే తరహాలో బోగస్ హాజరు బయటపడింది.పేద విద్యార్థుల సంక్షేమానికి ఉద్దేశించిన వసతిగృహాల్లో అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే నిధులతో పేద పిల్లలకు మంచి రుచికరమైన భోజనంతో కడుపు నింపాల్సిన సంక్షేమాధికారులు కొందరు జేబులు నింపుకుంటున్నారు. పేదరికంతో సతమతమయ్యే అనేక కుటుంబాలు సైతం సంక్షేమ వసతిగృహాల్లోని దారుణ పరిస్థితులు తెలుసుకుని కనీసం ఒక్క పూటయినా తమ బిడ్డలకు ఇంట్లోనే కడుపు నిండా భోజనం పెట్టుకుంటామని తమ వెంట తీసుకుపోతున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని వసతిగృహాల్లో 21 వేల 314 మంది చదువుకుంటున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మాత్రం అంతమంది ఉండడం లేదు. సగానికి సగం బోగస్ హాజరుతో బురిడీకొట్టిస్తున్న పరిస్థితులు తనిఖీల్లో వెలుగు చూసి నివ్వెరపరుస్తున్నాయి.

● అక్రమాల విలువ రూ.కోట్లలోనే....

ఇలా బోగస్ హాజరు మాటున ఏటా కోట్లాది రూపాయలు బొక్కేస్తున్నారు. 7 నుంచి 10 తరగతులు చదివే పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు రూ.850, ఏడులోపు చదివే పిల్లలకు ఒక్కొక్కరికీ రూ.750 వంతున ప్రతి నెలా మెస్ చార్జీలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ చార్జీలతో పాటు పప్పులు, కూరగాయలు, నూనె వంటివి కొనుగోలు చేస్తారు. బియ్యాన్ని ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. ప్రభుత్వం చెల్లించే మెనూతో పిల్లలకు మంచి రుచికరమైన , పోషకాలతో కూడిన ఆహారం పెట్టొచ్చని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ మెస్ నిర్వాహకుడు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పాడు. తన వద్ద విద్యార్థులకు వసతి చూపించి మూడు పూటలా ఆహారం పెట్టేందుకు నెలకు ఒక్కో విద్యార్థి వద్ద రూ.2 వేల నుంచి రూ.2,500 వసూలు చేస్తున్నట్టు వివరించాడు. ప్రైవేట్ మెస్‌లో భోజనంలో సాంబారు, రసం, పెరుగుతో పాటు మూడు రకాల కూరలు, నిత్యం ఏదో ఒక స్వీటు ఇస్తారు. మినరల్ వాటర్ సౌకర్యం కూడా ఉంటుంది. ఇంత తక్కువకే వారు అన్ని రకాల వంటలతో విద్యార్థులను బాగా ఆకట్టుకుంటున్నారు. ప్రభుత్వ వసతిగృహాల్లో ఇంత మెనూ నెలకు ఒక రోజు కూడా ఉండదు. నిత్యం పప్పు, సాంబారుతోనే సరిపుచ్చుతారు. ప్రభుత్వం ఉచిత వసతి, బియ్యం కూడా ఇస్తుంది. కాబట్టి సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు రూ.850తో మంచి రుచికరమైన భోజనం పెట్టవచ్చని ప్రైవేట్ మెస్ నిర్వాహకులు చెబుతున్నారు.

● లోపాల మయం....

బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల నిర్వహణ తీరును 'ఆంధ్రజ్యోతి' ఆరా తీసినప్పుడు మరికొన్ని లోపాలు, అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. అనేక వసతిగృహాల్లో కుళ్లిన, ముదిరిన కూరగాయలు వండిపెడుతున్నారు. చాలా చోట్ల సంక్షేమాధికారి ఎవరో, వంట మనిషి, పనిమనిషి సైతం తెలియకుండా ఉన్నారని ఏసీబీ పరిశీలనలో వెల్లడైంది. ముఖ్యంగా స్నానాల గదులు, మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఒక్క మెస్ చార్జీలే కాదు పిల్లలకు కాస్మొటిక్స్ చార్జీలు, హెయిర్ కటింగ్ చార్జీలు వస్తాయి. వాటితో సంక్షేమాధికారులే జేబులు నింపుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా చూపి తక్కువ వంటలు చేసి రెండు చేతులా అక్రమార్జనకు పాల్పడుతున్నారు.

లెక్కల్లో తేడా..

మాత్రమే ఉన్నారు. వాచ్‌మెన్ డి. వెంకటరావు విధుల్లో ఉండగా... గతంలో అవుట్ సోర్సింగ్ సిబ్బందిగా పనిచేసి ఉద్వాసనకు గురైన సీతారాం, ఈశ్వరరావులు అన్నీతామై వ్యవహరిస్తుండడాన్ని అధికారులు గుర్తించారు. వీరిద్దరినీ ఇక్కడ నియమించి... వార్డెన్ విధులు నిర్వహిస్తున్నట్టు తేటతెల్లమైంది. హాస్టల్ సమీపంలో నివాసం ఉంటున్న సీతారాం ఇంటిపక్కనే ఉన్న బాబూరావు అనే వ్యక్తి ఇంటిలో 250 కిలోల బియ్యాన్ని అధికారులు గుర్తించి ఏఎస్‌డబ్ల్యూవోకు అప్పగించారు.

● ఉన్నతాధికారులకు నివేదిక

వసతి గృహంలో రెగ్యులర్ ఉద్యోగులుగా వార్డెన్, ఇద్దరు కుక్‌లు, కమాటి, వాచ్‌మేన్ విధులు నిర్వర్తిస్తున్నారు. బినామీ వ్యక్తుల చేతుల్లో విద్యార్థుల భవిష్యత్ పెట్టారని ఏసీబీ డీఎస్పీ కరణం రాజేంద్ర తెలిపారు. మరుగుదొడ్లు, స్నానాల గదుల నిర్వహణ బాగాలేదని..మెనూ పాటించడం లేదని తెలిపారు. బయోమెట్రిక్ పని చేయకపోవడాన్ని గుర్తించినట్టు చెప్పారు. దీనిపై కలెక్టర్‌తో పాటు ఏసీబీ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు డీఎస్పీ చెప్పారు. బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లోకి తరలిస్తున్నారని...గ్యాస్ సిలిండర్ల వాడకంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఫిర్యాదులు వచ్చినట్టు ఏఎస్‌డబ్ల్యూవో ప్రేమభూషణ్ తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

ఇదో రకం దారుణం

దక్కని పరిస్థితి. దీనికితోడు జీఎస్టీ భారం పడుతుండడంతో రుణాల వల్ల ఫలితం లేకపోతోందని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. రాయితీ దక్కిందన్న ఆనందం కంటే.... పన్నుల రూపంలో రుణం మొత్తం కరుగుతుండడంతో వారిలో ఆవేదన నెలకొంది. జీఎస్టీ పేద, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని ఆశించినప్పటికీ నిరుద్యోగ యువతకు మాత్రం నిరాశనే మిగిల్చుతోంది. ఆర్థికంగా చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాయితీ రుణాలు అందించి చిరువ్యాపారాలు పెట్టుకునేందుకు అవకాశం కల్పించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు తదితర కార్పొరేషన్ల ద్వారా పెద్దఎత్తున రాయితీ రుణాలు అందించి ప్రోత్సహిస్తోంది. ఇప్పటివరకూ కొంతమంది వీటిని సద్వినియోగం చేసుకున్నా...కొత్తగా జీఎస్టీ భారం పడుతుండడంతో ఆశించిన ప్రయోజనం దక్కడం లేదన్న అసంతృప్తి వారిలో నెలకొంది.

● భరించలేని పన్నుపోటు

సాధారణంగా నిరుద్యోగ యువత రుణాలు పొంది చిరు వ్యాపారాలనే చేస్తుంటారు. జిరాక్స్, ఇంటర్నెట్, షామియానా, పాన్‌షాపు వంటి వాటితో పాటు ఎక్కువ మంది ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్దిరోజులుగా వివిధ కార్పొరేషన్ల రుణ దరఖాస్తులు పరిశీలిస్తే ఇదే తేటతెల్లమవుతోంది. గతంలో ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే గరిష్ఠంగా 14.5 శాతం పన్ను విధించేవారు. కానీ జీఎస్టీ వచ్చిన తరువాత వస్తువులను బట్టి 3 నుంచి 5, 12,18 శాతం పన్ను విధిస్తున్నారు. కొన్ని వస్తువులపై ఏకంగా 28 శాతం పన్నుభారం పడుతోంది. రాయితీ రుణాలకు బ్యాంకు విల్లింగ్ తప్పనిసరి.రుణ విలువను బట్టి ప్రభుత్వం 50 శాతం రాయితీ లబ్ధిదారుని ఖాతాలో జమచేయగా... దానికి 10 శాతం లబ్ధిదారుడి వాటా కింద చెల్లించాలి. మిగిలిన 40 శాతం బ్యాంక్ వడ్డీ రుణం కింద అందిస్తోంది. లబ్ధిదారుడు తాను పెట్టిన వ్యాపారానికి సంబంధించి అందించే రుణానికి వస్తువుల ధరకు సంబంధించి కొటేషన్ అందించాలి. నిరుద్యోగ యువత ఎక్కువగా ఎలక్ట్రానిక్ వస్తువులు, మోటారు వాహనాలకు సంబంధించి ఉపాధి మార్గాలనే ఎంచుకుంటున్నారు. వీటిపై 28 శాతం జీఎస్టీ పడుతోంది. ఏ యూనిట్ కోసం దరఖాస్తు చేసుకుంటామో...వాటి ధరల విలువతో కూడిన కొటేషన్‌కు కూడా జీఎస్టీ వర్తింపజేస్తున్నారు. మిగిలిన మొత్తానికే వస్తువులు అందిస్తున్నారు. దీనికితోడు బ్యాంక్ రుణ వడ్డీభారం తలకు మించిన భారంగా మారింది. ప్రభుత్వం అందించే రాయితీతో పాటు లబ్ధిదారుడి వాటా మినహాయించి....40 శాతం రుణాన్ని బ్యాంక్ వడ్డీకి అందిస్తుంది. ఈ మొత్తాలను 12, 18, 36, 48 నెలల్లో చెల్లించాలని నిర్దిష్ట కాలపరిమితి విధిస్తోంది. ఈ కాలమానం ప్రకారం తీసుకున్న రుణానికి వడ్డీ చాలా ఎక్కువ పడుతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీ రుణాల విషయంలో జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతున్నారు.

మరుగుదొడ్ల లబ్ధిదారులకు చెక్కులిచ్చేదెప్పుడో?

లంబగూడ (సీతంపేట రూరల్): మన్యంలో మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయడంలో ఐటీడీఏ అధికారులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలో మరుగుదొడ్ల నిర్మాణంపై పీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సామరెల్లి పంచాయతీ రాయికురిడిలో గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఏడు గిరిజన గ్రామాల్లో రెండువేలకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. దీనికి స్త్రీనిధి ద్వారా ఒక్కొక్క లబ్ధిదారునికి రూ 10వేలు అందజేశారు. దీనిలో భాగంగా కుడ్డపల్లి పంచాయతీ లంబగూడలో 13 మంది లబ్ధిదారులకు రూ.10వేలు చొప్పున చెక్కులను అందజేశారు. వీరిలో ఇద్దరు చెక్కుల మినహా 11 మంది చెక్కులు బ్యాంకుల్లో చెల్లుబాటు కాలేదు. దీంతో గిరిజనుల నుంచి తిరిగి చెక్కులు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఇంతవరకు తమకు తిరిగి చెక్కులు ఇవ్వలేదని సవర సన్నాయి, సవర శ్రీను. సవర రాజులు చెబుతున్నారు. మరుగుదొడ్ల కోసం గోతులు తవ్వామని, ఇవి పూడ్చడమే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు.



మరుగుదొడ్ల నిర్మాణానికి తీసిన గోతులు

రిజర్వాయర్ పనులు అడ్డుకుంటే కఠిన చర్యలు

హిరమండలం: వంశధార రిజర్వాయర్ పనులను అడ్డుకుంటే కఠినచర్యలు తప్పవని ఎస్పీ త్రివిక్రమవర్మ హెచ్చరించారు. గురువారం ఆయన పాడలి, దుగ్గుపురం గ్రామాల వద్ద జరుగుతున్న పంటపొలాలు చదువును చేసే పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిరాంతరం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం విలేతిఖరులతో మా ట్లాడారు.నిర్వాసిత గ్రామాల్లో నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని చెప్పా రు.బుధవారం నిర్వాసితులు దాడికి దిగిన సంఘటనతో మరిన్ని అదనపు బల గాలను రప్పించినట్టు చెప్పారు. నిర్వాసితులకు సమస్యలు ఉంటే జిల్లా కలెక్టరు, ఆర్డీవో, తహసీల్దార్లతో మాట్లాడి పరిష్కరించకోవాలని చెప్పారు. లేదా సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చినా కలెక్టరుతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు.అంతేకానీ పనులు చేస్తున్న సిబ్బంది, పోలీసులపై దాడులు చేస్తే సహిం చేది లేదని చెప్పారు. నిర్వాసితులు ఆందోళనకు దిగితే డ్రోన్ కెమెరాద్వారా వీడి యో చిత్రీకరణ చేసి ఆయా వ్యక్తులను అదుపులోకి తీసుకోనున్నట్టు చెప్పా రు.బుధవారంసంఘటనలో 49 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో మహిళలు 15 మంది ఉన్నారని చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి సీసీ కెమేరాల పూటేజిని ఆధారంగా గురువారం మరో ఐదుగుర్ని గుర్తిం చామని... వారిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.



పోలీస్ అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ►..................
2. YABB ►..................
3. TOAC ►..................
4. CHIR ►..................
5. ICNH ►..................

జంతర్‌మంతర్

1. ర్దయంని ►..................
2. భఅయం ►..................
3. దులుస్తు ►..................
4. రోపక్షం ►..................
5. యికిరా ►..................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.

- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి



రంగులు నింపండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN జంతర్‌మంతర్ : 1. నిర్దయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి చెప్పగలరా? : విజేత

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

● విశాఖ వేదికగా దివ్యాంగుల నార్త్ జోన్ క్రికెట్ పోటీలు ● నాలుగు జిల్లాల నుంచి వంద మంది క్రీడాకారుల హాజరు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉక్కు క్రీడా విభాగాధిపతి కుమార్

ఉక్కు టౌన్‌షిప్ (విశాఖపట్నం), ఆగస్టు 17: ఏపీ నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు విశాఖ ఉక్కు స్టేడియంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో క్రీడాకారులు ఎంతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక చేతితో బౌలింగ్ చేయడంతో పాటు ఒక చేతితోనే బ్యాటింగ్ చేసి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. ఆద్యంతం దివ్యాంగులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి, చూపరులను మంత్రముగ్ధులను చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో నాలుగు జిల్లాలకు చెందిన సుమారు వంద మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఇక్కడ రాణించిన వారిని సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేయనున్నారు.

తొలుత ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎంఎస్ కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.చంద్రరావులు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దివ్యాంగులమనే భావన లేకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే.. ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. పోటీల్లో ఓటమి ఎదురైనా.. నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దువ్వాడ సీఐ ఎన్.సాయి మాట్లాడుతూ, దివ్యాంగులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. దివ్యాంగులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూదన్ నాయక్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేశ్, క్రీడా విభాగం అధికారులు శ్రీనివాసరావు, క్రాంతికుమార్, స్టీల్ ప్లాంట్ ఎస్ఐ ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ ఆడుతున్న దివ్యాంగులు

● తొలి రోజు ఫలితాలు

ముందుగా విశాఖపట్నం, విజయనగరం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విజయనగరం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 14.1 ఓవర్లకు 76 పరులు చేసి, ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖ జట్టు 9.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసి, విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో శ్రీకాకుళం, తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం జట్టు 13.1 ఓవర్లలో 89 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పుగోదావరి జట్టు 10.2 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి, లక్ష్యాన్ని ఛేదించింది.

● సౌకర్యాలు బాగున్నాయి



- కోదండరావు, శ్రీకాకుళం

ఇక్కడ అన్ని సౌకర్యాలు బాగున్నాయి. ముఖ్యంగా మైదానం చాలా బాగుంది. క్రికెట్ ఆడేందుకు ఎంతో అనువుగా ఉంది. ఈ పోటీల్లో ఎలాగైనా.. విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నదే నా లక్ష్యం. ఈ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ కూడా తీసుకున్నా.

● విజయమే లక్ష్యంగా..

- బి.రాజు, తూర్పుగోదావరి

విజయమే లక్ష్యంగా పోటీల్లో తలపడుతున్నాను. సమాజంలో మేమంటే ఓ చిన్నచూపు ఉంది. అలా కాకుండా బాగా ఆడి అందరితో పాటు మేమూ సమానమని చూపాలన్నదే నా లక్ష్యం. దీంతో కష్టపడి ఆడుతున్నా.

● ఆడడం నా అదృష్టం

- నీలం నాగేశ్వరరావు, విశాఖపట్నం

ఇటువంటి పోటీల్లో పాల్గొన్నాలన్నదే నా జీవిత లక్ష్యం. అయితే పోటీల్లో ఎలాగైనా పాల్గొనాలని కష్టపడ్డాను. బాగా ఆడాను. నార్త్ జోన్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపిక కావాలన్నదే ముందున్న ధ్యేయం.

● పెరుగుతున్న స్నేహభావం



- ఎం.రాజు, విజయనగరం

ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా చాలామంది స్నేహితులను కలుసుకునే అవకాశం దక్కింది. గత ఏడాది జరిగిన పోటీల్లో కలుసుకున్న మేమంతా మళ్లీ ఇప్పుడు కలుసుకున్నాం. గెలుపే లక్ష్యంగా పాల్గొంటున్నా. మమ్మల్ని చాలామంది తక్కువగా చూస్తున్నారు. అలా చూడవద్దని మా మనవి.

పనిచేస్తారా... ఉద్యోగం వదిలేస్తారా?

● మండలస్థాయి అధికారులపై జడ్పీ సీఈవో ఆగ్రహం

సంతకవిటి: విధి నిర్వహణలో అలసత్వం లేకుండా పని చేస్తారా, ఉద్యోగాలు విడిచిపోతారా అంటూ జడ్పీ సీఈవో బి.నగేష్ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జగన్మోహనరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో వేణుగోపాలనాయుడులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వ్యక్తిగత మరుగుదొడ్ల ఆన్‌లైన్ నమోదు కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంపై ఆయన మాట్లాడారు. సంతకవిటి మండలంలో 11674 ఆన్‌లైన్ నమోదు చేయాల్సి ఉండగా, కనీసం వెయ్యి కూడా నమోదు చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, ఇన్‌చార్జి ఎంపీడీవోలు వ్యవహరించాలన్నారు. ఇలా అయితే మీరెందుకని ఉద్యోగాలు చేయడం ఇష్టలేకపోతే నిరభ్యంతరంగా వెళ్లిపోచ్చునని సూచించారు. అనంతరం ఆయన ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెల 24 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో

● ఆ అధికారం ఎంపీడీవోలకు లేదు

మండల పరిషత్ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహించినా, బాధ్యత రాహిత్యంగా వ్యవహరించినా, విధులకు డుమ్మా కొట్టినా సదరు ఉద్యోగులను జిల్లాపరిషత్ కార్యాలయానికి సరెండ్ చేసి ఎంపీడీవోలు తప్పించుకోవాలని చూస్తున్నారని జడ్పీసీఈవో నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి అధికారులను, సిబ్బంది పైన చర్యలు తీసుకునే అధికారం సస్పెన్షన్ చేసే అధికారం ఎంపీడీవోలదేనని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో తాగునీటి సమస్య లేదని, పారిశుధ్య లోపంపై ఎక్కడైనా సమస్యలు ఉంటే ఎంపీడీవో, ఈవోపీఆర్డీల దృష్టికి తీసుకువెళ్తే తక్షణమే పరిష్కరిస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పి.రవి, తహసీల్దారు జి.సురేష్, ఏపీవో హరనాథ్, పీఆర్‌జేఈ ప్రభాకరరావు, రఘునాథాచారి, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఇచ్ఛాపురం : 4వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు ఇచ్ఛాపురం చెందిన 8మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణయ్య, పీఈటీ పద్మనాభం తెలిపారు. ఈనెల 19,20,21 తేదీలలో కడప జిల్లా పొద్దుటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. వీరికి అసోసియేషన్ అధ్యక్షుడితోపాటు సీనియర్ క్రీడాకారులు అభినందించారు. అనంతరం వీరంతా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు పయనమయ్యారు. అండర్-20 విభాగం 200 మీటర్ల పరుగు పందెంలో కె.కామేష్, అండర్-18 విభాగం షాట్‌పుట్‌లో ఎం.చిరంజీవి, డి.శంకర్ 100 మీటర్లు పరుగు పందెం, అండర్-16 విభాగం 800 మీటర్ల పరుగుపందెంలో కె.కృష్ణ, ఎస్.కుమార్‌రెడ్డి 5 కి.మీ. రేస్ వాకింగ్, బి.లోకేష్ 400మీటర్ల పరుగు పందెం, అండర్-14 విభాగంలో డి.రాజు 100మీటర్ల పరుగుపందెం, నవీన్‌రెడ్డి 600మీటర్ల పరుగు పందెంలో పాల్గొంటున్నారని తెలిపారు.

మందస: కడప జిల్లా జమ్మలమడుగులో నేటి నుంచి 20 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొననున్నారని హెచ్ఎం భాస్కరరావు తెలిపారు. 9వతరగతి విద్యార్థి ఎస్.చంద్రశేఖర్, పదో తరగతి విద్యార్థి నిఖిల్‌బడిత్యా, రెల్ల షణ్ముఖ, ఏడో తరగతి విద్యార్థినిలు లావేటి లిఖిత, ప్రతీక్ష, వి.పౌర్ణమి, 6,8వ తరగతి విద్యార్థినులు యు.హైమావతి, కె.చరితలు పాల్గొననున్నారు. వీరికి పీఈటీలు కె.ఆర్.చౌదరి, రవికుమార్ మహంతిలు శిక్షణనిచ్చినట్లు హెచ్ఎం తెలిపారు.

గృహనిర్మాణ పనులు ప్రారంభించని వారికి నోటీసులు

● కలెక్టర్ ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం : గృహనిర్మాణ శాఖ ద్వారా గతంలో మంజూరుచేసిన గృహాలకు నేటివరకు నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులకు షోకాజ్ నోటీసులు జారీచేయాల్సిందేనని కలెక్టర్ ధనుంజయరెడ్డి గృహనిర్మాణ శాఖ అధికారుల్ని ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆ శాఖ అధికారులతో కలెక్టర్ తన చఆంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటీసులు జారీచేయకుంటే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రారని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలు నిర్మించుకోకపోవడం అత్యంత శోచనీ యమన్నారు. దీని కారణంగా జిల్లా అభివృద్ధి తగ్గిపోతుందని చెప్పారు. కేంద్ర గృహనిర్మాణ పథకానికి సంబంధించి 2017-18, 2018-2019 సంవత్సరాలకు సంబంధించి లబ్ధిదారులు గుర్తింపు, ఇళ్ల మంజూరు చేయడంలోనూ జిల్లా వెనుకబడి ఉందన్నారు. హుద్‌హుద్ తుపాన్ బాధితులకు మంజూరు చేసిన గృహాలు నిర్మాణం పనులు జిల్లాలో మందకొడిగా ఉన్నాయని, వీటిని వెంటనే పూర్తిచేయాలని ఈఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. కవిటి, బడివానిపేట, సోంపేట, కోటబొమ్మాలి, టెక్కలి, సంతబొమ్మాళి మండలాల్లో ఈ పనులు సకాలంలో జరగడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ పీఆర్ నర్శింగరావు, డీఈలు, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాబ్జీరావు బాధ్యతల స్వీకరణ

ఆమదాలవలస రూరల్: స్థానిక తహసీల్దార్‌గా ఎస్.బాబ్జీరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సీఎస్‌డీటీ జి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఎస్.రామకృష్ణ, వీఆర్వోలు అభినందనలు తెలిపారు. ఇక్కడ విధుల నిర్వహించిన తారకేశ్వరీ బదిలీపై విశాఖపట్నం వెళ్లారు.



అభినందనలు తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

వృథాగా వంట గదులు..

● నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
● మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు తప్పని తిప్పలు

ఆమదాలవలస రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణకు నూతన వంట గదులు నిర్మించారు.. 2013వ సంవత్సరంలో ఒక్కొక్క గది నిర్మాణానికి రూ.50 వేలు చొప్పున ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా అధికారులు వాటిని వినియోగంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయడంలేదు. ఆమదాలవలసలో ఎనిమిది వంట గదుల నిర్మాణం చేపట్టారు. రేషనలైజేషన్‌లో భాగంగా కొన్ని పాఠశాలలను మూసివేశారు. మరికొన్ని పాఠశాలలకు వంటగది నిర్మాణం చేపట్టక పోవడంతో చెట్ల కింద, శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాల్లోనూ వంట నిర్వహిస్తున్నారు. ఆనందపురం, వెదుళ్ళవలస, తురకపేట, శ్రీనివాసాచార్యులు పేట, చింతలపేట గ్రామాల్లో వంట గదులు నిర్మించారు. అందులో ఆనందపురం, కంచరాపువానిపేట, కట్యాచార్యులపేటలలో పాఠశాలను మూసి వేయడంతో వంట గదులు నిరుపయోగంగా మిగిలాయి. వెదుళ్ళవలస, తురకపేట, చింతలపేట పాఠశాలల్లో ఉన్న వంటశాల నిర్మాణం వంటకు అనుకులంగా లేకపో వడంతో చెట్ల కిందే నిర్వహిస్తున్నారు. మిగిలిన పాఠశాలల్లో నిర్మాణాలు చేపట్టకపోవడంతో యధావిధిగా అవస్థల నడుమే మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ కొనసాగుతుందని ఏజెన్సీ ప్రతినిధులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు చొరవ చూపి వంటశాలలు ప్రారంభించాలని, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు నీడను కల్పించాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.



వెదుళ్ళవలస జడ్పీ పాఠశాలలో నిర్మించిన వంట గది



శిథిల భవనంలోనే వంట నిర్వహణ

జిల్లాకు 3లక్షల గ్యాస్ కనెక్షన్లు

● జిల్లా పౌరసరఫరాల అధికారి మోహనరావు



విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్‌వో మోహనరావు

పొందూరు: దీపం పథకం ద్వారా జిల్లాలో ఇంతవరకు మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు అందించామని జిల్లా పౌర సరఫరాల అధికారి జి.మోహనరావు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకంలో జిల్లాలో వివిధ గ్యాస్ కంపెనీల ద్వారా ఈ గ్యాస్ కనెక్షన్లు అందించారని చెప్పారు. కనెక్షన్ అవసరమైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే 48 గంటల్లో కనెక్షన్ అందుతుందని చెప్పారు. ఈనెల 16 వరకు జిల్లాలో రేషన్ అందించామన్నారు. అంత్యోదయ కార్డులకు మాత్రమే చక్కెర అందిస్తున్నామని తెలిపారు. రేషన్ దుకాణాల్లో నగదు రహిత లావాదేవీలు తప్పనిసరి కాదని చెప్పారు. కార్డుదారులు ఇష్టంమేరకు లావాదేవీలు నిర్వహించవచ్చని తెలియజేశారు. ఈయనతో పాటు తహసీల్దార్ వరప్రసాదరావు ఉన్నారు.

విపత్తు సమయంలో యువత అండగా ఉండండి



మాట్లాడుతున్న సెట్‌శ్రీ సీఈవో

నరసన్నపేట: విపత్తు సమయంలో యువత సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉండాలని సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో విపత్తు నిర్వాహణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. విపత్తులు జరిగే సమయాల్లో యువత అనుసరించవల్సిన విధానాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో కె.రమణమూర్తి, ఉప్పు లింగరాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.దుర్యోధనరావు, జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మడ్డువలస కాలువతో రైతులకు ప్రయోజనం

● జేసీ చక్రధరబాబు

పొందూరు: మడ్డువలస రెండో దశ కాలువ నిర్మాణంతో ఆయకట్టు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు అన్నారు. రాపాక గ్రామంవద్ద కాలువ నిర్మాణానికి చేపడుతున్న భూ సేకరణ కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. కాలువ నిర్మాణంతో రైతులకే ప్రయోజనమని, దీనికి రైతులందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. రైతులు ఎంత సహకరిస్తే కాలువ నిర్మాణం అంత వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే భూసేకరణ జరిగిన ప్రాంతంలో కాలువ నిర్మాణానికి సంబంధిత కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారన్నారు. భూ సేకరణలో రైతులకు ఎటువంటి అన్యాయం జరగదని వారికి ప్రస్తుతం ఉన్న ధరలు, నిబంధనల ఆధారంగా నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతుల ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. జేసీతో పాటు తహసీల్దార్ వరప్రసాదరావు, ఏఈ నాగన్న, ఆర్ఐ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.



భూసేకరణపై అధికారులతో చర్చిస్తున్న జేసీ

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దారు ప్రభాకర్ జేమ్స్

మూలసవళాపురం (సరుబుజ్జిలి): రైతుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే ప్రస్తుతం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దారు ప్రభాకర్ జేమ్స్ అన్నారు. మండలంలోగల మూలసవళాపురం, యరగాం గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభల్లో తహసీల్దార్ హాజరై మాట్లాడారు. భూ సమస్యలు, అడంగల్ సవరణ తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. దీర్ఘకాలిక సమస్యలపై వచ్చిన వినతులను పైఅధికారులకు పంపిస్తామని చెప్పారు. రెవెన్యూ రికార్డులను వన్‌బీ అడంగల్ వెబ్‌సైట్‌కు సంబంధించిన భూ రికార్డులను సరి చేసుకోవాలని రైతులకు సూచించారు. డీటీ ఎంఎన్ ప్రసాద్, తహసీల్దారు వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో సర్వేయర్ పీవీ సూర్యనారాయణ, ఆర్ఐలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు

జలుమూరు: సైరిగాం పంచాయతీలో గల ఎనిమిది చెరువుల అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు మంజూరయ్యాయని సర్పంచ్ ముద్దాడ లక్ష్మి తెలిపారు. రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఈ నిధులను మంజూరు చేసినట్లు ఆమె చెప్పారు. ఈమేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సైరిగాం పరిధిలోగల 5 చెరువులకు రూ.25 లక్షలు, లింగన్నాయుడుపేట పరిధిలోగల 3 చెరువులకు రూ.15 లక్షలు మంజూరయ్యాయని వివరించారు.

సస్యరక్షణపై అవగాహన పెరగాలి

● కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్త అనీల్‌కుమార్

నరసన్నపేట: సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన పెరగాలని కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్త పి.అనీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఏడీ కార్యాలయంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సస్యరక్షణపై అవగాహన లేమితోనే దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ఉబాలు వేసే సమయంలో తూర్పు, పశ్చమదిశగా బాటలు తీయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీ సత్యవతి, ఏవోలు శ్రీనివాసరావు, విజయభాస్కరావు, వెంకట్రావు, బీటీఏం రాజేశ్వరి, ఏఈవో చిరంజీవి పాల్గొన్నారు.



సస్య రక్షణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రేపు ఎన్ఐఓఎస్ పరీక్షపై సమీక్ష

పొందూరు: ఈనెల 20న ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లతో శనివారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ చోళ్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వయోజన విద్యా శాఖాధికారులు హాజరవుతున్నారని చెప్పారు. గ్రామ కో ఆర్డినేటర్లు విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

మెట్టు, చెరువు భూముల ఆక్రమణపై చర్యలు

కింజరాపువానిపేట (పోలాకి): దీర్ఘాశి పంచాయతీ పరిధిలోని కింజరాపువానిపేట కొండవద్ద, చెరువు వద్ద మెట్టు భూములను ఆక్రమిస్తే పంచాయతీ పరంగా చర్యలుంటాయని సర్పంచ్ పల్లి రూప్సీ రాణి హెచ్చరించారు. ఇటీవల కొందరు కొండ వద్ద భవన నిర్మాణాలకు సిద్ధంకాగా గ్రామస్థులు అడ్డుకున్నారన్నారు. వివాదాలు పోలీసుల వరకూ వెళ్లకూడదని చెప్పారు. గ్రామస్థులంతా ఇకనుంచి మెట్టు భూములను ఆక్రమించబోమని, పట్టాలు అడిగే ముందు పంచాయతీ అనుమతి పొందాలని కోరుతూ పరస్పర ఒప్పంద పత్రం ఇవ్వాలని సూచించారు. కేసులు నమోదు చేస్తే తదుపరి బాధ్యత తమది కాదని ఆమె స్పష్టం చేశారు.

శిలాఫలకానికే పరిమితం..

● శంకుస్థాపనతో నిలిచిన స్త్రీశక్తి భవన నిర్మాణం
● నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

పొందూరు: మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నాం.. ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నాం.. అన్న ప్రభుత్వం మాటలు నీటి మూటలవుతున్నాయి. డ్వాక్రా మహిళల కోసం మండలానికి మంజూరైన స్త్రీశక్తి భవన నిర్మాణమే ఇందుకు నిదర్శనం. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్త్రీశక్తి భవన నిర్మాణం కోసం ఆరేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. కాని భవన నిర్మాణం మాత్రం సాగలేదు. నాటి ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి ఈ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.25 లక్షల నిధులు కూడా మంజూరయ్యాయి. కాని భవన నిర్మాణం మాత్రం చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తరువాత తెలుగు దేశం ప్రభుత్వం వచ్చినా భవన నిర్మాణం మాత్రం జరగలేదు. ఇప్పటికైనా మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెబుతున్న ప్రభుత్వాలు భవనాన్ని నిర్మించాలని పలువురు డ్వాక్రా మహిళలు కోరుతున్నారు.



భవన నిర్మాణానికి వేసిన శంకుస్థాపన రాయి

ఎచ్చెర్లలో స్వల్ప భూకంపం

ఎచ్చెర్ల/ లావేరు: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ఎచ్చెర్ల, చిలకపాలెం, లావేరు మండలం మురపాక తదితర ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో గురువారం ఉదయం 6 గంటల సమయంలో భూమి స్వల్పంగా కంపించింది. దీంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఉదయం పడుకొని లేచే సమయంలో భారీ శబ్ధంతో భూమి కంపించడంతో ఇళ్ల నుంచి పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న సామాన్లు కదలడంతో భయపడ్డారు. గత కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో భూమి కంపించడం పరిపాటిగా మారింది. ఇప్పటివరకూ పదులసార్లు భూ ప్రకంపనలు వెలుగుచూశాయి.

నాణ్యతా లోపం..ఫలితం


కల్వర్టు వద్ద గోతులమయంగా మారిన దృశ్యం

తోటపల్లి కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలిచ్చారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పనుల్లో భాగంగా నిర్మించిన కల్వర్టుల వద్ద మట్టి కిందకు కూరుకుపోతోంది. జాతీయ రహదారి నుంచి నగరప్పాలెం రహదారిలో తోటపల్లి కాలువ వద్ద నిర్మించిన కల్వర్టు వద్ద మట్టిలోనికి కూరుకుపోతోంది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించేవారు ఆందోళన చెందుతున్నారు. వెంకటేశ్వర కాలనీ దాటిన తరువాత ఏర్పాటుచేసిన సైఫన్ వద్ద కూడా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో వాహన చోదకులు అసౌకర్యానికి గురవుతున్నారు. ట్రాక్టర్లు, ఆటోలు వెళ్లలేని దుస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటి మరమ్మతులపై దృష్టిసారించాల్సిన అవసరముంది.

-రణస్థలం


సైఫన్ వద్ద కిందకు కూరుకుపోతున్న మట్టి

ఉపాధ్యాయుల సమయపాలనపై

ప్రత్యేక దృష్టి

త్రినాథరావు, ఎంఈవో, రణస్థలం



ఉపాధ్యాయుల సమయపాలనపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్టు ఎంఈవో త్రినాథరావు తెలిపారు. అందుకే మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రశ్న: విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు అవుతోంది? సమస్యలు అధిగమించారా?

జ: ఇప్పుడిప్పుడే సమస్యలను అధిగమిస్తున్నాం. పాఠశాల సమస్యలను ఆన్‌లైన్ ద్వారా డేటా అప్‌లోడ్ చేశారు. సమస్యల ను ఉన్నతాధికారులకు నివేదించాం. త్వ రలో పరిష్కారమవుతాయని ఆశాభావం తో ఉన్నాం.

ప్రశ్న : ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఉన్నారా ?

జ : ఉపాధ్యాయుల కొరత లేదు. ఇటీవల బదిలీల్లో 43 మంది ఉపాధ్యాయులు వచ్చారు. దీంతో కొరతను అధిగమించాం. ఉన్నత ప్రమాణాలతో బోధన అందిస్తాం.

ప్రశ్న : బయోమెట్రిక్ విధానం ఎలా ఉంది?

జ : బయోమెట్రిక్ విధానం పూర్తిస్థాయిలో అమలుచేస్తున్నాం. మండలంలో 80 ప్రాథమిక పాఠశాలలు, 12 ప్రాథమికోన్నత పాఠశాలలు, 13 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్‌కి బయోమెట్రిక్ యంత్రాలు పంపిణీ చేశాం. పక్కగా అమలు చేయడానికి చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న : పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించారా?

జ : పాఠ్య పుస్తకాలు రెండు విడతలుగా వచ్చాయి. పుస్తక సమస్యలేదు. ఎక్కడైనా పుస్తకాల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలవుతోంది.

-రణస్థలం

అదనపు భవనాల మంజూరుకు చర్యలు

డీఈవో ఆబోతుల ప్రభాకరరావు

జి.సిగడాం: పాఠశాల అదనపు తరగతి గదుల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఈవో ఆబోతుల ప్రభాకరరావు తెలిపారు. నిద్దాం పంచాయతీ అద్వాన్నంపేట ప్రాథమిక పాఠశాల భవనం గోడ బుధవారం కూలిపోయింది. ఈ విషయాని తెలుసుకున్న డీఈవో గురువారం పాఠశాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు రెండు అదనపు గదులు మంజూరుచేసేందుకు కృషిచేస్తామన్నారు. అలాగే పాడైన తరగతి గదులను మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పాఠశాలలకు అవసరమైన అదనపు తరగతులు మంజూరుచేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలన్నారు. ఆయన వెంట ఆర్వీఎం ఏఈ జగదీష్, ఎంఈవో అరసాడ రవి, ఎంపీడీవో మురళీమోహన్‌కుమార్, ఈవోఆర్డీ భాస్కరమూర్తి, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బలరాం, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు ఉన్నారు.


గ్రామస్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో ప్రభాకరరావు


భూమిపూజ చేస్తున్న అధికారులు

హుద్..హుద్ ఇళ్ల కాలనీలో వసతులకల్పన

బుడగట్లపాలెం(ఎచ్చెర్ల): బుడగట్లపాలెంలో నిర్మితమవుతున్న హుద్‌హుద్ ఇళ్ల కాలనీలో డ్రైనేజీ, రోడ్లకు గురువారం శంకుస్థాపన చేశారు. హౌసింగ్ పీడీ రామనర్సింగరావు, ఈఈ శ్రీనివాసరావులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ రామనర్సింగరావు మాట్లాడుతూ హుద్‌హుద్ ఇళ్లు చక్కని టౌన్‌షిప్ మాదిరిగా నిర్మాణం జరిగినట్టు చెప్పారు. ఈ ఇళ్లకు డ్రైనేజీ, రోడ్డు సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. తీర ప్రాంత వాసులకు అన్ని సౌకర్యాలతో ఇళ్లు సిద్ధమవుతున్నట్టు చెప్పారు. సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్థులు కండి

జడ్పీ డిప్యూటీ సీఈవో లక్ష్మీపతి

చిలకపాలెం(ఎచ్చెర్ల): గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జడ్పీ డిప్యూటీ సీఈవో బి.లక్ష్మీపతి అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం జంక్షన్)లో నిర్వహిస్తున్న ఎన్ వైకే వలంటీర్ల శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని పారదోలేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. ఈ పథకాలు సద్వినియోగమయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లోని ప్రజలను చైతన్యపరచి అభివృద్ధిలో భాగస్థులు చేయాలన్నారు. రిసోర్స్‌పర్సన్ ఎ.రామప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ యవ కేంద్రం ఏర్పాటు, వలంటీర్లు చేయాల్సిన బాధ్యతలను వివరించారు. యువజన, మహిళా సంఘాలు ఏర్పాటు, ప్రతి నెల నివేదికలు పంపించే విధానాన్ని వివరించారు. రిసోర్స్‌పర్సన్ టి.సుధారాణి మాట్లాడుతూ మూర్తిమత్వాన్ని పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తి ఎదుగుదల సాధ్యమని చెప్పారు. సరైన భావవ్యక్తీకరణతో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్ క్రీడల ప్రాధాన్యంపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకే ప్రతినిధి సీర సత్యనారాయణ, సోషల్ వర్కర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీపతి

రైతు సేవలో రెవెన్యూలో వినతులు

కుప్పిలి(ఎచ్చెర్ల): కుప్పిలి, బుడగట్లపాలెం గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పిలిలో 26 వినతులు, బుడగట్లపాలెంలో 18 వినతులను రైతుల నుంచి స్వీకరించారు. కుప్పిలిలో పాల్గొన్న ఎంపీపీ బీవీ రమణారెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వల్ల ప్రయోజనం చేకూరుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు, రెవెన్యూ పరిశీలకులు కూన వైకుంఠరావు, మాజీ సర్పంచ్ అలుపన నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బుడగట్లపాలెం నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బలివాడ శ్రీహరిబాబు, స్థానిక సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు, వీఆర్వో పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న అధికారులు

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

ఎచ్చెర్ల: ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాల, కుప్పిలి ఆదర్శ పాఠశాల, ఎచ్చెర్లలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను గురువారం వేశారు. ఎచ్చెర్ల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో వ్యాక్సిన్ వేశారు. ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిమిడి జగన్మోహనరావు, ఉపాధ్యాయులు బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, పాలిశెట్టి శ్రీనివాసరావు, కుప్పిలిలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

వంశధార నిర్వాసితులపై లాఠీచార్జి అమానుషం

చిలకపాలెం(ఎచ్చెర్ల): వంశధార నిర్వాసితులపై పోలీసుల లాఠీచార్జి అమానుషమని సీపీఎం నేత ఎన్.వెంకటరమణ అన్నారు. చిలకపాలెంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చె ల్లించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లాఠీలతో ఉద్యమాన్ని నీ రుగార్చాలనుకోవడం సరైన చర్చకాదన్నారు. వెంటనే పోలీసు బలగా లను ఉపసంహరించుకోవాలన్నారు. నష్టపరిహారం చెల్లించి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలన్నారు.లాఠీచార్జిని ప్రజాసామ్యవాదులంతా ఖండించాలన్నారు. కార్యక్రమంలో నాగార్జున అగ్రికెమ్ వర్కర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జగన్మోహనరావు, ఎన్.నాగేశ్వర రావు, పి.చిన్నా, వరం పవర్ ప్లాంట్ వర్కర్ల యూనియన్ నాయకులు పి.రాంబాబు, ఎం.శ్యామ్, శ్యాపిస్టన్స్ వర్కర్ల యూనియన్ నాయకులు మహేష్.వై. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో... వంశధార నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని సీపీఎం నాయకుడు పి.తేజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. నిర్వాసితుల పక్షాన ఉంటామన్నారు.కార్యక్రమంలో సీహెచ్ అమ్మన్నాయుడు, సీతరాజు తదితరులు పాల్గొన్నారు.



చిలకపాలెం, రణస్థలంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం కార్యకర్తలు

ఘనంగా అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

ముషిడిగట్టు (నరసన్నపేట): ముషిడి గట్టు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, టీడీపీ నాయకులు చింతు పాపారావు, జల్లు చంద్రమౌళి, అప్పాజీ, కెఎల్ఎన్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. **పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు**



పట్టణాభివృద్ధికి పెద్దపీట



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బగ్గు

నరసన్నపేట: పట్టణంలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి అన్నారు. స్థానిక తిరుమల వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన గురువారం ప్రారంభించారు. పట్టణంలో రూ.7కోట్లతో అంతర డ్రైనేజీ నిర్మాణం, సుమారు రూ.5కోట్లతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, ఎంపీటీసీ సభ్యులు తాళాభక్తుల గోవిందరావు, జామి వెంకట్రావు, కింజరాపు చిన్నవాడు, వార్డు సభ్యులు వారణాసి మురళి, కింజరాపు మోహనరావు, కింజరాపు రామారావు పాల్గొన్నారు.

సస్యరక్షణపై అవగాహన పెరగాలి

నరసన్నపేట: సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన పెరగాలని కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్త పి.అనీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఏడీ కార్యాలయంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యాక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సస్యరక్షణపై అవగాహన లేమితోనే దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ఉబాలు వేసే సమయంలో తూర్పు, పశ్చమదిశగా బాటలు తీయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీ సత్యవతి, ఏవోలు శ్రీనివాసరావు, విజయభాస్కరావు, వెంకట్రావు, బీటీఎం రాజేశ్వరి, ఏఈవో చిరంజీవి పాల్గొన్నారు.

విపత్తు సమయంలో అండగా ఉండండి

నరసన్నపేట: విపత్తు సమయంలో యువత సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉండాలని సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో విపత్తు నిర్వాహణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. విపత్తులు జరిగే సమయాల్లో యువత అనుసరించవల్సిన విధానాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో కె.రమణ మూర్తి, ఉప్పు లింగరాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.దుర్యోధనరావు, జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెట్‌శ్రీ సీఈవో

రామారావు సేవలు మరువలేనివి

పోలాకి: మండలంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న జెన్ని రామారావు సేవలు మరువలేనివని జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల సంఘం నాయకులు మెట్ట జనార్దనరావు, ఇలపండ గణపతిరావు, హనుమంతు శ్రీరాములు అన్నారు. తహసీల్దార్ జెన్నిరామారావును మండల రెవెన్యూ కార్యాయలంలో వారు గురువారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, విజ్ఞాన భారతి పాఠశాల అధిపతి హనుమంతు వెంకటరమణమూర్తి, సర్పంచ్ లుకలాపు కల్పనా రాంబాబు, పోలాకి శాఖా గ్రంథాలయాధికారి కరణం బుచ్చి సుబ్రహ్మణ్యం, పుస్తక నిక్షప్తకేంద్ర ప్రతినిధులు ఉన్నారు.



తహసీల్దార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

'ఎంఆర్ వ్యాక్సిన్' వేగవంతం చేయండి

ఉర్లాం(నరసన్నపేట): పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేగవంతంగా వేయాలని బాలల ఆరోగ్య రక్ష జిల్లా కో ఆర్డినేటర్ డా.మెండ ప్రవీణ్ అన్నారు. ఉర్లాం, నరసన్నపేటలో పలు పాఠశాలలను ఆయన గురువారం పరిశీలించారు. ఆగస్టు చివరినాటికి ఎంఆర్ వ్యాక్సిన్ పూర్తి చేయాలన్నారు. అలాగే పట్టణంలో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రక్రియను సర్పంచ్ చిట్టిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సారవకోట: ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం గురువారం నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రారంభించారు.

దీర్ఘాశి(పోలాకి): దీర్ఘాశి, ముప్పిడి పాఠశాలల్లో విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. సర్పంచ్‌లు పల్లి ఝాన్సీరాణి, చిట్టి పావనీ సింహాచలం వ్యాక్సిన్ శిబిరాన్ని ప్రారంభించారు.

రహదారులు ఇలా.. ప్రయాణం సాగేదెలా?

● బురదమయంగా గ్రామీణ రోడ్లు ● నానా అవస్థలు పడుతున్న ప్రయాణికులు

నరసన్నపేట: చినుకు పడితే గ్రామీణ వాసుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. రాకపోకలు సాగించేటప్పుడు ఏ ప్రమాదానికి గురవుతామోనని భయాందోళన చెందుతున్నారు. మండలంలోని చాలా రహదార్లు శిథిలావస్థకు చేరి అధ్వానంగా తయారయ్యాయి. గ్రామస్థులు వర్షాకాలంలో రోడ్లపై అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. పొన్నానపేట, రావులవలస, రెల్లివలస గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రావులవలస రహదారి పూర్తిగా అధ్వానంగా తయారయ్యింది. రోడ్డు మొత్తం గోతులమయమై, కోతకు గురై రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా పోతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలాకి మండల జిల్లేడి మాకివలస, గడ్డెయ్యపేట, శివరాంపురం గ్రామాలకు వెళ్లే రూట్‌లో గతుకులతో ఆయా గ్రామ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామాల అభివృద్ధికి ఏటా ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా పనులు మాత్రం కొనసాగక కష్టాలు తెచ్చి పెడుతున్నాయి.



గెడ్డయ్యపేట రహదారిలో గోతులు ఏర్పడిన దృశ్యం



బురమయమైన రావులవలస రహదారి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మాకివలస(నరసన్నపేట): రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ శిమ్మ పార్వతి అన్నారు. మాకివలసలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు శిమ్మ పాపినాయుడు, సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, సర్వేయరు పంగ వెంకటరమణ, ఉద్యానవన శాఖాధికారి అమరావతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు డిజిటల్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు.

జడూరు(పోలాకి): రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని జడ్పీటీసీ సభ్యుడు గొండురామన్న అన్నారు. జడూరులో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు తమ భూ విస్తీర్ణాలను సరిచూసుకోవాలన్నారు. డెప్యూటీ తహసీల్దార్ అప్పారావు, సర్పంచ్ గొండు జ్యోతి, యువజన ప్రతినిధి గొండు కేశవరావు, ఆర్ఐ ఢిల్లీశ్వరరావు, త్రినాధరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సారవకోట: రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహిస్తోందని తహసీల్దారు జామి ఈశ్వరమ్మ తెలిపారు. మండలంలోని నవరబొంతులో తహసీల్దారు జామి ఈశ్వరమ్మ బృందం, బెజ్జి గ్రామంలో డీటీ రవి బృందం రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు.

జలుమూరు: రైతుల భూ సమస్యల తక్షణ పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ తెలిపారు. గొటివాడలో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సదస్సులో డెప్యూటీ తహసీల్దారు నారాయణరావు, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, చిన్నారావు, వీఆర్వోలు కె.వేణుగోపాలరావు, విజయబాబు పాల్గొన్నారు.



డిజిటల్ పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

లింగ వివక్ష చూపవద్దు

● ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట: మహిళల పట్ల లింగ వివక్ష చూపించకుండా అన్ని రంగాల్లో రాణించేందుకు వీలుగా అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో యూత్‌క్లబ్ ఆఫ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో లింగ వివక్షత వల్ల ఎదురయ్యే సమస్యలపై గురువారం ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను వివక్ష భావంతో చూడకుండా రాజకీయ రంగంలో పూర్తిస్థాయిలో స్వేచ్ఛ కల్పించాలని కోరారు. ప్రతి రంగంలో రాణించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం చైర్మన్ ప్రసాదరావు, మండల ప్రత్యేకాహ్వానితుడు శిమ్మ పాపినాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, చింతు పాపారావు, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్, శిక్షకులు రమణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు కృష్ణ, వెంకట్రావు, ఈవోఆర్డీలు రవికుమార్, మధుసూధనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు

ఎన్ఐవోఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

జలుమూరు: సాక్షర భారత్ కేంద్రాల్లో ఈనెల 20న నిర్వహిస్తున్న ఎన్ఐవోఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో పి.వాసుదేవరావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం నిర్వహించిన సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన పాల్గొని పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పరీక్షను మండలంలో 1,028 మందికి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాక్షర్ భారత్ మండల కోఆర్డినేటరు వాన బాలకృష్ణ, పలువురు గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

నరసన్నపేట: గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే బాధ్యత సాక్షర భారత్ కో ఆర్డినేటర్లదేనని వయోజన విద్య పథక సహాయ సంచాలకుడు అల్లు సోమేశ్వరరావు అన్నారు. నరసన్నపేట, పోలాకి మండల గ్రామ కోఆర్డినేటర్లకు పరీక్షల మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ బగ్గు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

మెట్టు, చెరువు భూముల ఆక్రమణపై చర్యలు

కింజరాపువానిపేట (పోలాకి): దీర్ఘాశి పంచాయతీ పరిధిలోని కింజరాపువానిపేట కొండవద్ద, చెరువు వద్ద మెట్టు భూములను ఆక్రమిస్తే పంచాయతీ పరంగా చర్యలుంటాయని సర్పంచ్ పల్లి ఝాన్సీరాణి హెచ్చరించారు. ఇటీవల కొందరు కొండ వద్ద భవన నిర్మాణాలకు సిద్ధంకాగా గ్రామస్థులు అడ్డుకున్నారన్నారు. వివాదాలు పోలీసుల వరకూ వెళ్లకూడదని చెప్పారు. గ్రామస్థులంతా ఇకనుంచి మెట్టు భూములను ఆక్రమించబోమని, పట్టాలు అడిగే ముందు పంచాయతీ అనుమతి పొందాలని కోరుతూ పరస్పర ఒప్పంద పత్రం ఇవ్వాలని సూచించారు. కేసులు నమోదు చేస్తే తదుపరి బాధ్యత తమది కాదని ఆమె స్పష్టం చేశారు.

చెరువుల అభివృద్ధికి నిధులు..

జలుమూరు: సైరిగాం పంచాయతీలో గల ఎనిమిది చెరువుల అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు మంజూరయ్యాయని సర్పంచ్ ముద్దాడ లక్ష్మి తెలిపారు. రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఈ నిధులను మంజూరు చేసినట్లు ఆమె చెప్పారు. ఈమేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. సైరిగాం పరిధిలోగల 5 చెరువులకు రూ.25 లక్షలు, లింగన్నాయుడుపేట పరిధిలోగల 3 చెరువులకు రూ.15 లక్షలు మంజూరయ్యాయని వివరించారు.

ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు అండగా భవిత కేంద్రాలు

నరసన్నపేట: ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు అండగా భవిత కేంద్రాలు నిలుస్తున్నాయని భవిత కేంద్రాల జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక భవిత కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. జిల్లాలో 13 కేంద్రాలు ద్వారా సుమారు 2వేల మందికి పైగా పిల్లలకు సేవలను అందిస్తున్నామన్నారు. ఎంఈవో ఉప్పాడ శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 16న బుక్‌చేసిన వారికి, ఈనెల 15న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - ఫిదా
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

ఇంజినీరింగ్ పనులపై విజి'లెన్స్'

సీతంపేట రూరల్: ఐటీడీఏ ఇంజనీరింగ్ పనులపై విజిలెన్స్ బృందం విచారణ చేపట్టింది. ఐటీడీఏ ఇంజనీరింగ్‌శాఖ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదనే ఆరోపణలు రావడంతో విజిలెన్స్ అధికారులు దృష్టిసారించారు. పీవోతో ప్రత్యేకంగా సమావేశమై నివేదికను కోరారు. ఐటీడీఏ పీవో బంగ్లాలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ, పొల్లలో రూ.78 లక్షలతో చేపట్టిన ఆదనపు భవన నిర్మాణం, ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 70 లక్షలతో చేపట్టిన రోడ్డు, లోవగూడలో రూ.75 లక్షలతో నిర్మించిన రోడ్డు పనులపై పూర్తి స్థాయిలో నివేదిక అందజేయాలని, సంబంధిత అధికారులకు విజిలెన్స్ అధికారులు కోరారు.

రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోండి: జేసీ

డోలమడ (పాలకొండ టౌన్): రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం రూపొందించిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కేవీఎం చక్రధర్ బాబు అన్నారు. గురువారం డోలమడలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలను అందించేందుకు ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అధికారులు రైతుల వద్దకే వచ్చి వారి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతోందన్నారు. రెవెన్యూకు సంబంధించి ఏ సమస్యలున్నా తక్షణమే పరిష్కరించేందుకు ఇది చక్కని వేదిక అని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డుల్లో, 1బీ అడంగల్ నమోదులో దొర్లుతున్న తప్పులను సరిచేసుకోవాలన్నారు. పలువురు రైతులు తమ గ్రామానికి సంబంధించిన ఎఫ్ఎంబీ లేదని, దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈసందర్భంగా జేసీ ఎంత



గ్రామసభకు హాజరైన జేసీ చక్రధర్‌బాబు

మంది రైతులు 1బీ అడంగల్ పొందారని అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎంబీని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జి.మంగును ఆదేశించారు. పింఛన్లు సకాలంలో అందిస్తున్నారా లేదా అనే దానిపై ఆరా తీశారు. గ్రామానికి సరైన రహదారి లేకపోవడంపై జేసీ ప్రశ్నించగా సర్పంచ్ పైల వాసుదేవరావు కల్పించుకొని ఐటీ వల తమ గ్రామానికి గ్రావెల్ రహదారి నిర్మాణం చేపట్టామని, పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు. ఆయనతోపాటు ఆర్ఐ సీహెచ్ రమేష్ బాబు, డీఎస్‌వో లిల్లీపుష్పనాథం, వీఆర్వో శ్రీనివాసరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

సాగునీరందించాలని వినతి

నీలానగరం (వీరఘట్టం): పాలమెట్ట ఓపెన్ హెడ్ చానెల్ ద్వారా గ్రామానికి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని నీలానగరం గ్రామ రైతులు జేసీ చక్రధర్‌బాబును కోరారు. గురువారం గ్రామాన్ని సందర్శించిన జేసీని కలిసి వినతిపత్రం అందించారు. రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు వచ్చిన జేసీ రైతుల హాజరు తక్కువగా ఉండడాన్ని గమనించి తహసీల్దార్ ఎంవీ రమణను ప్రశ్నించగా.. పొలం పనుల కారణంగా రైతులు హాజరుకాలేదని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం.షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఐటీఐ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

సీతంపేట: స్థానిక ఐటీఐలో ఖాళీగా ఉన్న 128 సీట్ల భర్తీకి గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎలక్ట్రికల్‌లో 19, ఫిట్టర్ 14, మోటార్ మెకానికల్ 9, వెల్డర్ 20, కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 24, డ్రెస్ మేకింగ్ 42 సీట్లను భర్తీ చేసినట్టు ప్రిన్సిపాల్ వీఎన్ ప్రసాద్‌బాబు తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌కు 170 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలనాధికారి ఆనందరావు, ట్రైనింగ్ అధికారి బొంజుబాబు, సూపరింటెండెంట్ ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

వంతెన కుంగి రాకపోకలు బంద్



వరద తాకిడికి కొట్టుకుపోయిన వంతెన

భామిని: జగన్నాథపురం బల్లగెడ్డ వంతెన బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మరోసారి కుంగడంతో ఒడిశాలోని గుణుపూర్- ఆంధ్రలోని బత్తిలి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత బుధవారం వర్షం కారణంగా కొట్టుకుపోయిన వంతెన స్థానంలో తాత్కాలిక పైపులు వేసి తాత్కాలిక ఏర్పాట్లు చేసినా మరలా ఈ బుధవారం కురిసిన భారీ వర్షం కారణంగా వేసిన పైపులు, తాత్కాలిక రహదారి కొట్టుకుపోయాయి. దీనివల్ల మరో వారం రోజులు వరకు వాహనాల రాకపోకలకు అవకాశం ఉండదని ప్రయాణికులు చెబుతున్నారు. వంతెన ప్రస్తుతం కొట్టుకుపోవడంతో తాము పండించే పంటలను విక్రయించేందుకు వీలు లేకుండా పోతోందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

లాఠీచార్జి అమానుషం

పాలకొండ రూరల్: వంశధార నిర్వాసితులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని సీఐటీయూ నాయకుడు దావాల రమణారావు ఒక ప్రకటనలో అన్నారు. నిర్వాసితుల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అయితే ప్రభుత్వం వంశధార నిర్వాసితులపై కర్కశంగా వ్యవహరిస్తోందని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



ఆవిష్కరించిన సరస్వతీ దేవి విగ్రహం

కడకెల్ల (వీరఘట్టం): కడకెల్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా హెచ్ఎం లీలాశంకరుడు మాట్లాడుతూ.. సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు సహకరించిన పట్నాన ఈశ్వరరావు, స్వాములు అభినందనీయులన్నారు. వరంగల్ నిట్ ప్రొఫెసర్ ద్వారపురెడ్డి రవిప్రసాద్ సహకారంతో నిర్మించిన తాత్కాలిక వంటగదిని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఉష, ఉపసర్పంచ్ జి.గౌరీశంకర్‌రావు, కంబరవలస హెచ్ఎం గుంట్రెడ్డి రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సారాతో నలుగురి అరెస్ట్

పాలకొండ టౌన్: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం దాడులు నిర్వహించి సారా తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్టు సీఐ టీవీఆర్‌మూర్తి తెలిపారు. సీతంపేట మండలం కుసుమూరులో సారా తరలిస్తున్న గేదెల కామేశ్వరరావు, మెల్లిక నరేష్, ఆరిక శోభన్‌బాబు, బిడ్డిక చిన్నారావులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. దాడుల్లో ఎస్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జింక్ సల్ఫేట్ అందక రైతుల ఆందోళన

భామిని: జింకు సల్ఫేట్‌ను నాలుగు రోజులుగా ఉచితంగా పంపిణీ చేస్తుండడంతో పాసు పుస్తకాలతో ఆధార్ లింక్ కాకపోవడంతో పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.. దీంతో వారంతా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మండలానికి 2,500 బస్తాలు ప్రభుత్వం సరఫరా చేసింది. గతంలో రైతులకు మూడు, నాలుగు బస్తాలు పంపిణీ చేయగా ఈ ఏడాది రైతులకు ఒక్క బస్తా కూడా అందని పరిస్థితి ఏర్పడింది. దీనిపై వ్యవసాయాధికారి మురళీకృష్ణను కలిసి ఉచితంగా జింక్ సల్ఫేట్ అందజేసేటప్పుడు ప్రతి రైతుకు అందించాలని, లేకుంటే మాలాంటి వారి పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. దీంతో మొదటి విడతగా 2,500 ఎకరాలకు మాత్రమే ప్రభుత్వం సరఫరా చేసిందని, రెండో విడత వచ్చిన వెంటనే మిగిలిన రైతులకు అందజేస్తామని చెప్పడంతో వారంతా నిరాశతో వెనుదిరిగారు.



జింక్ సల్ఫేట్ నిమిత్తం తరలివచ్చిన రైతులు

తోటపల్లి కాలువలో పూడికల తొలగింపు

పాలకొండ రూరల్: తోటపల్లి ఎడమ ప్రధాన కాలువలోని పూడికలు గురువారం తొలగించారు. శివారు ప్రాంతాలకు సాగునీరందడం లేదని రైతులు నీటిపారుదలశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వరకాలువ పరిస్థితిని పరిశీలించారు. పూడిక పేరుకుపోవడంతోనే నీరు సక్రమంగా అందడం లేదని గుర్తించి పూడికలను తీసేందుకు చర్యలు చేపట్టారు. డీఈఈ గన్నిరాజు, జేఈ ఉదయ్ భాస్కర్‌రావు తదితరుల ఆధ్వర్యంలో కూలీలతో ఈ పనులు చేపట్టారు. పాలకొండ పట్టణంలో ఏలాం కూడలి మీదుగా వడమ వరకు వెళ్తున్న ప్రధాన కాలువలో స్థానికులు చెత్తాచెదారాలు, ఇతర వ్యర్థాలను వేయడంతోనే కాలువ పూడికలతో నిండిపోయిందని, కాలువల్లో చెత్తా చెదారాలు వేస్తే కఠినంగా వ్యవహరిస్తామని డీఈఈ అన్నారు. శివారు ప్రాంతాలకు సాగునీరందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వారితోపాటు చేబోడుల లక్ష్మీనారాయణ, కుమార్ తదితరులున్నారు.



తోటపల్లి కాలువలో పూడికలను తొలగిస్తున్న దృశ్యం

అగ్రిగోల్డ్ బాధితులకు పరిహారం అందించండి

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

పాలకొండ టౌన్: అగ్రిగోల్డ్‌లో పొదుపుచేసి తీవ్రంగా నష్టపోయిన ఖాతాదారులకు పరిహారం అందజేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇచ్ఛాపురంలో ప్రారంభమైన బస్సు యాత్ర గురువారం పాలకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించేంతవరకూ పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్లు 145 మంది మృతి చెందారన్నారు. వీరికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియో తక్షణమే చెల్లించాలన్నా రు. ఖాతాదారుల నుంచి యాజమాన్యం దోచుకున్న మొత్తం సొమ్మును ప్రభుత్వం వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బుడితి అప్పలనాయుడు, కరణం రామకృష్ణ, వై.రమేష్, బంగారు, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాగేశ్వరరావు తదితరులు

నిర్వాసితులకు పరిహారం అందజేయండి

వీరఘట్టం: వంశధార నిర్వాసితులకు తక్షణమే పరిహారం అందజేయాలని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి వైగేయమూర్తి డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ కూడలిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. చట్ట ప్రకారం పరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడం సమంజసం కాదన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిర్వాసితులపై లాఠీచార్జి చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకుడు కె.సింహాచలం, గిరిజన సంఘం నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీ సుమంత్‌నాయుడు

పాలకొండ రూరల్: మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనుల లక్ష్యాలను చేరుకోవాలని ఎంపీపీ వారాడ లక్ష్మీసుమంత్‌నాయుడు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. సీసీరోడ్లు, శ్మశానవాటికల పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో రాజులు, ఉపాధి ఏపీవో సాగర్ పాల్గొన్నారు.

మినీ గురుకులాల్లో వార్డెన్ పోస్టులకు దరఖాస్తులు

సీతంపేట: మినీ గురుకులాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో హెచ్ఎం కమ్ వార్డెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. కొత్తూరు మండలం కారిగూడ, సీతంపేట బాలికల మినీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. ఇంగ్లీషు మీడియంలో పీజీ డిగ్రీ, బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 24లోగా గురుకులం సెల్‌కు పంపించాలని సూచించారు. అభ్యర్థులకు సెప్టెంబర్ 2న రాతపరీక్ష ఉంటుందన్నారు.

ఏకగ్రీవంగా పీఆర్‌టీయూ కార్యవర్గ ఎన్నిక

పెద్దకోట(ఎల్.ఎన్.పేట): పీఆర్‌టీయూ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం సాయంత్రం పెద్దకోట ప్రాథమిక పాఠశాల ఆవరణలో బొడ్డేపల్లి గోపి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడిగా ఎన్నికైన పి.వి.అప్పలనాయుడు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా బి. సుధాకరరావు, గౌరవాధ్యక్షుడిగా బి.వి.రమణమూర్తి, సహాయ అధ్యక్షుడిగా సిహెచ్.నారాయణమూర్తి, కార్యదర్శులుగా ఎం.అనంతరావు, ఎ.గోవిందరావు, మహిళా అధ్యక్షురాలిగా బి.కళావతమ్మ ప్రధాన కార్యదర్శిగా జి.రోజారాణి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెలర్లు పి.రమణమూర్తి, కె.నారాయణబాబు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పొలం గట్ల తవ్వకం


పనులు పరిశీలిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో పొలాలను చదునుచేసి వాటి చుట్టూ ఉన్న గట్లను తొలగించే పనులు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం పొలాలను చదును చేస్తుండగా పాడలి, దుగ్గుపురం గ్రామాల నిర్వాసితులు అడ్డుకునేందుక ప్రయత్నించిన విషయం తెలిసిందే. ప్రొక్లైనర్ డ్రైవర్‌పై దాడికి దిగడంతో కొంతమంది పోలీసులు ఆపేందుకు వెళ్లారు. ఈ సమయంలో నిర్వాసితులు పోలీసులపై దాడికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు లాఠీచార్జి చేసి పలువురు నిర్వాసితులను అదుపులోకి తీసుకుని వేర్వేరు పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ నేపథ్యంలో గురువారం నిర్వాసితులు ఎవరూ పనులు అడ్డుకునేందుకు సాహసించలేదు. ఉదయం నుంచి పొలాల్లోని వరి నాట్లను యంత్రాలతో అధికారులు దగ్గరుండి చదును చేయించారు. పొలాల మధ్య ఉన్న గట్లను తొలగించారు. ఈ పనులను పాలకొండ ఆర్డీవో రెడ్డి గున్నయ్య, వంశధార ఈఈ సీతారాంనాయుడు, డీఈలు, హిరమండలం తహసీల్దార్ ఎం. కాళీప్రసాదరావు పర్యవేక్షించారు. సుమారు రెండు వేల మంది పోలీసులు ఈ పనుల వద్ద నిరంతరం బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎస్పీ త్రివిక్రమవర్మ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్ ఎం.టి.రాజు పొలం గట్ల తవ్వకం పనులను పరిశీలించారు. అధికారులను పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని చెప్పారు. యంత్రాల సంఖ్య పెంచాలని సూచించారు.

'ఎన్ఐవోఎస్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు'


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మోహన్‌ప్రసాద్

ఎల్.ఎన్.పేట: మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో ఉన్న సాక్షర భారత్ కేంద్రాల్లో ఈ నెల 20వ తేదీ నిర్వహించే ఎన్ఐవోఎస్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట మండలాల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎల్.ఎన్.పేట మండలంలోని 19 పంచాయతీల్లోని 19 కేంద్రాల్లో 1026 మంది వయోజనులు, సరుబుజ్జిలి మండలంలోని 21 కేంద్రాల్లో 1028 మంది ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు సంబందిత సాక్షర భారత్ కేంద్రాల కో-ఆర్డినేటర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణ విధివిధానాలను, వివరాలను సరుబుజ్జిలి మండల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ కె.రాంబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సాక్షర భారత్ ఇన్‌చార్జ్ కో-ఆర్డినేటర్ ఆర్.నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'నిర్వాసితులపై ప్రభుత్వం చిన్నచూపు'


పాలవలస కరుణాకర్‌ను అడ్డుకున్న పోలీసులు

హిరమండలం: వంశధార రిజర్వాయర్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని పాతపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పాలవలస కరుణాకర్ అన్నారు. గురువారం నిర్వాసిత గ్రామాల్లో పర్యటించేందుకు వచ్చిన ఆయనను తలగాం జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, ఆయనకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. బుధవారం జరిగిన సంఘటనలో పాడలి గ్రామంలో తన బంధువులున్నారని, పలకరించేందుకు వెళ్తానని చెప్పినా పోలీసులు అంగీకరించలేదు. డీఎస్పీ అనుమతి ఉంటే తప్ప ఎవరిని గ్రామాల్లోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఆయన వెనుదిరిగారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించకుండా పోలీసులతో దాడులు చేయడం అమానుషమన్నారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించిన తరువాతే పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

గిరిజనులకు చేరువగా వైద్య సేవలు

మెళియాపుట్టి: ఏజెన్సీలోని ప్రజలకు ఇకనుంచి 24 గంటలు వైద్య సేవలు అందనున్నాయి. గిరిజనులకు వైద్యాన్ని మరింత దగ్గర చేయాలనే ఉద్దేశ్యంతో వైద్య శాఖ కసరత్తు చేసింది. ఇందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులందరికీ 24గంటలు వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీంతో సీతంపేట పరిధిలో సుమారు లక్షా 6 వేల మంది గిరిజనులకు 24 గంటలు వైద్యసేవలు అందనున్నాయి. గతంలో ఏజెన్సీ పరిధిలో 27 పీహెచ్‌సీలు ఉండగా, అందులో ఎనిమిదిట్లో మాత్రమే 24 గంటలు వైద్యసేవలు అందేవి. మిగతా ఆరోగ్య కేంద్రాలు సాయంత్రం 5 గంటలకే మూసేయడంతో గిరిజనులు వైద్యసేవలకు ఇబ్బంది పడేవారు. సాయంత్రం సమయాల్లో ప్రమాదాలు జరిగితే ఆరోగ్య కేంద్రాలకు వచ్చేసరికి తాళాలు వేయడంతో ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించే పరిస్థితి ఉండేది. కొండల ప్రాంతం నుంచి రావాలంటే సాయంత్రం అవుతుంది. దీంతో వైద్యసేవలు అందక మృతిచెందిన సంఘటనలు అధికంగా ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలు అన్నింటిలో సిబ్బందిని నియమించి 24 గంటలు వైద్యసేవలు అందించడానికి ముందుకు రావడంతో గిరిజనులకు వైద్యం మరింత దగ్గరకానుంది.

సిబ్బంది లేకే ఇబ్బందులు

ఎనిమిది పీహెచ్‌సీల్లో 24 గంటలు వైద్యసేవలు అందిస్తున్నప్పటికీ సిబ్బంది లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. మెళియాపుట్టిలో 24 గంటలు వైద్యసేవలు అందివ్వడానికి తెరిచి ఉన్నప్పటికీ ప్రమాదాలు జరిగి ఎవరైనా వెళ్తే సిబ్బంది లేక వైద్యం అందక మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. మూడు షిప్ట్‌లకు సంబంధించిన సిబ్బంది ఉండాల్సి ఉన్నప్పటికీ ఒక వైద్యాధికారి, ఒక ఫార్మాసిస్ట్, ఒక స్టాఫ్‌నర్స్ ఉండడంతో వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. ఇకనైనా ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిస్థాయిలో 24 గంటలు వైద్యసేవలు అందించాలంటే సిబ్బందిని నియమించాల్సి ఉందని పలువురు వైద్యాధికారులు తెలుపుతున్నారు.

సమస్యల పరిష్కారానికే రైతు సేవలో...

ఎల్.ఎన్.పేట: రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.అప్పారావు చెప్పారు. మండలంలోని గొట్టిపల్లి, వాడవలస గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గ్రామాలకు వచ్చినపుడు రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను రాతపూర్వకంగా దరఖాస్తు చేయాలన్నారు. సమస్యలను గుర్తించి వెంటనే వాటి పరిష్కారానికి శాఖాపరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ జి.వి. నారాయణమూర్తి, ఆర్ఐలు కె.గోవిందరావు, వై.ఆర్.కె.బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో వికటించిన ఆహారం

● పలువురు విద్యార్థులకు అస్వస్థత ● వైద్య శిబిరం ఏర్పాటు ● పరిశీలించిన అధికారులు


అస్వస్థులైన విద్యార్థులు

పాతపట్నం: మండల పరిధి బైదలాపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆహారం వికటించడంతో పలువురు విద్యార్థులు అస్వస్థులయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజుల విద్యార్థులు ఉదయం పులిహోర, మధ్యాహ్నం బిర్యానీ, బంగాళాదుంప కూర్మ పెట్టారు. రాత్రి అదే మెనూ ఇచ్చారు. బుధవారం ఉదయం కిచిడీ పెట్టారు. అయితే ఉదయం మెనూవే రాత్రి కొనసాగించడం, ఆ మర్నాడు తేలికకా జీర్ణం అయ్యే ఆహారం ఇవ్వకపోవడంతో కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఏటీడబ్ల్యూవో ఎం.వెంకటరావు తెలిపారు. దీంతో బుధవారం రాత్రి విద్యార్థులను బైదలాపురం పీహెచ్‌సీకి తరలించారు. నీరసంగా ఉన్న వారికి సెలైన్ ఎక్కించారు. అస్వస్థులైన వారిలో టి.ఢిల్లేశ్వరరావు(4వతరగతి), సిహెచ్.సింహాచలం(7వ తరగతి), కె.గోపాలరావు(8వతరగతి), 10వ తరగతికి చెందిన సవర వంశి, సిహెచ్.హిమగిరి, డి.గణేష్, చోడంగి సరదారావు తదితరులు ఉన్నారు. గురువారం ఉదయానికి కొంతవరకూ కోలుకున్నారు. అధికారుల వినతిమేరకు బైదలాపురం వైద్యాధికారి జి.దినేష్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి చికిత్స చేశారు. గురువారం ఉదయానికి పీహెచ్‌సీలో గణపతి, నితిన్ చికిత్స పొందుతున్నారు. వసతి గృహానికి వచ్చిన వెంకటరావు విద్యార్థుల పరిస్థితిపై ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయుడు గెంబలి కాంతారావు, వార్డెన్ జె.భాస్కరరావుతో మాట్లాడి ఏం జరిగిందీ ఆరా తీశారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పరిస్థితి అదుపులోనే ఉందని ప్రమాదమేమీలేదని చెప్పారు. పూర్తిస్తాయిలో వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

నిర్వాసితుల కదలికలపై పోలీసుల ఆరా

కొత్తూరు: మండలంలోని నిర్వాసిత గ్రామాల్లో నిర్వాసితుల కదలికలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కృష్ణాపురం, వైఆర్‌పేట, అడవికొత్తూరు, ఇరపాడు, పెద్దమడి, గూనభద్ర గ్రామాల్లో ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ప్యాకేజీ పొందిన నిర్వాసితులు పోరాటాల వైపు మొగ్గ చూపకుండా ఉండేలా ఆయా గ్రామాలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులను కట్టడి చేసేందుకు ఇప్పటికే జాబితాలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. నిర్వాసితుల సంఘ నాయకులు ఎక్కడెక్కడికి వెళ్తున్నారు అనే దానిపై నిఘా వేసినట్లు సమాచారం. ఇప్పటికే వైఆర్‌పేట గ్రామానికి చెందిన ముగ్గురు నాయకులను గృహనిర్భంధం చేసినట్లు తెలిసింది.

సమాచారమ్

నేడు పూర్వ విద్యార్థులతో స్వచ్ఛ భారత్

పాతపట్నం: స్ఫూర్తి కార్యక్రమం పేరుతో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులతో శుక్రవారం స్వచ్ఛ భారత్ నిర్వహిస్తున్నట్లు పైల బాబ్జి చెప్పారు. ఈ సందర్భంగా ఉదయం స్థానిక జడ్పీ అతిథి గృహం నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం వరకూ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేశామని, ఇందులో అంతా పాల్గొవాలని కోరారు.

నేడు కొమ్ముమలసలో రైతు సేవలో...

ఎల్.ఎన్.పేట: మండలంలోని దబ్బపాడు, కొమ్ముమలస గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుల భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి దరఖాస్తు రూపంలో తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

21 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

హిరమండలం: ఈనెల 21 నుంచి మూడు రోజులు టెలికాన్ఫరెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఈవో రాంబాబు తెలిపారు. 21, 22 తేదీల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపైన, 23న ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఈ శిక్షణకు ఉపాధ్యాయులంతా హాజరుకావాలని సూచించారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: నేనే రాజు నేనే మంత్రి

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

తహసీల్దార్‌గా సురేష్ బాధ్యతల స్వీకరణ

సంతకవిటి: తహసీల్దార్‌గా నియమితులైన గార సురేష్ గురువారం విధుల్లో చేరారు. ఆయనను డిప్యూటీ తహసీల్దారు యూకే గౌడ్, ఆర్ఐ రుద్రప్రసాద్, సర్వేయర్ భాస్కరరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. మండలంలో రెవెన్యూ పాలనను పారదర్శకంగా నిర్వహించి చూపిస్తానన్నారు. రైతులు, విద్యార్థులు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పనుల్లో సిబ్బంది జాప్యం చేసినా నేరుగా తనను సంప్రదించాలని కోరారు.


తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సిబ్బంది

22న చలో విజయవాడ


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజాంఅర్బన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి సీహెచ్ రామ్మూర్తినాయుడు కోరారు. నగరపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం గోడ పత్రికను ఆవిష్కరించారు. గత నెలలో మున్సిపల్ కార్మికులు నిర్వహించిన మూడు రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందని విమర్శించారు. కార్మికులందరికి గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు శ్రీను, రాజేష్, శంకరరావు, కృష్ణ, గురువులు, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద ఉత్పత్తికేంద్రాలపై అవగాహన


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

రాజాంరూరల్: చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై పూర్తిగా అవగాహన చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ కె.హేమసుందరరావు, రిసోర్సుపర్సన్ ఎం.చంటిబాబు అన్నారు. గురువారం పొగిరి చెత్త సంపద కేంద్రంలో సంతకవిటి, జి సిగడాం, రేగిడి మండలాల పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను వినియోగించి ఎరువుగా తయారు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. అన్ని పంచాయతీల్లో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జడ్డు విష్ణుమూర్తి, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి, ఎంపీటీసీ సభ్యుడు సుమల జగన్మోహనరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా తులసీదాస్ జయంతి


తులసీదాస్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రిన్సిపాల్

రాజాంఅర్బన్: ప్రముఖ హిందీ కవి, రామచరిత మానస్ గ్రంథ రచయిత గోస్వామి తులసీదాస్ జయంతిని జీసీఎస్ఆర్ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఏ నాయుడు తులసీదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తులసీదాస్ మొదట భార్యా విధేయుడని, భార్య ప్రేమకు వెంపర్లాడుతూ దాసానుదాసుడిగా ఉండేవాడని, ఆమె ప్రబోధంతో పరివర్తన చెందిన రామభక్తుడై మహాకవిగా గుర్తింపు పొంది రామాయణాన్ని (రామచరిత మానస) హిందీలో రాశారన్నారు. మనిషి తెలిసో, తెలియకో తప్పులు చేసినప్పటికీ మానసిక పరివర్తన చెందాలని, అలాంటప్పుడే ఉన్నతంగా గుర్తింపు పొందుతారన్నారు. ఈ సందర్భంగా తులసీదాస్ జీవితచరిత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.పురుషోత్తమరావు, హిందీ ఉపన్యాసకులు మజ్జి వనిత, నంది అవార్డు గ్రహీత తురంగి విశ్వనాథం, అప్పన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి

రేగిడి: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకుడు అబ్దుల్‌రహీం అన్నారు. గురువారం మండల కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో ఎంవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'మీ సేవ' ద్వారానే పాస్ పుస్తకాల జారీ




వంగర, రాజాం, రేగిడి మండలాల్లో వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్లు

కొండంపేట (రాజాంరూరల్): రైతులు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న గంటల్లోనే పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వై.శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కొండం పేట, గోపాలపురాల్లో 'రైతుసేవలో రెవెన్యూ శాఖ' గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగి కాలాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని, రైతుల ముంగిటే అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా 36 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీకాంత్, వీఆర్వో సాయి తదితరులు పాల్గొన్నారు.


సంతకవిటి: గ్రామసభ నిర్వహిస్తున్నతహసీల్దార్

తలగాం(వంగర): రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి తహసీల్దార్ బి.గోవిందరావు కోరారు. గురువారం తలగాంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో రైతులకు భూములు ఉన్నప్పటికీ కంప్యూటర్ అడంగల్ రావడం లేదని, ఖరీఫ్ సమయం ముగుస్తున్న నేపథ్యంలో బ్యాంకుల నుంచి రుణాలు రాక ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వ్యక్తిగతంగా దరఖాస్తులు చేయాలని, రెండు రోజుల్లోగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

దీంతో 280 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాలకవివలస (రేగిడి): భూ సమస్యల పరిష్కారానికి 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' కార్యక్రమం చక్కటి వేదిక అని తహసీల్దార్ బి.సూరమ్మ, ఏవో మధుసూదనరావు అన్నారు. పనసలవలస, బాలకవివలస, మునకలవలస, కొర్లవలస గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు భూ సమస్యలపై 64 వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ కంబాల శ్రీవిద్య, వీఆర్ఏలు పాల్గొన్నారు.

వాసుదేవపట్నం (సంతకవిటి): రైతుల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురేష్ అన్నారు. వాసుదేవపట్నం, తమరాం, మేడమర్తి గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 50 వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి రమణమ్మ, డీటీ యూకే గౌడ్, వీఆర్ఏ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోస్సారి...

● కూరుకుపోతున్న గండి ప్రాంతం

కేఆర్‌పురం(సంతకవిటి): కేఆర్‌పురం సమీపంలో నాగావళి నది గట్టును ఆనుకొని గండి మళ్లీ కుంగుతుండడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గతంలో హుద్‌హుద్ తుఫాన్ సమయంలో ఇదే ప్రాంతంలో గండి పడగా.. గత నెలలో వచ్చిన వరద ఉధృతికి మరోసారి గండి పడడంతో ఆందోళనకు గురిచేసింది. ఇదే విషయమై అప్పట్లో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో కలెక్టర్ ధనుంజయరెడ్డి స్పందించి గండి స్థలాన్ని పరిశీలించి రూ.10 లక్షలు మంజూరు చేశారు. తక్షణం గండి పూడ్చాలని ప్రత్యేక కట్టడాల ఈఈ ప్రదీప్‌ను ఆదేశించారు. ఈ మేరకు 3వేల ఇసుక బస్తాలు, మట్టితో గండిని తాత్కాలికంగా పూడ్చారు. అయితే ఇటీవల వచ్చిన కొద్దిపాటి వరదకు గండి పూడ్చిన ప్రదేశంలో కొంతమేర మట్టి కుంగిపోయి లోపలకు వెళ్లిపోయిన విషయం తెలుసుకున్న తహసీల్దారు సురేష్ అక్కడకు చేరుకొని పరిశీలించారు. డీఈ నగేష్‌తో మాట్లాడుతూ.. తక్షణం ఈ గండి వద్ద పడ్డ ఇబ్బందులను తొలగించాలని లేకుంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వైస్ ఎంపీపీ గండ్రేటి కేసరి అక్కడకు చేరుకొని జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.


కుంగిపోయిన గండిని పరిశీలిస్తున్న తహసీల్దార్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు వచ్చినందున నాగావళి నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సురేష్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పరీవాహక గ్రామాలైన కేఆర్‌పురం, రంగారాయపురం, తమరాం, పీజేపేట, హొంజరాం, చిత్తారిపురం తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. నారాయణపురం ఆనకట్ట వద్ద పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాత్రి వేళల్లో వీఆర్వోలు, వీఆర్ఏలను ఆయా గ్రామాల్లో విధుల కోసం నియమించామని, వారు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తమకు అందిస్తారన్నారు. ఆయన వెంట డీటీ యూకే గౌడ్, వీఆర్వోలు ఉన్నారు.

'వయోజన' పరీక్షకు 13,361 మంది అర్హులు

రేగిడి: సాక్షర భారత్ కేంద్రాల్లో ఈనెల 20న నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక అక్షరాస్యత (ఎన్ఐవోఎస్) పరీక్షకు 13,361 మంది అర్హులుగా గుర్తించామని పాలకొండ డివిజన్ వయోజన విద్య పర్యవేక్షకుడు టంకాల వైకుంఠరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ సీహెచ్ పద్మ ఆధ్వర్యంలో గ్రామ కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో 379 గ్రామపంచాయతీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. కేంద్రాలను రెండు పూటలా తెరవాలన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్‌రహీం, ఎంపీడీవో బాసూరి శంకరరావు గోడ పత్రికను విడుదల చేశారు. మండల నాయకులు చిన పట్టాభిరామారావు దొర, కె.మహేశ్వరరావు, ఎవర్న అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీ కార్యాలయం ప్రారంభం

రేగిడి: మండల కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన మండల రిసోర్సు కార్యాలయాన్ని వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్‌రహీం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్సీని అన్ని హంగులతో నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం డిజిటల్ విద్యావిధానం అమలు చేయడంతో ఉపాధ్యాయులంతా విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాసూరి శంకరరావు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, డీటీ సూరి నర్సింహమూర్తి, ఏపీటీఎఫ్, యూటీఎఫ్, టీఎన్‌యూఎస్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ రమణ, వైకుంఠరావు, పాలూరి రామకృష్ణ, చింతా శ్రీధర్, దన్నాన రామారావు తదితరులు పాల్గొన్నారు.


భవనాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ, మండల ప్రత్యేకాధికారి

'కశ్యప' పథకానికి దరఖాస్తు చేసుకోండి

రాజాంరూరల్: ప్రభుత్వం బ్రాహ్మణ వృద్ధులు, వికలాంగులకు ప్రయోజనం కల్పించే 'కశ్యప' పింఛను పథకం ప్రవేశపెట్టిందని, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ కేవీఎస్‌కేజే శర్మ, క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ కె.తిరుమలేశ్వరరావు కోరారు. 60 ఏళ్లు నిండిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9246676910 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. పథకం మంజూరుకు కృషి చేసిన ఛైర్మన్ ఆనంద సూర్యకు ధన్యవాదాలు తెలిపారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రసాద్



బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్

వంగర: ఎంపీడీవోగా ఎన్టీవీ ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి ఎంపీడీవో రామారావు రిలీవ్ కాకపోవడం, ఇక్కడికి బదిలీపై జడ్పీ నుంచి రావాల్సిన పద్మజ రాకపోవడంతో ప్రజలుపడుతున్న ఇబ్బందులను 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన సంగతి తెలిసిందే.. దీంతో అధికారులు స్పందించి ఇక్కడ సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రసాద్‌కు ఎఫ్ఏసీగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

రాజాంఅర్బన్: ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రమేష్‌కుమార్, బి.తిరుపతిరావు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరావు, పాత్రికేయులు కేవీఎస్‌కేజేశర్మ, సత్యంనాయుడు, యు.జగదీశ్వరరావు, యు.నీలకంఠేశ్వర యాదవ్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల లక్ష్య సాధన ఇలాగేనా?

- **అవగాహన కల్పించడంలో విఫలం**
- **అధికారులపై జడ్పీ సీఈవో ఆగ్రహం**

వంగర: గ్రామాల్లోని ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చినా ప్రజలకు అవగాహన కలిగించడంలో, నిర్మాణాలు చేపట్టడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జడ్పీ సీఈవో బి.నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓడీఎఫ్ గ్రామాల ఎంపికతోపాటు అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని గతంలో ఆదేశించినా నిర్లక్ష్యం వహించడం వల్లే లక్ష్యాలు పూర్తి కాలేదని మండిపడ్డారు. మండలంలో 30 వేల మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉన్నా వందల సంఖ్యల్లో పూర్తి చేసినట్లు ఎంపీడీవో, ఉపాధి, ఐకేపీ కార్యాలయాల సిబ్బంది తెలపడంపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. వెంటనే లక్ష్యాల సాధనకు కృషి చేయాలని లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. 13, 14, జనరల్ ఫండ్ నిధులు ఉపయోగించి అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు



అధికారులతో మాట్లాడుతున్న సీఈవో నగేష్

చేపట్టాలని సూచించినా కొన్ని గ్రామాల నుంచి విమర్శలు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించిన మీదట పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం బయటపడితే చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఓడీఎఫ్ గ్రామాల్లో లబ్ధిదారులకు చెల్లింపులపై ఏపీఎం రజని, ఎంపీడీవో రామారావులను ప్రశ్నించా రు. వెంటనే సమాధానం చెప్పలేకపోవడంతో ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణం లబ్ధిదారులకు అడ్వాన్స్ రూపేనా నగదు అందజేసి పనులు వేగవంత మయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ సిబ్బందికి ఆదేశించారు. పది రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'మంత్రి వ్యాఖ్యలు అనుచితం'

సంతకవిటి: దళితులపై రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీ దళిత మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు జరజాన సింహాచలం అన్నారు. గురువారం ఆయన సంతకవిటిలో విలేఖరులతో మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం నిమిత్తం వెళ్లిన మంత్రి దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, వాటిని వెనుక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చట్టాలపై అవగాహనకు చర్యలు



మాట్లాడుతున్న శ్రీవాణి

రాజాంరూరల్: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి అన్నారు. గురువారం జీసీఎస్ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం 15 చట్టాలు అమలు చేసిందని వాటిపై పూర్తిగా అవగాహన చేసుకుంటే మంచి భవిష్యత్ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ కేవీఏ నాయుడు, రాజాం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కె.వసుంధరాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ఖాళీల భర్తీకి చర్యలు



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రాజాంరూరల్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఫిట్టర్, డీజిల్ మెకానిక్, కోపా (కంప్యూటర్), మెకానికల్ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్లను గురువారం ప్రిన్సిపాల్ కె.నర్సింహులు ఆధ్వర్యంలో భర్తీకి చర్యలు చేపట్టారు. 95 ఖాళీ లు ఉండగా 105 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించి ధ్రువ పత్రాలు పరిశీలించారు. కోపా 43, మెకానికల్ 25, ఫిట్టర్ 10, డీజిల్ మెకానికల్ సివిల్ 17 ఖాళీలను భర్తీచేశారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ ఎస్వీ రమణ, ఏటీవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఆదిత్యుడికి క్షీరాభిషేకం

అరసవల్లి: ప్రత్యక్ష దైవం ఆరోగ్యప్రదాత సూర్యనారాయణ స్వామివారికి గురువారం ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. వేకువజామున నాలుగు గంటల నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకించారు. అభిషేకానంతరం స్వామివారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సింహా సంక్రమణం సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించినట్లు ఆలయ వంశపారంపర్య అర్చకుడు ఇప్పలి రాజేశ్వర కాష్యప(నగేష్‌శర్మ) తెలిపారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో నరకయాతన



అధ్వానంగా విశాఖ-బి కాలనీ పరిసరాలు

వరమో...శాపమో అర్థంకాని అయోమయం
పంచాయతీలకు, కార్పొరేషన్‌కు మధ్య సమిధలు
కార్పొరేషన్‌లో విలీనంపై ప్రతిష్టంభన
మౌలిక వసతులు, నీటికోసం అల్లాడుతున్న జనం

(శ్రీకాకుళం సిటీ)

'కంటికి కనిపించని శత్రువుతో బయటకు కనిపించి యుద్ధం చేస్తున్నా' ఇది ప్రముఖ హీరో పవన్‌కల్యాణ్ నటించిన అత్తారింటికి దారేది సినిమాలో ఎంతో పాపులర్ డైలాగ్ ఇది. ఈ డైలాగ్ శ్రీకాకుళం నగరం సమీపంలోని కొన్నివేల కుటుంబాలకు అతికినట్టు సరిపోతుంది. వారంతా రోజూ తమ సమస్యల పరిష్కారానికి యుద్ధం చేస్తునే ఉన్నారు. అయితే... ఎవరితో తమ బాధను పంచుకోవాలో తెలియని దయనీయ స్థితి. జిల్లా కేంద్రంగా శ్రీకాకుళం నగరానికి ఆనుకుని ఉండడం తమకు వరమా...శాపమా అన్నది వారిని మదిలో తొలిచేస్తున్న సందేహం. నగరంలో విలీనం కాలేదు. వారితో మాకేం పని అని కార్పొరేషన్ యంత్రాంగం ఒకవైపు తేల్చి చెబుతోంది. వారంతా నగరానికి ఆనుకునే ఉన్నారు.. పంచాయతీల్లో పేరుకు మాత్రమే ఉంటున్నారు.. మాకేంటీ అంటూ.. పంచాయతీల పాలకవర్గాలు చేతులెత్తేస్తున్నాయి. దీంతో శివారు కాలనీ వాసులు రెండువైపుల నుంచీ నిరాదరణ ఎదుర్కొంటున్నారు. శ్రీకాకుళం నగరానికి చేరువలో ఉన్న చాపురం, కిల్లిపాలేం, పాత్రుని వలస, ఖాజీపేట పంచాయతీల పరిస్థితి ఇది. ఈ పంచాయతీల పరిధిలోని విశాఖ-ఏ, విశాఖ-బీ, తిలక్‌నగర్, వంశధార నగర్, ఇందిరానగర్ తదితర కాలనీల్లో వేల సంఖ్యలో ఇళ్లు ఉన్నాయి. ఈ పంచాయతీల పరిధిలోని గృహనిర్మాణాల సంఖ్య పెరుగుతోంది. బహుళ అంతస్తుల భవనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. పేరుకు గ్రామీణ ప్రాంతాలైనా నగరంలో కలిసినట్టుండే ఇక్కడ ఎక్కువ నివసించేది ఉద్యోగులు, వ్యాపారులు. అంతా నగర వాతావరణమే. కానీ ఈ ప్రాంతాలన్నీ గ్రామీణ మండలంలోని వివిధ పంచాయతీల పరిధిలోకి రావడం వల్ల కార్పొరేషన్ ద్వారా అందే సౌకర్యాలకు దూరమవుతున్నారు.



శివారు కాలనీలో ఇలా..

నిలిచిపోయిన విలీన ప్రక్రియ

శ్రీకాకుళం కార్పొరేషన్‌లో పలు పంచాయతీలు విలీనం చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. అందుకు ససేమిరా అంటూ అక్కడ జనం ఎప్పటినుంచో పోరాటం చేస్తున్నారు. ఈ సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉంది. దీంతో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఇటీవల కాలనీలన్నీ ఏకతాటిపైకి వచ్చి శ్రీకాకుళంలో తమను విలీనం చేసే విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న తరుణంలో విలీనం తథ్యం అని భావించారు. కానీ.. కార్పొరేషన్ యంత్రాంగం ఇప్పటికే వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయడం... వాటిలో ఈ కాలనీల ప్రస్తావన లేకపోవడంతో వీరి ఆశలు ఆవిరయ్యాయి. కాలనీలు విలీనమైతే ఇటు కార్పొరేషన్‌కు, అటు వేలాదిగా నివసిస్తున్న కాలనీ ప్రజలకు ఉభయతారకంగా ఉంటుంది. ప్రజలకు కార్పొరేషన్ ద్వారా మౌలిక సదుపాయాలు అందుబాటులో వస్తాయి. ఇక కార్పొరేషన్‌కు కాలనీల విలీనం పన్నుల రూపంలో అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది.

మౌలిక సదుపాయాలకు దూరంగా..

శివారు కాలనీలు మౌలిక సదుపాయాలకు ఉన్నాయి. సరైన రహదారి సౌకర్యం లేదు. ఇంకా చాలాచోట్ల మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. కాలనీల్లో వీధి కొళాయిలు, బోర్లు సైతం లేవు. ఇళ్లల్లో మోటార్లు లేని వారు ఇరుగు పొరుగు వారిపై ఆధారపడుతు న్నారు. ఇక్కడ సమస్యలను ఆయా పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోవడం లేదు.

తాగునీటి సమస్య ఉగ్రరూపం...

లక్షా నలభై వేల జనాభా... 31 వేల కుటుంబాలు ఉన్న శ్రీకాకుళం కార్పొరేషన్‌లో తాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ.7కోట్లతో రెండు రిజర్వాయర్లు నిర్మించారు. వీటి ద్వారా ప్రతి రోజూ లక్షల లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు. ప్రతి రోజూ ఆదివారంపేట ప్రధాన నీటి సరఫరా కేంద్రం నుంచి ఈ రెండు రిజర్వాయర్లకు నీటి సరఫరా చేసి వాటి ద్వారా వ్యక్తిగత కొళాయిలకు రెండు పూటలా మొత్తం మూడు గంటల పాటు నీటి సరఫరా అందిస్తున్నారు. కానీ.. కొళాయిలకు మోటార్లు అమర్చుకుని అక్రమంగా తోడేయడం వల్ల ప్రస్తుత వేసవిలో నీటి సమస్యలు తలెత్తాయి. కార్పొరేషన్ పరిధిలోరి ప్రజలకే నీటి సరఫరాను పూర్తిస్థాయిలో అందించలేక పోతున్నప్పుడు... ఇక తమకు సంబంధం లేని పంచాయతీల్లోని కాలనీలకు ఎలా సరఫరా అందించగలమని కార్పొరేషన్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

కార్పొరేషన్‌పై ఆర్థికభారం

శివారు కాలనీల వల్ల కార్పొరేషన్‌కు ఆర్థిక భారం పడుతోంది. తాగునీటి సరఫరాకు సంబంధించి పైప్‌లైన్ల నిర్వహణ, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు, క్లోరినేషన్ కోసం కార్పొరేషన్‌తో పాటు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. గ్రామీణ మండలం పెదపాడుకు నీటి సరఫరా కోసం గతంలో రూ.60 లక్షలు నగరపాలక సంస్థ ఖర్చు చేసింది. పైప్‌లైన్లు వేసింది. ప్రస్తుతం పెద్దపాడు ప్రత్యేక పంచాయతీగా ప్రభుత్వం ప్రకటించడంతో నగరపాలక సంస్థతో సంబంధం తెగింది. పలు కాలనీల నుంచి నీటి పన్ను కార్పొరేషన్‌కు రెండేళ్లుగా చెల్లించడం లేదని అధికారులు చెబుతున్నారు.

ప్రతిపాదనలు కోరాం..

శ్రీకాకుళం నగర పరిసరాల్లోని పంచాయతీల విలీనానికి సంబంధించి ఆయా పంచాయతీ పాలక వర్గాల నుంచి ప్రతిపాదనలు ఇప్పటికే అడిగాం. అక్కడి నుంచి సమాధానం రావాల్సి ఉందన్నారు. శ్రీకాకుళం ప్రస్తుతం నగర పాలక సంస్థగా అవతరించినందున శ్రీకాకుళంలో అంతర్భాగంగా కలిసిపోయిన రూరల్ మండల కాలనీలు విలీనం చేసే విషయం ప్రభుత్వం పరిదిలోనే ఉంది.

-బి.కోటేశ్వరరావు
జిల్లా పంచాయతీ అధికారి

రైతు బజారులో యథేచ్ఛగా పశువుల సంచారం



పాతశ్రీకాకుళం: రైతుబజార్‌లో పశువుల సంచారం యథేచ్ఛగా కొనసాగుతోంది. కుళ్లిన ఆకు కూరలు, కూరగాయాలు తినడానికి పశువులు రైతు బజారులోకి చొరబడుతున్నాయి. అటు రైతుబజారు సిబ్బంది గానీ.. వర్తకులు గానీ పట్టించుకునే పరిస్థితి ఇక్కడ లేదు. దీంతో కూరగాయాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారంతా అవస్థలు పడాల్సి వస్తోంది. కొనుగోలుదారుల సంచులసైతం పశువులు ఈడ్చుకువెళ్లే ఘటనలు సర్వసాధారణంగా మారాయి. పశువులు సంచరించకుండా నిలువరించాల్సిన సిబ్బంది అదేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో కొనుగోలు దారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పలువుల సంచారం అరికట్టాల్సి ఉంది.

← రైతుబజారులోని స్టాల్స్ ఎదుట పశువులు

'జీవో 64 రద్దుకు చర్యలు తీసుకోండి'



ఎంపీకి సమస్య వివరిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ: వ్యవసాయ విద్యార్థులకు ఇబ్బందులకు గురిచేసే జీవో నెంబర్ 64 రద్దుచేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నైరా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు. ఈమేరకు గురువారం ఎంపీని ప్రజా సదన్‌లో విద్యార్థులు కలిసి సమస్యలు వివరించారు. జీవోలో పొందుపరిచిన అంశాలు తమకు ఇబ్బందికరంగా ఉన్నందున న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీనిచ్చారు.

ఇండియన్ బ్యాంక్‌లో వైద్య శిబిరం



శిబిరంలో బ్యాంకర్లతో పాటు వైద్యులు

శ్రీకాకుళం సిటీ: ఇండియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని గురువారం శ్రీకాకుళం శాఖలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటైంది. శిబిరంలో సింధూర ఆసుపత్రి వైద్యులు సేవలందించారు. శిబిరాన్ని బ్యాంక్ మేనేజర్ కేవీవీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్యశిబిరం సామాజిక సేవలో భాగంగా నిర్వహిస్తున్నామని వివరించారు. దీన్ని ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. శిబిరం నిర్వహించేందుకు ముందుకు వచ్చిన సింధూర ఆసుపత్రి అధినేత డా. పీబీ కామేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. శిబిరంలో సింధూర వైద్యులు డా. ఎస్.రవికుమార్, డా. వి.మన్మథరావు, డా. దేవిప్రసాద్ రోగులకు చికిత్సలు నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ అధికారులు సాంబమూర్తి, శాస్త్రి, వెంకటేశ్వరరావు, సిబ్బంది బాషా, ప్రభాకరరావు, శంకరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా ఎం.శ్రీనివాసరావు వ్యవహరించారు.

మహిళలకు వర్మీ కంపోస్టు యూనిట్లు



గ్రామైక్య సంఘాలతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ

తండేంవలస (శ్రీకాకుళం రూరల్): తండేంవలస సమీపంలోని నగరపాలక సంస్థ కంపోస్టుయార్డులో వర్మీ కంపోస్టు యూనిట్ల బాధ్యతలను గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు నిర్వహించాలి. తద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని డీఆర్‌డీఏ పీడీ కిశోర్‌కుమార్ ఆకాంక్షించారు. ఈమేరకు గురువారం తండేంవలసలో డంపింగ్‌యార్డులోని చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారు చేయడం వల్ల గ్రామైక్య సంఘాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతాడ అర్జునరావు, ఎంపీటీసీ సభ్యుడు అంబటి వైకుంఠం తదితరులు పీడీతో మాట్లాడారు. నగరపాలక సంస్థ కంపోస్టుయార్డు వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ప్రజల్లో వ్యతిరేకత ఉందనీ.. అందువల్ల ఇక్కడ వర్మీకంపోస్టు యూనిట్లను నిర్వహించలేమని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో ఏసీ రాజ్‌కుమార్, డీపీఎం చిరంజీవులు, ఏపీఎం త్రినాథమ్మ, సీసీలు , గ్రామెక్య సంఘాల సభ్యులు ఉన్నారు.



'రుణాలను సద్వినియోగం చేసుకోండి'

డేఅండ్‌నైట్ జంక్షన్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 2017-18 ఆర్థిక సంవత్సరానికి మంజూరు చేసిన రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని లోన్స్ కమిటీ సభ్యులు ఎస్సీ రమణమాదిగ అన్నారు. ఈమేరకు గురువారంటీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 139 యూనిట్లు మంజూరు చేస్తే , ఈ ఏడాది 504 యూనిట్లు మంజూరు చేశామని వివరించారు.

వృద్ధులకు ఉచిత న్యాయసహాయం



వృద్ధులతో మాట్లాడుతున్న కార్యదర్శి శ్యామలాదేవి

శ్రీకాకుళం లీగల్ : వృద్ధులకు ఉచితంగా న్యాయసహాయాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందజేస్తోందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి స్పష్టం చేశారు. నగరంలోని ప్రశాంతి వృద్ధజనాశ్రమాన్ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వృద్ధుల సంక్షేమం కోసం పలు చట్టాలున్నాయని వివరించారు. వృద్ధులకు చట్టపరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని 78 మంది వృద్ధులకు అందుతున్న సదుపాయాలు, సేవలపై ఆరా తీశారు. వృద్ధుల కోసం గతనెలలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశామని.. వైద్యులు అందుబాటులో ఉంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల నూతన కార్యవర్గం

డేఅండ్‌నైట్ జంక్షన్ : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యకార్యాచరణ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా నూతన వర్గాన్ని ఎన్నుకున్నామని ఛైర్మన్ గణపతిరావు, కో-కన్వీనర్ సీహెచ్‌వీ చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ... పొరుగు రాష్ట్రం తెలంగాణాలో 3వ పార్టీ విధానాన్ని రద్దు చేసిన సందర్భంగా... ఆంధ్రప్రదేశ్‌లోనూ అదేవిధంగా 3వ పార్టీ విధానాన్ని రద్దు చేస్తూ దశలవారీగా క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ... విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు దశలవారీ కార్యాచరణ చేయుటకు శ్రీకారం చుట్టారు. అలాగే... ఈనెల 21న విశాఖలోని ఈపీడీసీఎల్ పీఎండీ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి పెద్దసంఖ్యలో కార్మికులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ దంపతులు

పాతశ్రీకాకుళం : స్థానిక పాలకొండ రోడ్డు పెద్దరెల్లివీధిలోని శ్రీరామ మందిర పునఃప్రారంభోత్సవం, శ్రీరామ పట్టాభిషేక చిత్రపటావిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో అర్చకు లు తెన్నేటి విక్రమ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి విఘ్నేశ్వరపూజ, పంచగవ్య ప్రాసన, దీక్షాకక్షాధారణ, అంకురార్పణ, ఇంద్రాది దేవ తా మంటపారాధనలు, అగ్ని ప్రతిష్ఠ, నీరా జం, మహాదాశీర్వచనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7:10 నిమిషాలకు దీక్షా రక్ష విసర్జన కార్యక్రమం, పూర్ణహతి, శ్రీరామపట్టాభిషేక చిత్రపటాన్ని ఆవిష్కరించే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పండిత సత్కారం కార్యక్రమాలు ముగించారు.

ప్రముఖులు హాజరు...

శ్రీరామపట్టాభిషేక చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు ధర్మాన ప్రసాదరావు, స్వాభిమాన్ ట్రస్టు కన్వీనర్ శ్రీనివాసానందశర్మ పాల్గొన్నారు.

'తప్పుడు ధ్రువపత్రాలపై చర్య తీసుకోండి'

కలెక్టరేట్: జిల్లాలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌లో కొందరు ఉపాధ్యాయులు తప్పుడు వైద్య ధ్రువపత్రాలు సమర్పించడంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు ప్రధానకార్యదర్శి, చౌదరి రవీంద్ర గురువారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. తల్లి, తండ్రి, భర్త, భార్యల పేరుతో వివిధ వ్యాధులతో బాధపడుతున్నట్లు తప్పుడు ధ్రువపత్రాలను సమర్పిం చారని పేర్కొన్నారు. దీంతో బదిలీల్లో కొంతమంది ఉపాధ్యాయులు అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు అమలులేయడంలో జిల్లా విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బదిలీవిధానంలో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఇష్టారాజ్యంగా అధికారులు వ్యవహరించడంపై విచారణ చేసి చర్యలు చేపట్టాలని కోరారు.

'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి'

శ్రీకాకుళం సిటీ: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజంట్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జీపుయాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక సీపీఐ కార్యాలయం క్రాంతి భవన్‌లో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చిలో అమరావతి అగ్రిగోల్డ్ బాధితులు నిరాహారదీక్షలు ప్రభుత్వంలో చలనం తెచ్చాయన్నారు. అదే విధంగా అసెంబ్లీలో ఈ విషయం చర్చకు రావడంతో వందరోజుల్లో బాధితులకు తగిన న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. వందరోజుల్లో అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి చిన్నచిన్న ఖాతాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని హామీనిచ్చి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మరో వైపు అగ్రిగోల్డ్ యాజమాన్యం ఆస్తులను వేలం వేయకుండా ఉండేందుకు అన్ని రకాలుగా అడ్డుపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే ముఖ్యమంత్రి అగ్రిగోల్డ్ బాధితులకు రూ. 500 కోట్ల మంజూరు చేసి బాధితుల్లో ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని, ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితుల్లో ఆత్మవిశ్వాసం నింపడంతోపాటు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు జీపు యాత్రను చేపట్టామన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, రాష్ట్ర మహిళ కార్యదర్శి విమల తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేవీ సత్యనారాయణమూర్తి

బ్యాంక్ సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

శ్రీకాకుళం సిటీ: బ్యాంకు ఉద్యోగుల సమ్మె పోస్టర్‌ను గురువారం యూఎఫ్‌బీయూ కన్వీనర్ రమణ తదితరులు శ్రీకాకుళం స్టేట్‌బ్యాంక్ ప్రధానకార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ... ఈమేరకు ఈనెల 22న సమ్మె చేపట్టనున్నట్లు వివరించారు. బ్యాంకులను ప్రైవేటీకరించవద్దని, రానిబాకీలు వసూలు చేయడానికి పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, బ్యాంకు చార్జీలను తగ్గించాలనే తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కార్యదర్శి బి.శ్రీనివాసులు, కె.మోహనరావు, బీఈఎఫ్ఐ నాయకులు శ్రీనివాసరావు, ఏఐబీఈఏ ప్రతినిధులు సూర్యనారాయణ, గణపతిరావు, శ్రీలక్ష్మి, శాంతకుమారి, అధికారుల సంఘ ప్రతినిధులు రాజేష్‌బాబు, బాబా శ్రీనివాస్, జగదీశ్వరి, ఎన్ఎంకే రాజు, బి.వెంకటేశ్వరరావు, వీఎస్ఆర్ సౌమ్య, జి.కరుణ ఉన్నారు.

అమ్మవారి ఆలయంలో చోరీ



అమ్మవారి ఆలయం.. ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

శ్రీకాకుళం క్రైం: శ్రీకాకుళం నగరంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రెడ్డిక వీధిలోని విజయదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. అమ్మ వారికి అలంకరించిన వెండి కిరీటం, వడ్డాణం, ఖడ్గం, ఛత్రం, బంగారు శతమానం ఇతర పూజా సామగ్రి చోరీకి గురయ్యాయి. బుధవారం రాత్రి ఆలయ పూజారి ఎప్పటిలాగే ఆలయాన్ని మూసి వెళ్లిపో యారు. గురువారం ఉదయం ఆల యాన్ని తెరవడానికి వచ్చేసరికి తా ళం, గ్రిల్స్ తొలగించి ఉండడాన్ని గమనించిన పూజారి, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శ్రీకాకుళం డీఎస్పీ భార్గవరావు నాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజేష్ రెడ్డి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు



సింగుపురంలో పశువైద్యశాలకు వెళ్లేదారి



పీహెచ్‌సీ వెళ్లే రహదారి దుస్థితి

శ్రీకాకుళం మండలంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారులపై రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామీణ రహదారులలో పాటు అనేక గ్రామాలకు వైద్యసేవలు అందించే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సైతం వెళ్లేందుకు సరైన రహదారి లేదు దీంతో రోగులు అవస లు పడుతున్నారు. మేజర్ పంచాయతీ సింగుపురంలోని పశువైద్యశాలకు వెళ్లాలంటే బురదలోంచి ప్రయాణం చేసి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయం పలుమార్లు ప్రజాప్రతినిధులకు తెలియజేసినా పట్టించుకునే నాథులే కరువయ్యారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. -శ్రీకాకుళం రూరల్



గ్రామీణ రహదారి ఇలా..



పైపులైన్ పనుల ప్రారంభం

కళింగపట్నం(గార) : కళింగపట్నం పంచాయతీలో తాగునీటి పైప్‌లైన్ పనులను గురువారం సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి ప్రారంభించారు. ప్రజల తాగునీటి ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తాగునీటి పథకానికి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు, కార్యదర్శి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్‌వో మోహనరావు

జిల్లాకు 3లక్షల గ్యాస్ కనెక్షన్లు

● జిల్లా పౌరసరఫరాల అధికారి మోహనరావు

పొందూరు: దీపం పథకం ద్వారా జిల్లాలో ఇంతవరకు మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు అందించామని జిల్లా పౌర సరఫరాల అధికారి జి.మోహనరావు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకంలో జిల్లాలో వివిధ గ్యాస్ కంపెనీల ద్వారా ఈ గ్యాస్ కనెక్షన్లు అందించారని చెప్పారు. కనెక్షన్ అవసరమైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే 48 గంటల్లో కనెక్షన్ అందుతుందని చెప్పారు. ఈనెల 16 వరకు జిల్లాలో రేషన్ అందించామన్నారు. అంత్యోదయ కార్డులకు మాత్రమే చక్కెర అందిస్తున్నామని తెలిపారు. రేషన్ దుకాణాల్లో నగదు రహిత లావాదేవీలు తప్పనిసరి కాదని చెప్పారు. కార్డుదారులు ఇష్టంమేరకు లావాదేవీలు నిర్వహించవచ్చని తెలియజేశారు. ఈయననతో పాటు తహసీల్దార్ వరప్రసాదరావు ఉన్నారు.

సస్యరక్షణపై అవగాహన అవసరం

● కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్త అనీల్‌కుమార్



సస్య రక్షణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నరసన్నపేట: సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన పెరగాలని కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్త పి.అనీల్ కుమార్ అన్నారు. స్థానిక ఏడీ కార్యాలయంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సస్యరక్షణపై అవగాహన లేమితోనే దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ఉబాలు వేసే సమయంలో తూర్పు, పశ్చమదిశగా బాటలు తీయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీ సత్యవతి, ఏవోలు శ్రీనివాసరావు, విజయభాస్కరావు, వెంకట్రావు, బీటీఎం రాజేశ్వరి, ఏఈవో చిరంజీవి పాల్గొన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

భూ సమస్యలను పరిష్కరించేందుకే..

●ఊరూరా రెవెన్యూ సదస్సులు ● సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ల సూచన





శ్రీకాకుళం రూరల్: సింగుపురంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ సుధాసాగర్.. గార: గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రతినిధి భాస్కరరావు

సింగుపురం (శ్రీకాకుళం రూరల్) : భూ సమస్యలను పరిష్కరించేందుకు రైతుసేవలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సనపల సుధాసాగర్ వివరించారు. ఈమేరకు గురువారం సింగుపురం, కృష్ణప్పపేట గ్రామాల్లో రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ రికార్డుల్లో సాంకేతిక తప్పులను సవరించుకునేందుకు ఈ గ్రామసభలు దోహదపడతాయన్నారు. తప్పులను సవరించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి గొండు శంకరరావు, పంగ రమేష్, పిన్నింటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ గుండ మోహనరావు, ఏఎస్‌ఓ మెట్ట రవికుమార్, ఆర్‌ఐ లింగరాజు, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

శాలిహుండం(గార) : రైతు సంక్షేమం కోసమే ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు అన్నారు. శాలిహుండం పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. మండలంలో సాగునీరు సమస్య పరిష్కరించేందుకు నీరు-చెట్టు పథకం కింద పలు చెరువుల అభివృద్ధి పరిచడం జరిగిందని వివరించారు. రైతులకు రాయితీపై ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆధునిక వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీవో పి.కాంతారావు, సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, ఆర్‌ఐ రామకృష్ణ, వీఆర్వో సునీల్‌కుమార్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

విపత్తు సమయంలో యువత అండగా ఉండండి

నరసన్నపేట: విపత్తు సమయంలో యువత సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉండాలని సెట్‌శ్రీ సీఈవో బీవీ ప్రసాదరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో విపత్తు నిర్వాహణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. విపత్తులు జరిగే సమయాల్లో యువత అనుసరించవల్సిన విధానాలపై ఆయన వివరించారు. కార్యక్రమంలో కె.రమణమూర్తి, ఉప్పు లింగరాజు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.దుర్యోధనరావు, జి.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్‌ఐఓఎస్ పరీక్షలపై సమీక్ష

పొందూరు: ఈనెల 20న ఎన్‌ఐవోఎస్ పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లతో శనివారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ చోళ్ల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వయోజన విద్యా శాఖాధికారులు హాజరవుతున్నారని చెప్పారు. గ్రామ కో ఆర్డినేటర్లు విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

అన్నిగ్రామాల్లో 'పంట సంజీవిని'



మాట్లాడుతున్న ఎంపీడీవో కాంతారావు

గార : మండలంలో అన్ని గ్రామాల్లో పంట సంజీవిని (నీటిగుంటలు) ఏర్పాటు చేసి లక్ష్యాలను సాధించాలని డ్వామా పీడీ కూర్మారావు ఆదేశించారని ఎంపీడీవో కాంతారావు తెలిపారు. ఈమేరకు గురువారం డ్వామా పీడీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించిన అంశాలను ఆయన సిబ్బందికి వివరించారు. ఉపాధి వేతనదారుల పెండిం గ్ బిల్లుల కోసం వారి బ్యాంక్ ఖాతా నెంబర్, ఆధార్ నెంబర్‌లను సేకరించాలని చెప్పారన్నారు. మండలంలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని సూచించారని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టించే యంత్రాల ఏర్పాటు, పాఠశాలల్లో క్రీడామైదానాల అభివృద్ధి చర్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఉపాధి వేతనదారులందరికీ పని కల్పించాలని ఈమేరకు పీడీ ఆదేశించారనీ.. అందరూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాల్సి ఉందన్నారు.

మడ్డువలస కాలువతో రైతులకు ప్రయోజనం

● జేసీ చక్రధరబాబు

పొందూరు: మడ్డువలస రెండో దశ కాలువ నిర్మాణంతో ఆయకట్టు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు అన్నారు. రాపాక గ్రామం వద్ద కాలువ నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ కార్యక్రమాన్ని అయన గురువారం పరిశీలించారు. కాలువ నిర్మాణంతో రైతులకే ప్రయోజనమని, దీనికి రైతులందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. రైతులు ఎంత సహకరిస్తే కాలువ నిర్మాణం అంత వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటికే భూసేకరణ జరిగిన ప్రాంతంలో కాలువ నిర్మాణానికి సంబంధిత కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారన్నారు. భూ సేకరణలో రైతులకు ఎటువంటి అన్యాయం జరగదని వారికి ప్రస్తుతం ఉన్న ధరలు, నిబంధనల ఆధారంగా నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతుల ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువె ళ్తామని చెప్పారు. జేసీతో పాటు తహసీల్దార్ వర ప్రసాదరావు, ఏఈ నాగన్న, ఆర్‌ఐ ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.



భూసేకరణపై అధికారులతో చర్చిస్తున్న జేసీ

20న విశ్రాంత పారామిలటరీ దళాల సంక్షేమ సంఘ సమావేశం

టెక్కలిటౌన్: స్థానిక మదర్ థెరిస్సా జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 20న ఉదయం 9 గంటలకు విశ్రాంత పారామిలటరీ దళాల సంక్షేమ సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి టి.రాజేష్‌కుమార్, విశాఖ, విజయనగరం జిల్లాల అధ్యక్షుడు వి.సింహాచలం హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న విశ్రాంత సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, అస్సామ్ రైఫిల్స్ ఉద్యోగులు, చనిపోయిన ఉద్యోగుల కుటుంబసభ్యులు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440551731 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

రైతులూ భూ తేడాలు సరిచేసుకోండి

● ఆర్డీవో వెంకటేశ్వరరావు

ఉద్దండభర్తుపురం(నందిగాం): పట్టాదారు పాసుపుస్తకాలు, 1బీలకు ఉన్న తేడాలను రైతులు విధిగా పరిశీలించి సరిచేసుకోవాలని టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు చెప్పారు. గురువారం మండలంలోని ఉద్దండభర్తుపురం, తురకలకోట, నవరలింగపురం, ముకుందాపురం, బెజ్జిపల్లి, పోలవరం గ్రామాల్లో తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు, ఉప తహసీల్దార్ వి.లక్ష్మీనారాయణ, ఆర్ఐ పి.కామేశ్వరరావు ఆధ్వర్యంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలు నిర్వహించారు. ఉద్దండభర్తుపురంలో జరిగిన సభలో ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు 1బీ అడంగల్ పత్రాలను రైతులకు పంపిణీ చేస్తున్నారని, వాటిని పరిశీలించి ఏవైనా తప్పులు ఉంటే తక్షణమే అధికారులకు విన్నవించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాల్లో ఉన్న సమస్యల్ని పరిష్కరించేందుకే ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పాసుపుస్తకాలు, భూములకు సరిగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత రైతులకుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సర్వే అధికారి రాజారావు, సర్వేయర్ కె.జోగారావు, ఆర్ఐ జగన్మోహనరావు, వీఆర్వోలు ఎం.మురళీరావు, చంద్రశేఖరరావు, కె.ఈశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్దండభర్తుపురంలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

రైతుల మేలు కోసమే రైతు సేవలో...



బన్నువాడలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

బన్నువాడ(టెక్కలిటౌన్): రైతుల మేలు కోసమే రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నామని, రెవెన్యూ అధికారులు అందిస్తున్న 1బీలతో రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాల్లో ఉన్న భూ వివరాలు సరిచూసుకోవాలని ఆర్ఐ ఆర్.రామారావు అన్నారు. గురువారం బన్నువాడ, చిన్నరోకళ్లపల్లి, ఎస్ఆర్‌కేపురంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 352 వన్‌బీలు పంపిణీ చేయగా, 20 వినతులు రైతుల నుంచి వచ్చాయి. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సుభాష్, బన్నువాడ సర్పంచ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

'పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచండి'



విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఈవో చిన్నవాడు

చిల్లపేట(సంతబొమ్మాళి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాశాఖాధికారి జె.చిన్నవాడు అన్నారు. గురువారం ఆయన మండలంలోని చిల్లపేట పాఠశాలను తనిఖీ చేశారు. ఎంతమంది విద్యార్థులు రోజూ వస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నిపుణులైన ఉపాధ్యాయుల నేతృత్వంలో విద్యాబోధన జరుగుతోందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

'మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి'

టెక్కలిటౌన్: సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను సీపీఎస్ ఉద్యోగులంతా విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి బోకర బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో మిలియన్ మార్చ్ గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల వరకు మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీపీఎస్ రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో మక్క ధనుంజయరెడ్డి, బమ్మిడి కృష్ణారావు, వల్లభరావు, చిత్రాడ రమేష్, శ్రీను, గిరి, రోహిణీరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మిలియన్ మార్చ్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

'ఎస్ఐవోఎస్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించండి'

సంతబొమ్మాళి: మండలంలోని అన్ని సాక్షర భారత్ కేంద్రాల్లో ఈనెల 20న ఎన్ఐవోఎస్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు వయోజన విద్య డివిజనల్ సూపర్‌వైజర్ దుంపల చిన్నికృష్ణ తెలిపారు. గురువారం ఆయన గ్రామ సమన్వయకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ పరీక్షకు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 1,099 పంచాయతీల్లో 39,057 మంది నూతన అక్షరాస్యులు ఈ పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రానికి ఒక ఇన్విజిలేటర్‌ను నియమించామని, పరీక్ష ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక శాతం మంది ఈ పరీక్షకు హాజరయ్యేటట్లు చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కో-ఆర్డినేటర్ కె.రమేష్‌తో పాటు పంచాయతీ సమన్వయకర్తలు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: గ్రామ సమన్వయకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ చిన్నికృష్ణ

జాతీయ అక్షరాస్యత అర్హత పరీక్షకు సిద్ధం కావాలి

కోటబొమ్మాళి: ఎన్ఐవోఎస్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని వయోజన విద్య డివిజనల్ సూపర్‌వైజర్ చిన్నికృష్ణ అన్నారు. మండల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామస్థాయిలో సమన్వయకర్తలు ఎన్ఐవోఎస్ పరీక్షకు అభ్యాసకులను సిద్ధం చేయాలని చెప్పారు. పరీక్షకు చేయాల్సిన ఏర్పాట్లను వివరించారు. ఈ పరీక్షలకు ఎక్కువమంది హాజరయ్యేలా చూడాలన్నారు.

పొలాన్ని ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని ఫిర్యాదు



మ్యాప్‌లు పరిశీలిస్తున్న అధికారులు

సంతబొమ్మాళి: కొంతమంది తన 3 ఎకరాల పంట పొలాన్ని ట్రాక్టర్‌తో రాత్రివేళ ధ్వంసం చేశారని ఆకాశలక్కవరానికి చెందిన పరపటి పొట్టమ్మ సంతబొమ్మాళి తహసీల్దార్‌కు, నౌపడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తపరను ఆనుకొని ఉన్న 3 ఎకరాల పొలం 50 ఏళ్లగా తమ కుటుంబ ఆధీనంలో ఉందని, ఇటీవల సుగ్గు రమేష్, సుగ్గు నాయుడు, సుగ్గు ప్రసాద్ రొయ్యల చెరువు కోసం అడిగితే ఇవ్వలేదని తెలిపింది. ఫిర్యాదు స్వీకరించిన సంతబొమ్మాళి సర్వేయర్ నాయుడు, వీఆర్వో కుమార్, ఎస్ఐ సింహాచలం పొలం హద్దులను పరిశీలించారు. ఇరువర్గాల నుంచి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. విచారణ పూర్తయిన తరువాత చర్యలు తీసుకుంటామని రెవెన్యూ, పోలీస్ వర్గాలు తెలిపాయి.

'డిసెంబరుకు పనులు పూర్తి చేస్తాం'

హిరమండలం: వంశధార ప్రాజెక్టు పనులను గడువులోగా పూర్తి చేస్తామని ఉత్తరాంధ్ర చీఫ్ ఇంజినీర్ ఎం.టి.రాజు చెప్పారు. గురువారం ఆయన స్పిల్‌వే, హెడ్‌రెగ్యులేటర్ పనులతోపాటు పాడలి వద్ద మట్టి తవ్వకం పనులను పరిశీలించారు. ఈ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డిసెంబరు నాటికి రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బ్యారేజ్ సెంటర్ వద్ద స్పిల్‌వే, తులగాం గెడ్డ, గార్లపాడు రహదారి వద్ద పనులను పూర్తి చేయాల్సి ఉందన్నారు. వర్షాలు తగ్గుముఖం పడితే రాత్రింబవళ్లు పనులు చేసి గడువులోగా పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట వంశధార ప్రాజెక్టు చైర్మన్ బాలకృష్ణ, ఈఈ సీతారామనాయుడు ఉన్నారు.

రేపు లలితా పీఠంలో ప్రత్యేక పూజలు

టెక్కలి: రావివలసలోని లలితా పీఠంలో ఈనెల 19న శనిత్రయోదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పీఠాధిపతి బడే రెడ్డిబాబు తెలిపారు. తైల లేపన, సింధూర సమర్పణ, తమలపాకుల పూజ, చతుర్ద్రాభిషేకం చేయనున్నట్లు చెప్పారు. కాలభైరవుడు, శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అంధకారంలో పీఎన్ కాలనీ

కోటబొమ్మాళి: స్థానిక ప్రకాష్ నగర్ కాలనీ చీకట్లో మగ్గుతోంది. కాలనీ శివారులో రెండు ట్యూబ్ లైట్లు మాత్రమే వెలుగుతున్నాయి. దొంగల భయం, మరోపక్క కాలనీ కొండకు ఆనుకొని ఉండడం వలన ఏ క్షణంలో ఏ విషసర్పాలు వస్తాయో, ఎటువంటి జంతువులు సంచరిస్తాయో తెలియని పరిస్థితి ఉందని కాలనీ వాసులు చెబుతున్నారు. చీకటిపడితే బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఏర్పడడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు పంచాయతీ యాజమాన్యానికి విన్నవించుకున్నా స్పందన కానరావడం లేదని తెలిపారు. కాలనీలో పారిశుధ్య లోపం, చుట్టుపక్కల తుప్పలు, పిచ్చిమొక్కలు పేరుకుపోయి ఆందోళన కలిగిస్తున్నాయని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీపై దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రకాష్‌నగర్ కాలనీ

షిర్డీ సాయినాథుడికి క్షీరాభిషేకం

కె.కొత్తూరు(టెక్కలిటౌన్): టెక్కలి మండలంలోని కె.కొత్తూరులో ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం నల్లపూజ అప్పలనర్సింహమూర్తి, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడువేల మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వాకాడ బారికిరెడ్డి, రత్నాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: లై
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

'ఎస్సీలను అవమానపరిచిన మంత్రిని తొలగించాలి'

టెక్కలి: ఎస్సీలను కించపరిచి, అంబేద్కర్‌ను విమర్శించి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెలమర ప్రభాకరరావు, మిస్క కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుచీ శుభ్రత లేని విద్యాబుద్ధులు అబ్బనివారే ఎస్సీలంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఖండించకపోవడం చూస్తుంటే అధికార పార్టీకి ఎస్సీలంటే చులకన ఉన్నట్లుగా ఉందన్నారు. ఏమాత్రం గౌరవం ఉన్నా ఎస్సీ ప్రజాప్రతినిధులు వెంటనే పార్టీకి, పదవులకు రాజీనామాచేసి ఎస్సీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని కోరారు.

'న్యాయం చేయకపోతే ప్రాణత్యాగం'

టెక్కలి: అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన ప్రభుత్వం నిలవాలని, ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే పోరాటాలకు సిద్ధపడతామని, అవసరమైన ప్రాణత్యాగం చేస్తామని అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి అన్నారు. ఇచ్ఛాపురంలో బయలుదేరిన అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్ర గురువారం టెక్కలి చేరింది. వీరికి స్థానికంగా ఉన్న అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితులు స్వాగతం పలికారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి ప్రజలకు డిపాజిట్లు రూపేనా చెల్లించాలని, ప్లాట్ల కోసం డబ్బులు కట్టించుకున్న వారికి రిజిస్ట్రేషన్లు చేయాలని డిమాండ్ చేశారు. తమ ఆందోళనా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, గౌరవాధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, వి.తిరుపతిరావు, జిల్లా అగ్రిగోల్డ్ ఏజెంట్, బాధితుల సంఘ అధ్యక్షుడు మొజ్జాడ జయసింహ, చంద్రరావు, అప్పలస్వామి, శ్రీను, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితులు

200 మందికి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న జెమ్స్ ఆసుపత్రి వైద్యాధికారి

రాజపురం(కోటబొమ్మాళి): నిమ్మాడ పంచాయతీ పరిధి రాజపురం గ్రామంలో గురువారం జెమ్స్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఏరియా కో-ఆర్డినేటర్ చిన్నారావు తెలిపారు. ఇందులో అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని, 30 మందిని మెరుగైన వైద్యం కోసం జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశామని చెప్పారు.

శతశాతం సబ్సిడీపై జింక్


రైతులకు జింక్ సరఫరా చేస్తున్న దృశ్యం

లట్టిగాం(నందిగాం): రైతులు తమ పొలాల్లో జింక్ లోప నివారణకు జింక్ విధిగా వాడాలని వ్యవసాయ శాఖ ఏఈవో పి.సురేష్ అన్నారు. గురువారం ఆయన సుభద్రాపురం, పోతులూరు గ్రామాలకు చెందిన చంద్రన్న రైతు క్షేత్రాల రైతులకు జింక్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా జింక్‌లోప నివారణకు ప్రభుత్వం శతశాతం రాయితీపై జింక్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సంబంధిత రైతులు తీసుకువెళ్లి విధిగా వినియోగిస్తే ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపూడి సర్పంచ్ తమిరె నర్సింహులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాలువల్లో పూడికతీత పనులకు శ్రీకారం

బొరిగిపేట(టెక్కలి): మేఘవరం పంచాయతీ పరిధి బొరిగిపేటలో గురువారం కాలువల్లో పూడిక తీయించే పనులకు పంచాయతీ యంత్రాంగం శ్రీకారం చుట్టింది. సర్పంచ్ అల్లు మాధవరావు, కార్యదర్శి పినకాన నిర్మల పర్యవేక్షించారు. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో కూడా పూడికలు తీయిస్తామని వారు చెప్పారు. కాలువలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమవుతాయని, అందుకే కాలువల్లో పూడికలు తొలగించే ప్రక్రియ చేపట్టామని తెలిపారు.


పూడికలు తీస్తున్న దృశ్యం

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

సంతబొమ్మాళి: మండల పరిధి నౌపడలో ఇటీవల బైక్ నుంచి లక్ష రూపాయల నగదు చోరీ కేసులో రెండో నిందితుడు గొర్లె మురళిని గురువారం అరెస్టు చేసినట్లు నౌపడ ఎస్ఐ సింహాచలం తెలిపారు. ఇంతకుముందే ఓ నిందితుడు శ్రీనును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు. భావనపాడుకు చెందిన గొరకల బాలకృష్ణ టెక్కలిలో ఓ బ్యాంకులో నగలు తాకట్టుపెట్టి తీసుకువస్తున్న డబ్బును నౌపడ వద్ద నిందితులిద్దరూ కలిపి చోరీ చేశారని ఎస్ఐ తెలిపారు. మురళిని కోటబొమ్మాళి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు.

'మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించండి'

టెక్కలి: మహిళలకు అన్నింటా సమాన అవకాశాలు కల్పించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈవోపీఆర్‌డీ సీపాన హరిహరరావు అన్నారు. గురువారం ఆయన మండల కార్యాలయంలో జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ కార్యక్రమంలో భాగంగా జరిగిన శిక్షణలో మాట్లాడారు. నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే వారికి మరింత గౌరవం ఇవ్వాల్సి ఉందని చెప్పారు. చట్టసభలతో పాటు ఇతర అంశాల్లో కూడా మహిళలకు ప్రాధాన్యం కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ శిక్షణకు రిసోర్స్‌పర్సన్లుగా ఎం.క్రాంతికుమార్, కేశవ బిసాయి, ఎం.జ్ఞానప్పడు, భానుకుమారి, స్టేట్ రిసోర్స్‌పర్సన్లుగా ఎం.ప్రసాదరావు, కె.రమణమూర్తి, డీఆర్‌సీ ఇన్‌చార్జ్‌గా ఆర్.కాశీప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల ఈవోపీఆర్‌డీలు రేణుక, శశిభూషణ్, రాజారావు హాజరయ్యారు.



మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్

'ఓబీసీ సాధనకు సమష్టిగా పనిచేయాలి'

టెక్కలి: శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేవరకు అంకిత భావంతో అందరూ సమష్టిగా పనిచేయాలని రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షుడు పోలుమహంతి ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన టెక్కలిలో నిర్వహించిన శిష్టకరణ సంఘ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఓబీసీ సాధించేందుకు వీలుగా సెప్టెంబర్ 15న విశాఖపట్నంలోని మధురవాడలో ఉన్న శిల్పారామం జాతరలో అఖిల భారత శిష్టకరణ సంఘ మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నట్లు చెప్పారు. ఈ సభను పురస్కరించుకుని జిల్లా అంతటా పర్యటిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ జేఏసీ శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ సదాశివుని కృష్ణ, జిల్లా సంఘ ప్రతినిధులు సదాశివుని ప్రభాకరరావు, రఘు, ఎన్.హరిప్రభాకర్, కె.వెంకటేశ్వరరావు, స్థానిక ప్రతినిధులు ఎన్.తిరుపతిదాస్, ఎం.నగేష్, ఎస్.జగదీశ్వరరావు, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

'నిర్వాసితులపై పోలీసుల దాడి శోచనీయం'


డీటీకి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

టెక్కలి: వంశధార నిర్వాసితులపై పోలీసులు దాడులకు పాల్పడడం హేయమైన చర్యని సీపీఎం టెక్కలి డివిజన్ నాయకుడు నంబూరి షణ్ముఖరావు అన్నారు. పోలీసుల చర్యకు నిరసనగా గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన అనంతరం కార్యాలయ డీటీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షణ్ముఖరావు మాట్లాడుతూ వంశధార నిర్వాసితులపై ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని, రైతులు, రైతు కూలీలపైన లాఠీచార్జి జరుపుతూ భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారన్నారు. రైతులపై జరిగిన లాఠీచార్జీని ఖండిస్తున్నట్లు తెలిపారు. వంశధార రెండోదశ నిర్మాణానికి సర్వం త్యాగం చేసిన ప్రజలకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం అడగడం నేరమా అని ప్రశ్నించారు. పునరావాసం కల్పించకుండా గ్రామాలను ఖాళీ చేయించడం, పంటలను నాశనం చేయడం, నిలదీసిన వారిపై పోలీసులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఎల్లయ్య, హనుమంతు ఈశ్వరరావు, పోలాకి ప్రసాదరావు, పి.సాంబమూర్తి, జి.సుబ్రమణ్యం, నాగేశ్వరరావు, వేణు, భాస్కరరావు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకే విపక్షాలు విమర్శలు'

కోటబొమ్మాళి: నియోజకవర్గంలో మంత్రి అచ్చెన్నాయుడు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, వాటిని సమర్థవంతంగా తిప్పికొడదామని రాష్ట్ర జలవనరుల సంఘం డైరెక్టర్ కర్రి అప్పారావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వారి గ్రామాలకు వారే ఏమీ చేసుకోలేక ఈరోజు అభివృద్ధి జరుగుతుంటే ఈర్ష్య పడుతున్నారన్నారు. వంశధార కాలువలు, చెరువుల్లో పూడికతీత వంటివి శాశ్వత పథకాలు కావా అని ప్రశ్నించారు. టెక్కలి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నాయని, అభివృద్ధి అంటే ఏమిటో గ్రామాలకు వెళ్లి అడిగితే చెబుతారని అన్నారు.

అంతర్జాల సమస్యతో నిలిచిన రిజిస్ట్రేషన్లు

కోటబొమ్మాళి: స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం అంతర్జాల సమస్యతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాయంత్రం 5 గంటల వరకు వేచిచూసి సమస్య పరిష్కారం కాకపోవడంతో పలువురు క్రయ, విక్రయదారులు ఈసురోమంటూ వెనుదిరిగారు. ఇరువర్గాల నుంచి సాక్షులతో సహా పదిమంది చొప్పున వచ్చి అనవసరమైన ఖర్చులు చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ నాగభూషన్‌కు వివరణ కోరగా విశాఖపట్నంలో వెబ్‌ల్యాండ్ సమస్య ఏర్పడడం వలన ఈ పరిస్థితి ఎదురైందని, ఏ క్షణంలో నెట్ పనిచేసినా రిజిస్ట్రేషన్లు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయితే సాయంత్రం వరకు సమస్య పరిష్కారం కాకపోవడం దురదృష్టకరమని తెలిపారు.